

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 01, మార్చి 2026 | 16 పేజీలు

ఆర్‌జీ-1లో 111 శాతం డిస్పాచ్

ఉత్పత్తి, రవాణాలో కొత్త రికార్డులు

గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ రామగుండం-1 ప్రాంతంలో ఫిబ్రవరి నెలాఖరు వరకు 111 శాతం డిస్పాచ్ సాధించినట్లు ప్రాంతాధికారి లలిత్‌కుమార్ వెల్లడించారు. ఉత్పత్తి, రవాణా, సంక్షేమ కార్యక్రమాల్లో లక్ష్యాలను మించి ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఫిబ్రవరి 2న జీడీకే-1, 3 ఇంక్లైన్ గనుల్లో 656 టన్నుల లక్ష్యానికి గాను 703 టన్నుల ఉత్పత్తి, అంతే మొత్తంలో రవాణా నమోదుంది. బొగ్గు రవాణాలో గత ఏడాది జనవరి వరకు 900 రేకులు తరలించగా, ఈ ఏడాది జనవరి వరకు 1101 రేకులకు పెరిగి గణనీయ వృద్ధి సాధించారు.

2లో

డెంగీ దంచేస్తోంది

దోమల దండుతో..!

పల్లెల్లో జ్వరాల బారిన పడుతున్న జనం

డెంగీ, మలేరియాల వ్యాధులు సోకుతాయనే భయం

నీటి నిల్వలు, అపరిశుభ్రతల పై అవగాహన కల్పించని వైనం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: పల్లెల్లో దోమలదండు రాజ్యమేలుతోంది. దోమల పారినపడి పలువురు జరాలతో బాధపడుతున్నారు. పల్లెల్లో ఫాగింగ్ చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహించడంతో దోమల బెడద తీవ్రంగా ఉంది. నెల రోజులకు ఒకసారైనా ఫాగింగ్ చేయవలసి ఉండగా, వాటి పూసే ఎత్తకపోవడంతో దోమల బారిన పడి ప్రజలు అవస్థలు పడుతున్నారు. మండలంలోని గ్రామాల్లో దోమలు విపరీతంగా పెరిగి పోవడంతో ప్రజలు ఆనారోగ్యా నికి గురవుతున్నారు.





ప్రజలల్లో పరిసరాల శుభ్రత పై అవగానవస్తేనే వ్యాధులు దూరం

మూలకు పడ్డ ఫాగింగ్ యంత్రాలు

నీరు నిల్వ ఉండడం, డ్రెయినేజీ వ్యవస్థలు సక్రమంగా లేకపో వడం, మరుగుదొడ్ల కొరత వంటి కారణాలతో దోమల పెరుగుదల అధికమైందని వైద్యులు చెబుతున్నారు. ఎడిస్ ఈజిప్ట్ దోమల వల్ల డెంగా, ఎనాఫిలిస్ దోమల వల్ల మలేరియా, క్యూలెక్స్ దోమల వల్ల బోదకాలు వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని హె చ్చరిస్తున్నారు. పరిసరాల అపరిశుభ్రత వల్ల నీరు కలుషితమై టైఫాయిడ్, కలరా, కామెర్లు వంటి వ్యాధులూ పెరిగే అవకాశముందని ఆరోగ్యశాఖ అధికారులు సూచిస్తున్నారు.

2లో

2లో

అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి

2027 గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: 2027 గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధుల, వికలాంగుల, ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. 2027 గోదావరి పుష్కరాలపై జగిత్యాల కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం పుష్కరాల ఏర్పాట్లపై రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.సమీక్ష సమావేశంలో కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్, కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ) బి. రాజ గౌడ్, వివిధ శాఖల అధికారులు ఈవై (ఈ వై) కన్సల్టెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

2లో

నూతన ఆవిష్కరణలకు

ప్రభుత్వ ప్రోత్సాహం

గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యాన్ని వెలికి తీయడానికి చర్యలు .. రాష్ట్ర ఐటి శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త: నూతన ఆవిష్కరణలకు ప్రభుత్వ ప్రోత్సాహం అందిస్తుందని రాష్ట్ర ఐ.టి శాఖా మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శనివారం మంథని పట్టణంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి మంథని బస్ డిపో ఎదురుగా టీ వర్క్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్నోవేషన్ ఎక్స్ పో 2026 కార్యక్రమంలో పాల్గొన్నారు.

పుష్కరాలకు వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి

2027 గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: 2027 గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధుల, వికలాంగుల, ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. 2027 గోదావరి పుష్కరాలపై జగిత్యాల కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం పుష్కరాల ఏర్పాట్లపై రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ) బి. రాజ గౌడ్ తో పాటు వివిధ శాఖల అధికారులు ఈవై (ఈ వై) కన్సల్టెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు. 2015 గోదావరి పుష్కరాలకు జగిత్యాల జిల్లాలోని వివిధ పుష్కర ఘాట్ల వద్ద 1.50 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు చేశారని ఈసారి 2027 గోదావరి పుష్కరాలకు 4 కోట్ల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేశారు. ఇందుకు సంబంధించి చేపడుతున్న అభివృద్ధి పనులను అధికారులు సంక్షేమ శాఖ మంత్రికి వివరించారు. అధికారులు తయారు చేసిన పనుల్లో కొన్ని మార్పులు చేర్పులు చేయాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు. ఈసందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాలకు బాసరా నుంచి భద్రాచలం వరకు నిధులు కేటాయిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారని అన్నారు. ప్రస్తుతం అధికారులు జగిత్యాల జిల్లాలో చేపట్టే అభివృద్ధి పనులకు రూ. 940 కోట్లతో అంచనాలు తయారు చేశారని తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వస్తారని పారిశుద్ధ్య పనులతో పాటు పార్కింగ్ సమస్యలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ప్రభుత్వం తరపున అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అన్నారు. పుష్కరాల సందర్భంగా విఐపి భక్తుల లాగే సామాన్య భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అన్నారు. గోదావరి నది తీరం వెంట ఉన్న ఆలయాలను ఆగమ శాస్త్రం ప్రకారం అభివృద్ధి చేయాలని సూచించారు. గత పుష్కరాల కంటే భిన్నంగా అభివృద్ధి పనులు చేయాలని మంత్రి అన్నారు. పార్కింగ్ కు ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కనురెప్ప పాటు కరెంట్ అంతరాయం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గోదావరి పుష్కరాలకు నిధుల కేటాయింపు కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని కలుస్తానని తెలిపారు. మరోసారి 10 రోజుల్లో పుష్కరాలపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గం నుండే జిల్లాలో గోదావరి నది ప్రవేశిస్తుందని అలాగే పుష్కర స్నానాలకు జిల్లా తో పక్క జిల్లా భక్తులు కూడా అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున అందుకు తగిన ఘాట్ల నిర్మాణాలు, ఆలయాల వద్ద మౌలిక వసతులు భద్రత ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూగోదావరి నదికి 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా పుష్కరాలు జరుగుతాయని వచ్చే 2027 గోదావరి పుష్కరాలకు సంబంధించి మన జిల్లాలో భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు అవసరమైన ఘాట్ నిర్మాణం, రోడ్డు విస్తరణ, లైటింగ్, ఇతర ఏర్పాట్లు, ఆలయాల అభివృద్ధి కు ప్రతిపాదనలు తయారు చేసి వీలైనంత త్వరగా సమర్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ2027 గోదావరి పుష్కరాలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు, రాష్ట్ర సంక్షేమ శాఖ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచనలు పాటిస్తూ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రవహిస్తున్న గోదావరి నది తీరం వెంట ఉన్న ఘాట్లను, ఆలయాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అందుకు తగిన బందోబస్తు, భద్రత మరియు పార్కింగ్ స్థలాల పై పూర్తి స్థాయిలో పోలీస్ సిబ్బందిని నియమించి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమీక్ష లో పంచాయితీ రాజ్ శాఖ, ఆర్ అండ్ బి శాఖ, విద్యుత్ శాఖ, ఇరిగేషన్, మిషన్ భగీరథ, సంబంధిత జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్, ఆలయాల ఈవోలు, తహసీల్దార్ లు, ఎంపిడివోలు, పోలీసు శాఖ, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌జీ-Iలో III శాతం డిస్పాచ్

ఉత్పత్తి, రవాణాలో కొత్త రికార్డులు

గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ రామగుండం-1 ప్రాంతంలో ఫిబ్రవరి నెలాఖరు వరకు 111 శాతం డిస్పాచ్ సాధించినట్లు ప్రాంతాధికారి లలిత్‌కుమార్ వెల్లడించారు. ఉత్పత్తి, రవాణా, సంక్షేమ కార్యక్రమాల్లో లక్ష్యాలను మించి ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఫిబ్రవరి 2న జీడీకే-1, 3 ఇంక్లైన్ గనుల్లో 656 టన్నుల లక్ష్యానికి గాను 703 టన్నుల ఉత్పత్తి, అంతే మొత్తంలో రవాణా నమోదుంది. బొగ్గు రవాణాలో గత ఏడాది జనవరి వరకు 900 రేకులు తరలించగా, ఈ ఏడాది జనవరి వరకు 1101 రేకులకు పెరిగి గణనీయ వృద్ధి సాధించారు. డిసెంబర్, జనవరి నెలల్లో 120 రేకుల లక్ష్యానికి గాను 135 రేకులు రవాణా చేసి రికార్డు నెలకొల్పారు. ఫిబ్రవరి 3న ఓసీ-5 ప్రాజెక్టులో రోజువారీ లక్ష్యం 9,666 టన్నులు కాగా, మూడు షిఫ్టుల్లో కలిపి 20,031 టన్నుల ఉత్పత్తి, 18,831 టన్నుల రవాణా సాధించారు. ఇటీవల అమలులోకి వచ్చిన నాలుగు కార్మిక చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. గనుల భద్రత, పర్యావరణ పరిరక్షణ, సర్వే అంశాలపై సమావేశాలు జరిగాయి. బొగ్గు నాణ్యత, వినియోగదారుల అవసరాల దృష్ట్యా సమీక్షా సమావేశం నిర్వహించి తగిన సూచనలు చేశారు. ఉద్యోగుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. భవిష్యనిధి పెన్షన్ దావాల పరిష్కారానికి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి 100 సవరణ ఉత్తర్వులు అందజేశారు. పదవీ విరమణ పొందిన వారికి గ్రాట్యుటీ, భవిష్యనిధి, పెన్షన్, బీమా చెల్లింపులు పూర్తిచేశారు. స్వంత ఇళ్ల నిర్మాణ రుణాలు పొందిన 952 మందికి రూ.3.46 కోట్ల వడ్డీని సంస్థ చెల్లించింది. వైద్య కారణాలతో సేవల నుంచి వైదొలిగిన 1673 మందికి కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేశారు. 151 మందికి రూ.25 లక్షల చొప్పున మొత్తం చెల్లించగా, 14 మందికి నెలవారీ భత్యం మంజూరు చేశారు. మొత్తం 1838 మందికి వివిధ విధానాల్లో లబ్ధి చేకూరింది. సుందిళ్లలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, సింగిరెడ్డిపల్లిలో దేవాలయ నిర్మాణ సహాయం, చెరువులకు నీటి సరఫరా, వీధిదీపాల ఏర్పాటు, అంబేద్కర్ పార్కు అభివృద్ధి, సమాధుల వాటికల అభివృద్ధి, షాపింగ్ సముదాయం నిర్మాణం, కాలనీల్లో తారు రహదారుల పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. సేవా సమితి ఆధ్వర్యంలో 403 మందికి వృత్తి శిక్షణ సర్టిఫికెట్లు అందజేసి కొత్త కోర్సులు ప్రారంభించారు. సమిష్టి కృషితో నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలు సాధించి సంస్థ అభివృద్ధిలో భాగస్వాములం కావాలని ప్రాంతాధికారి పిలుపునిచ్చారు.

దోమల దండు..!

పల్లెల్లో జ్వరాల బారిన పడుతున్న జనం

డెంగీ, మలేరియాల వ్యాధులు సోకుతాయనే భయం

నీటి నిల్వలు, అపరిశుభ్రతల పై అవగాహన కల్పించని వైనం

ప్రజలల్లో పరిసరాల శుభ్రత పై అవగానవస్తేనే వ్యాధులు దూరం

మూలకు పడ్డ ఫాగింగ్ యంత్రాలు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: పల్లెల్లో దోమలదండు రాజ్యమేలుతోంది. దోమల పారినపడి పలువురు జరాలతో బాధపడుతున్నారు. పల్లెల్లో ఫాగింగ్ చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహించడంతో దోమల బెడద తీవ్రంగా ఉంది. నెల రోజులకు ఒకసారైనా ఫాగింగ్ చేయవలసి ఉండగా, వాటి పూసే ఎత్తకపోవడంతో దోమల బారిన పడి ప్రజలు అవస్థలు పడుతున్నారు. మండలంలోని గ్రామాల్లో దోమలు విపరీ తంగా పెరిగి పోవడంతో ప్రజలు ఆనారోగ్యా నికి గురవుతున్నారు. నీరు నిల్వ ఉండడం, డ్రెయినేజీ వ్యవస్థలు సక్రమంగా లేకపో వడం, మరుగుదొడ్ల కొరత వంటి కారణాలతో దోమల పెరుగుదల అధికమైందని వైద్యులు చెబుతున్నారు. ఎడిస్ ఈజిప్ట్ దోమల వల్ల డెంగా, ఎనాఫిలిస్ దోమల వల్ల మలేరియా, క్యూలెక్స్ దోమల వల్ల బోదకాలు వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని హె చ్చరిస్తున్నారు. పరిసరాల అపరిశుభ్రత వల్ల నీరు కలుషితమై టైఫాయిడ్, కలరా, కామెర్లు వంటి వ్యాధులూ పెరిగే అవకాశముందని ఆరోగ్యశాఖ అధికారులు సూచిస్తున్నారు. డెంగ్యూ ఫీవర్ ప్రమాదకరమైన వైరల్ వ్యాధి కావడంతో అప్రమత్తంగా ఉండాలి. జ్వరం, తీవ్రమైన తల నొప్పి, ఒళ్లు నొప్పులు, కనుగుడ్ల వెనుక నొప్పి, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు. ఆస్పిరిన్, బ్రుఫిన్ వంటి మందులు వాడకూ డదని, పారాసిటమాల్ మాత్రమే తీసుకోవా లని వైద్యులు సూచిస్తున్నారు. చికున్ గున్యా కూడా దోమల ద్వారా వ్యాపించి జ్వరం, తీవ్ర మైన కీళ్ల నొప్పులతో బాధిస్తుంది. మలేరియా అయితే తీవ్ర జ్వరం వచ్చిపోవడం, చలి, వాంతులు వంటి లక్షణాలతో ప్రబలుతుంది. అనుమానం వచ్చిన వెంటనే రక్తపరీక్ష చేయించుకుని యాంటీ మలేరియా మందుల కోర్సు పూర్తిగా తీసుకోవాలని సూచిస్తున్నారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత, డ్రైనేజీ, మరుగుదొడ్ల సౌకర్యాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఆరోగ్య విస్తరణ అధికారులు, ఆశా వర్కర్ల ద్వారా ఇంటింటికి వెళ్లి ప్రజలకు సూచనలు చేయాల్సి ఉండంగా, అ దిశగా చర్యలు తీసుకొవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడటం, నీటి ట్యాంకులకు మూతలు పెట్టడం, పనికిరాని పాత్రలు తొలగించడం ప్రజలు చేయడం ద్వారా వ్యాధులు దూరంగా తరిమి వేయవచ్చు. ఫాగింగ్ యంత్రాలు మూలకుమండలంలో 28 గ్రామ పంచాయతీలుండగా కేవలం కొన్ని గ్రామ పంచాయతీ లకు మాత్రమే ఫాగింగ్ యంత్రాలను ప్రభుత్వం అందజేసింది. పదిహేను రోజులకొకసారి గ్రామాల్లో ఫాగింగ్ చేయాల్సి ఉండగా, క్షేత్ర స్తాయిలో ఫాగింగ్ చేయడం లేదు. అంతే కాకుండా వాటి నిర్వహణ సక్రమంగా లేకపోవడం, మూలకు పెట్టడంతో చెడిపోయాయి. వాటి రిపేర్ చేయడానికి రూ. వేలల్లో ఉండగా అధికారులు మొగ్గు చూపడం లేదు. దోమల నివారణకు ఫాగింగ్ చేసేందుకు రోజుకు రూ. 5 వేలు కిరాయికి తీసుక వచ్చి ఫాగింగ్ చేస్తున్నారు. దోమ తెరలు వాడాలి దోమతెరలు వాడటం వంటి జాగ్రత్తలు తప్ప నిసరిగా పాటించాలి. పరిసరాల పరిశుభ్రత, నీటి నిల్వలు, వాడేసి నా కొబ్బరి బొండాలు, వాహనాల టైర్లు, పాతకాలం నాటి కుండల్లో నిల్వ ఉండకుండా ప్రజలు జాగ్రత్త లు తీసుకోవాలి. అధికారులు సైతం ప్రజలు దోమల బారిన పడకుండా, ఎప్పటికప్పుడు ఫాగింగ్ చేసేలా చర్యలు చేపడితేనే వ్యాధులు ప్రబలకుండా ఉంటారు.

నూతన ఆవిష్కరణలకు ప్రభుత్వ ప్రోత్సాహం

గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యాన్ని వెలికి తీయడానికి చర్యలు

రాష్ట్ర ఐటి శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త: నూతన ఆవిష్కరణలకు ప్రభుత్వ ప్రోత్సాహం అందిస్తుందని రాష్ట్ర ఐ.టి శాఖా మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శనివారం మంథని పట్టణంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి మంథని బస్ డిపో ఎదురుగా టీ వర్క్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్నోవేషన్ ఎక్స్ పో 2026 కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ డ్రీమ్, రైస్, స్టార్ట్ నినాదంతో ఇన్నోవేషన్ ఎక్స్ పో 2026 ను మంథని లో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మంథని లో ఉన్న టీ వర్క్స్ యూనిట్ బృందం కలెక్టర్ సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో పర్యటిస్తూ విద్యార్థులు నూతన ఆవిష్కరణ పట్ల ఆసక్తి పెంపొందించే దిశగా కృషి చేశారని అన్నారు. నూతన ఆవిష్కరణలు పట్టణాలకే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాలకు విస్తరించడం జరుగుతుందని అన్నారు. టైర్ 2, టైర్ 3 , రూరల్ ప్రాంతాలకు కూడా ఐటీ, ఏఐ ఆధారిత రంగాలు విస్తరించడం వల్ల 2034 నాటికి తెలంగాణ ను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం సూచించిన విధంగా పిల్లలు మంచి కలలు కని, వాటిని సాధించేందుకు కార్యాచరణ ప్రారంభించాలని మంత్రి సూచించారు. పిల్లల ఆలోచనలను పదును పెట్టేందుకు డ్రీమ్, స్టార్ట్, రైస్ సంస్థ కృషి చేస్తుందని అన్నారు. మంథనిలోని యువకులు నూతనంగా తయారు చేసిన వ్యవసాయ పవర్ ఫిడర్, ఆధునిక హెల్మెట్ తయారి వంటి అనేక ఆవిష్కరణలు చేసేందుకు ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు మంథనిలో టీ వర్క్స్ ఆధ్వర్యంలో డ్రీమ్, స్టార్ట్, రైస్ సంస్థ పని చేస్తుందని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ టీవర్క్స్ యూనిట్ ను 7 నెలల క్రితం మంథని లో ప్రారంభించామని, ఇక్కడ పిల్లలు అనేక నూతన ఆవిష్కరణలు తయారు చేసేందుకు ఉత్సాహంగా ముందుకు వచ్చారని తెలిపారు. జిల్లాలో ముందస్తుగా 20 ప్రభుత్వ పాఠశాలల్లో ఏ.ఐ. ఆధారిత బోధన, కృత్రిమ మేధస్సు పై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించిన్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. మంథని లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏ.ఐ. వాడకం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించడంతో రాబోయే విద్యా సంవత్సరం నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఏఐ బోధకం జరిగేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో ఇన్నో వేషన్ ప్రోత్సహించే దిశగా ఎంఓయూ చేసుకునేందుకు ముందుకు వచ్చిన ఔత్సాహిక వేత్తలకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఉన్న రోజు వారి సమస్యల పరిష్కారానికి మన ఆవిష్కరణలు ఉపయోగపడాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ వర్క్స్ సిఈఓ జోగేందర్ , మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి, ఆర్డిఓ సురేష్, తహసిల్దార్ ఆరిఫోద్దిన్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

వ్యవసాయ రంగంలో మహిళల సాధికారతపై అవగాహన ర్యాలీ

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

ఎస్ ఆర్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ గ్రామంలో"వ్యవసాయ రంగంలో మహిళల సాధికారత" అంశంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ అధికారి ఏ ఓ సురేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏ ఓ మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో మహిళలు విత్తనం నుండి కోత వరకు ప్రతి దశలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు సమాన అవకాశాలు, ఆర్థిక స్వావలంబన మరియు ప్రభుత్వ పథకాల లబ్ధి చేరేలా చేయడం అత్యంత అవసరమని తెలిపారు. ర్యాలీలో విద్యార్థులు, అధ్యాపకులు, రైతులు, గ్రామీణ మహిళలు పాల్గొని మహిళా సాధికారతపై నినాదాలు చేశారు. మహిళల కృషిని గుర్తించి గౌరవించాలని, సమాన హక్కులు కల్పించాలని సమాజానికి పిలుపునిచ్చారు. అధ్యాపకులు మాట్లాడుతూ మహిళలను సాధికారత చేయడం ద్వారా కుటుంబ ఆదాయం పెరుగుతుందని, పోషకాహారం మెరుగుపడుతుందని, పిల్లల విద్యాభివృద్ధి, గ్రామీణాభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు."మహిళా రైతులను ఆదరిద్దాం - గ్రామాభివృద్ధిని బలోపేతం చేద్దాం" అనే సందేశంతో ర్యాలీ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో రెండో వార్డు సభ్యురాలు సంధ్య సురేందర్ రెడ్డి ఐ కే పీ వి ఓ ఏ బిస్మిల్లా స్వయం సహాయకసంఘం మహిళా సభ్యులు, గ్రామంలో రైతులు ఎస్ ఆర్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ విద్యార్థులు వైష్ణవి అఖిల నవ్య అభిజ్ఞ అక్షిత అందరూ గ్రామ రైతులు పాల్గొన్నారు.

యువతే ప్రధాన శక్తి

మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

ఆర్థికంగా, సామాజికంగా, సాంకేతికంగా ప్రపంచంలోనే భారతదేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టడమే ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యమని,లక్ష్య సాధనలో యువత భాగస్వామ్యమే కీలకమని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ 2047 కార్యక్రమం నేపథ్యంలో శనివారం కరీంనగర్లోని ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వేదికగా రాష్ట్ర, జాతీయ స్థాయి ప్రసంగ ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. రామకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మేయర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2047 నాటికి స్వాతంత్ర్యానికి వందేళ్లు పూర్తయ్యే సందర్భంలో భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన దేశంగా నిలబెట్టాలనే దృఢ సంకల్పంతో కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని చెప్పారు. యువత నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, మహిళా సాధికారత, వ్యవసాయంలో సాంకేతికత, మౌలిక

వసతులు, డిజిటల్ నెట్‌వర్క్, పర్యావరణ పరిరక్షణ, అవినీతి రహిత పాలన వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు. వికసిత్ భారత్ 2047 కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని మేయర్ పిలుపునిచ్చారు. జిల్లాలోని వివిధ కళాశాలల నుంచి దాదాపు 200 మంది విద్యార్థులు పాల్గొని 'వికసిత్ భారత్' అంశంపై దేశ ఆర్థిక, సామాజిక, సాంకేతిక అభివృద్ధి మార్గాలపై ప్రసంగించారు. యువత కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు, సూచనల ఆధారంగా పలువురు విద్యార్థులను ఎంపిక చేశారు. అనంతరం మేయర్‌ను కళాశాల అధ్యాపక బృందం శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ ఆఫీసర్ వెంకట్ రాంబాబు, అధ్యాపకులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ కళలకు జీవం పోస్తున్న కళాకారులు

చిగురుమామిడి, ప్రభాత వార్త:

అంతరించిపోతున్న కళలకు చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామ కళాకారులు జీవం పోస్తున్నారు. గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో శనివారం రోజున భజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో ప్రముఖ ఆలయాలైన శివాలయం, ఆంజనేయ స్వామి ఆలయం, పెద్దమ్మ తల్లి ఆలయం,శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో ప్రతి పర్వదినాన్ని పురస్కరించుకొని భజన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ కళాకారులు గ్రామస్తుల మన్ననలు పొందుతున్నారు. ఈ యొక్క భజన కార్యక్రమానికి అవసరం అవసరమయ్యే వాయిద్య పరికరాలు తమ సొంత ఖర్చులతో సమకూర్చుకొని ఈ భజన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం గమనార్హం. పొద్దంతా తమ వృత్తిలో భాగంగా తమ పనులు నిర్వహించుకుంటూ నే సాయంత్రం సమయాల్లో ఈ భజన కార్యక్రమాల్ని గ్రామస్తుల్లో ఆధ్యాత్మిక భావన పెంపొందించడానికి చేసే మా ఈ చిరు ప్రయత్నమే మా భజన కార్యక్రమం అని కళాకారులు ప్రభాతవార్తతో అంటున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు శ్రీరామోజు రాజ్ కుమార్, చిట్టంపల్లి మురళీ, రాయమల్లు, రాములు తదితరులు పాల్గొన్నారు.

కేంబ్రిడ్జ్ స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం

మానకొండూర్, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని కేంబ్రిడ్జి స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ అంజలి, ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ నేడు యావత్ ప్రపంచం మరిచిపోలేని రోజు అని, సి.వి రామన్ చేసిన కృషికి నోబుల్ బహుమతి లభించిందన్నారు . ఈరోజే రాముని ఎఫెక్ట్ కనుక్కోవడం జరిగిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పిల్లలు వివిధ సైన్స్ ప్రాజెక్టులు వాటర్ సైకిల్ ,మ్యాగ్నెటిక్స్ స్లైమ్ ,కెమికల్ రియాక్షన్ ,సోలార్ సిస్టం ,కిడ్నీ ఫంక్షన్ ,వాటర్ ప్యూరిఫైడ్,నెంబర్ పార్క్ ,ఆపరేషన్ సింధూర్,వాటర్ డిస్పెన్సరీ లాంటి అనేక సైన్స్ ప్రదర్శన పదవుని ఆకర్షించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గీతా, సువర్ణ ,సునంద, నర్మదా, చందన,సుధా, మోనిక ,మంజుల,కే.శ్రీనివాస్ విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు .

వైభవంగా శ్రీ చెన్నకేశవ స్వామి రథోత్సవం

మానకొండూర్, ప్రభాతవార్త:

మండలంలోని వెల్ది గ్రామంలో శ్రీ చెన్నకేశ్వర ఈశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ చెన్నకేశవ స్వామి రథోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా కన్నుల పండుగగా ఆలయ కమిటీ చైర్మన్ విశ్వనాథ చారి, పాలకవర్గం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టి శ్రీదేవి, నీలాదేవి చెన్నకేశవస్వామిని రథం లో ఏర్పాటుచేసి ఊరేగింపు చేపట్టారు. మహిళలు భక్తులు ఆటపాటలతో నృత్యాలు చేపడుతూ రథం లాగేందుకు పోటీపడ్డారు. ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు , మహిళలు భక్తులు పాల్గొన్నారు.

నేరాలు-దారుణాలు

రాఘవపూర్‌లో రెండు ఇటుక బట్టీల సీజ్

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

పెద్దపల్లి మండల పరిధిలోని రాఘవపూర్ గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టీలను శనివారం సీజ్ చేశారు. గ్రామంలోని ఎం.ఎస్.బి బ్రిక్స్, వి.బి.సి బ్రిక్స్‌లకు చెందిన ఇటుక బట్టీలలో సరైన మౌలిక వసతులు లేకపోవడం, నిబంధనలు అతిక్రమించి ఎటువంటి ధ్రువపత్రాలు లేకుండా నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు పెద్దపల్లి మండల తహశీల్దార్ డీ.రాజ్యక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

విద్యుత్ షాక్ తో గేదె మృతి

ధర్మపురి,ప్రభాతవార్త:

ధర్మపురి మండలం దమన్నపేట గ్రామంలో జక్కుల అమృతకు చెందిన గేదె విద్యుత్ షాక్ తో నాలుగు రోజుల క్రితం మరణించగా శుక్రవారం గుర్తించారు. ప్రతిరోజు గేదెలు గోదావరి తీరం వద్దకు మేతకు వెళ్తుండగా, నీరు తాగేందుకు నదిలోకి దిగింది.కాగా రైతులు వ్యవసాయ సాగు కోసం నదిలో విద్యుత్ మోటార్లను అమర్చగా, విద్యుత్ మోటార్లకు ఏర్పాటు చేసిన వైరుకు విద్యుత్ సరఫరా అవడంతో గేదెకు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది.అమృత కుటుంబ సభ్యులు గేదె కోసం వెతుకుతుండగా శుక్రవారం గుర్తించారు. ప్రభుత్వం తరఫున తమకు నష్టపరిహారం చెల్లించాలని ఆమె వేడుకుంటుంది.

ప్రేమ పేరుతో మోసం : తల్లి కొడుకు అరెస్ట్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

తోటి సహచరురాలిని ప్రేమిస్తున్నానని మాయమాటలు చెప్పి మోసం చేసిన నిందితున్ని అతని తల్లిని కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు.పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మంచిర్యాల జిల్లాకు చెందిన ఓ యువతి కరీంనగర్ సమీపంలోని చల్మెడ హాస్పిటల్ లో గత కొంత కాలంగా ఉద్యోగం చేస్తున్నారు. ఇదే హాస్పిటల్ లో ఆరోగ్య శ్రీలో డాటా ఎంట్రీ ఆపరేటర్ గా పని చేస్తున్న బాగోతం రాకేష్ (24)తో ఏర్పడిన పరిచయంతో తాను ప్రేమిస్తున్నానని సదరు యువతిని నమ్మించాడు. గత సెప్టెంబర్ నెలలో మాట్లాడుకుందామని చెప్పిన రాకేష్ బాధితురాలిని తన ఇంటికి తీసుకవెళ్లి ఆమెను శారీరంగా వాడుకున్నాడు. భవిష్యత్తులో పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాం కదా అని నమ్మించిన రాకేష్ ఆమె వద్దన్నా వినకుండా పలు మార్లు ఆమెపై అత్యాచారానికి ఒడిగట్టాడు. ఈ విషయం గురించి రాకేష్ తల్లి పద్మకు బాధితురాలు వివరించగా వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు కదా అని కొడుకు చర్యలకు సానుకూలంగా మాట్లాడింది. గత సంవత్సరం నవంబర్ నెలలో గర్భం దాల్చిన బాధితురాలు తనను పెళ్లి చేసుకోవాలని రాకేష్ ను అడగగా అతను కొన్ని ట్యాబ్లెట్స్ తీసుకవచ్చి వాటిని వేసుకోవాలని లేనట్టయితే చంపేస్తానని బెదిరించాడు. ట్యాబ్లెట్లు వేసుకుంటేనే పెండ్లి చేసుకుంటానని నమ్మబలికిన రాకేష్ గురించి అతని తల్లి పద్మకు చెప్పుకోగా కులం పేరుతో దూషిస్తూ... నిన్ను నా కొడుకు ఎలా పెళ్లి చేసుకుంటాడనుకున్నావంటూ దుర్భాషలాడింది. ఈ మేరకు బాధితురాలు కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డికి పిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. అట్రాసిటీ కేసుతో పాటు అత్యాచారం కేసుకు సంబంధించిన పూర్తి విచారణ జరిపిన అనంతరం బొమ్మకల్ గ్రామానికి చెందిన తల్లి కొడుకు పద్మ, రాకేష్ లను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్టు ఏసీపీ విజయ్ కుమార్ తెలిపారు.

ఆస్తి పన్నులు చెల్లించండి

-నోటీసులు జారీ చేస్తాం- కఠినచర్యలు తీసుకుంటాం -కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:ఆస్తి పన్నులు చెల్లించని మొండి బకాయిదారులకు నోటీసులు జారీ చేసి మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. కరీంనగర్ నగరపాలక సంస్థ ఆస్తి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ పన్నుల వసూళ్లలో భాగంగా శనివారం నగరలోని పలు డివిజన్లలో పర్యటించారు. రేకుర్తి, కాపువాడ,అలుగునూరు, రాంనగర్, కోతిరాంపూర్‌లలో ఆస్తి పన్నుల వసూళ్ళను తనిఖీ చేసి పరిశీలించారు. వ్యాపార సముదాయాలను అధికారులతో కలిసి సంధర్శించి ట్రేడ్ లైసెన్స్ తనిఖీ చేశారు. మొండి బకాయి దారుల ఆస్తి పన్నుల వసూళ్లు, ట్రేడ్ లైసెన్స్ జారీపై రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నగర ప్రజలు తమ ఆస్తి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ పన్నులు, నల్లా పన్నులను సకాలంలో చెల్లించి నగరపాలక సంస్థ అభివృద్ధికి సహకరించాలన్నారు. 20252026 ఆర్థిక సంవత్సరం మార్చి 31తో ముగుస్తున్నందున ఇంటి పన్నులను చెల్లించి సహకరించాలన్నారు. వార్డు ఆఫీసర్లు డివిజన్ల వారిగా పీల్డ్ లెవల్ లో తిరిగి ఇంటి పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. మొండి బకాయి దారుల నుండి పన్నులు కట్టించేలా రెవెన్యూ విభాగం అధికారులు చర్యలు తీస్కోవాలన్నారు. పెద్ద మొత్తంలో బకాయి పెండింగ్ లో ఉన్న బకాయి దారులకు రెడ్ నోటీసులు జారీ చేయాలని, నోటీసు గడువు అనంతరం బకాయి చెల్లించని వారిపై చట్ట పరమైన చర్యలు తీస్కోవాలన్నారు. బకాయిదారులు ఆస్తి పన్నులు చెల్లించి నగరపాలక సంస్థ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మూసిన మూత్రశాలలు తెరువరా.?

ప్రయాణికుల సమస్యలు పట్టవా

ఇబ్బందులకు గురవుతున్న

ప్రయాణికులు

మేడిపల్లి, ప్రభాతవార్త:

మేడిపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్‌లో మూత్రశాలలు సంవత్సరాలుగా మూసివేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజూ వందలాది మంది ప్రయాణికులు, విద్యార్థులు, వ్యాపారులు రాకపోకలు సాగించే ఈ ప్రదేశంలో కనీస పారిశుధ్య సౌకర్యాలు అందుబాటులో లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. బస్టాండ్ పరిసరాల్లో ఉన్న ఆర్టీసీకి చెందిన నాలుగు దుకాణ సముదాయాలు, కూరగాయల

దుకాణాలు, సమీపంలోని బ్యాంకులు, పాఠశాలల కారణంగా ఈ ప్రాంతం నిత్యం రద్దీగా ఉంటుంది. ముఖ్యంగా స్కూల్ విద్యార్థులు, మహిళలు, వృద్ధులు అత్యవసర సందర్భాల్లో మూత్రశాలలు లేక ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు తెలుపుతున్నారు. గత సర్పంచ్ హయాంలో కొద్ది రోజుల పాటు మూత్రశాలలు తెరిచినా, అనంతరం మళ్లీ తాళాలు వేసినట్టు సమాచారం. అప్పటి నుండి అవి ఉపయోగానికి నోచుకోలేదు. ఒకవైపు దుకాణాల ద్వారా ఆర్టీసీకి సంవత్సరానికి వేల రూపాయల ఆదాయం సమకూరుతుండగా, మరోవైపు కనీస పారిశుధ్య సౌకర్యాల నిర్వహణలో నిరక్ష్యం కనిపిస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రద్దీ ఉన్న ప్రదేశాల్లో పరిశుభ్రమైన మూత్రశాలలు ఉండటం ప్రజారోగ్య దృష్ట్యా అత్యంత అవసరమన్నా వాదనలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఆర్టీసీ అధికారులు, గ్రామపంచాయతీ ప్రతినిధులు స్పందించి మూత్రశాలలను తక్షణమే తెరిచి, శుభ్రతా చర్యలు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఘనంగా శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

మేడిపల్లి, ప్రభాతవార్త :

మేడిపల్లి మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ 15వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కుందారపు మహేందర్, చైర్మన్ కుందారపు జితేందర్, డైరెక్టర్లు గ్యాద నాగరాజు, గంగాధర్ లు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా మా పాఠశాల నాణ్యమైన విద్య అందిస్తూ విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోంది. భవిష్యత్తులోనూ మరింత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగుతామన్నారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. నేటి డిజిటల్ యుగంలో నేరాలు పెరిగిపోతున్న దృష్ట్యా, తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ప్రస్తుతం ఫోన్ ద్వారానే ఖిడిజిటల్ అరెస్టుఖి, ఖిలక్కీ డ్రా బహుమతులుఖి వంటి పేరుతో మోసాలు జరుగుతున్నాయని, అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే కాల్స్ నమ్మవద్దని, మొబైల్‌కు వచ్చే తెలియని లింకులను లేదా ఏపీకే ఫైళ్లను పొరపాటున కూడా ఓపెన్ చేయకూడదని, చిన్న పిల్లలు ఫోన్‌లో ఏ కంటెంట్ చూస్తున్నారో నిరంతరం గమనిస్తూ ఉండాలని, యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిస కాకుండా చూడాలని, అప్పుడప్పుడు వారి బట్టలు, వస్తువులను తనిఖీ చేస్తూ ఉండాలని, పిల్లలు ఎవరితో తిరుగుతున్నారు? వారి స్నేహితులు ఎలాంటి వారో తల్లిదండ్రులు తప్పక తెలుసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలు, హాస్య స్కిట్స్‌తో ప్రేక్షకులను విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాకిలి దాసు, ఉప సర్పంచ్ ఆర్మూరి అర్జున్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కుందారపు జలంధర్, మెడిపల్లి మండల ప్రెస్ ప్రతినిధులు దయాకర్, లక్షి్మపతి తదితరులు పాల్గొన్నారు.

గోవిందారంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దివ్య కళ్యాణం

భీమారం, ప్రభాతవార్త :

భీమారం మండలంలోని గోవిందారం గ్రామంలోని శ్రీ లక్షి్మ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో శ్రీ స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఆలయంలో ఉదయం సుప్రభాతం సేవతో ప్రారంభమైన కార్యక్రమాలు అభిషేకాలు, పుష్పాలంకరణలు, వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉమారాణి దేవయ్య, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా ముగిసిన అటల్ టింకరింగ్ ల్యాబ్ ఫెస్టివల్

భీమారం, ప్రభాతవార్త :

భీమారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అటల్ టింకరింగ్ ల్యాబ్ ఫెస్టివల్ ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనలు పెంపొందించేందుకు అటల్ టింకరింగ్ ల్యాబ్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. విద్యార్థి దశ నుంచే ఇన్నోవేషన్, టెక్నాలజీ, రోబోటిక్స్, డ్రోన్ టెక్నాలజీ, డిజైన్ మేకింగ్ వంటి అంశాలలో శిక్షణ ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో వారు శాస్త్ర సాంకేతిక రంగాల్లో ముందడుగు వేయగలరని పేర్కొన్నారు. జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు ఎల్లప్పుడూ విజ్ఞానాన్ని సంపాదిస్తూ, నూతన ఆవిష్కరణల దిశగా కృషి చేయాలని సూచించారు. ఈ ఫెస్టివల్‌లో భాగంగా విద్యార్థులు దాదాపు 20 సైన్స్ ప్రాజెక్టులను సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కానుగంటి శ్రీనివాస్, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు రాజగోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు రాజగోపాల్ రెడ్డి, రత్నాకర్, రాజ మల్లయ్య, గంగాధర్, కనకయ్య, రాజేష్, రహీం, రజిత, పావని, రమాదేవి, సునీత, భాగ్యలక్షి్మ, మమత పాల్గొన్నారు.

ఆవుల మందపై పెద్దపులి దాడి

భయాందోళనలో మోత్కరావుపేట ప్రజలు

భీమారం, ప్రభాతవార్త:

మండలంలోని మోత్కరావుపేట గ్రామంలో పెద్దపులి సంచారం మరోసారి కలకలం రేపింది.భీమారం మండలం, కొడిమ్యాల ఫారెస్ట్ రేంజ్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికులను భయాందోళనకు గురిచేసింది. గత ఆదివారం గ్రామ శివారులోని చెరువు వద్ద పెద్దపులి నీరు తాగిన ఆనవాళ్లను అటవీశాఖ అధికారులు గుర్తించారు. వారం రోజులుగా ప్రాంతంలో పులి కదలికలు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో శనివారం తెల్లవారుజామున గ్రామానికి చెందిన అనుగుల గంగారాం ఆవుల మందపై పెద్దపులి దాడి చేసి మూడు ఆవులను గాయపరిచింది. సమాచారం అందుకున్న అటవీ అధికారులు ఘటనాస్థలానికి చేరుకుని పాదముద్రలు, ఆనవాళ్లు పరిశీలించి దాడి చేసింది పెద్దపులేనని నిర్ధారించారు. గ్రామ పరిసరాల్లో పహారా పెంచి, పులి కదలికలను గమనించే చర్యలు ప్రారంభించారు.ప్రమాద సూచనలు దృష్టిలో ఉంచుకుని సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. పశువులను అడవికి సమీప ప్రాంతాల్లో ఒంటరిగా మేపకుండా చూడాలని, రాత్రివేళల్లో బయటకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించి, అవసరమైతే హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కొడిమ్యాల ఎఫ్ఆర్ఓ మొయినుద్దీన్, మెట్ పల్లి ఎఫ్ఆర్ఓ పద్మారావు, ఎఫ్ఎస్ఓ సుబ్బారావు, ఎఫ్ బిఓ లు ఫెరోజ్, రాజేశం, అనిమల్ ట్రాకర్ మల్లేశం, బేస్ క్యాంప్ వాచర్లు, విలేజ్ వాచర్లు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త



కోరుట్లలో అగ్ని ప్రమాదంలో ఇళ్లు దగ్ధం

రూ. 6 లక్షల ఆస్తి నష్టం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

పట్టణంలోని హజీపురా కాలనీకి చెందిన రజియోద్దీన్ అనే వ్యక్తి ఇంటిలో శనివారం అగ్ని ప్రమాదం జరిగింది. ఈదుర్ఘటనలో సుమారు రూ.6 లక్షల మేర ఆస్తి నష్టం సంభవించింది. బాధిత కుటుంబసభ్యులు, మెట్పల్లి ఫైర్ స్టేషన్ ఆఫీసర్ కృష్ణకాంత్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని హజీపురా కాలనీకి చెందిన రజియోద్దీన్ ఇంటిలో ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన కుటుంబసభ్యులు ఇంటి నుంచి బయటకు పరుగులు తీశారు. మంటలు ఉధృతంగా వ్యాప్తించి కిచెన్, బెడ్ రూమ్ లోని బట్టలు, మంచాలు, కిటీకీలు, దర్వాజలు, ఫ్రిజ్లు, ఏసీలు, ఇతర విలువైన సామాగ్రి కాలిబూడిదయ్యాయి. స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేసేలోపు ఇంటిలోని సామాగ్రి కాలిపోయినట్లు రజియోద్దీన్ వాపోయాడు. సుమారు రూ.6 లక్షల మేర ఆస్తి నష్టం కలిగిందని తెలిపాడు. మెట్పల్లి అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాదానికి గల కారణాలు, ఆస్తి అంచనా వివరాలను నమోదు చేసుకున్నట్లు ఫైర్ ఆఫీసర్ కృష్ణహరి తెలిపారు.

రక్తదానం చేసి ప్రాణం కాపాడిన యువరైతు

భీమారం, ప్రభాతవార్త :

మానవతా విలువలను చాటుకుంటూ ఓ యువరైతు సమయానికి రక్తదానం చేసి ప్రాణాన్ని కాపాడాడు. మల్లాపూర్ మండలం సిరిపూర్ గ్రామానికి చెందిన రాజాం శస్త్రచికిత్స సమయంలో రెండు యూనిట్ల రక్తం అవసరమని వైద్యులు సూచించగా, తక్షణ సహాయం కోసం కుటుంబ సభ్యులు భీమారం మండలంలోని బక్కారి ఫౌండేషన్ చైర్మన్ నరేష్‌ను సంప్రదించడంతో ఆయన పిలుపు మేరకు రాయికల్ మండలం ఆలూరు గ్రామానికి చెందిన యువరైతు మెక్కొండ రాంరెడ్డి ముందుకు వచ్చి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువరైతును ఫౌండేషన్ ప్రతినిధులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, ఆసుపత్రి సిబ్బంది అభినందించారు.

సిద్ధార్థ హై స్కూల్ లో జాతీయ సైన్స్ డే

భీమారం, ప్రభాతవార్త :

భీమారం మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్‌లో జాతీయ సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తి పెంపొందించే ఉద్దేశ్యంతో పాఠశాల యాజమాన్యం విభిన్న సైన్స్ కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల సైన్స్ పరికరాలు, నమూనాలు, ప్రాజెక్టులు, ప్రత్యక్ష ప్రయోగాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమ ప్రాజెక్టుల ప్రయోజనాలు, వాటి వెనుక ఉన్న శాస్త్రీయ సూత్రాలను వివరిస్తూ సమగ్ర ప్రదర్శన అందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ గణేష్ మాట్లాడుతూ, విద్యార్థులు పుస్తక జ్ఞానంతో పాటు ప్రాయోగిక జ్ఞానాన్ని కూడా అలవాటు చేసుకోవాలని, సైన్స్ డే వంటి కార్యక్రమాలు పిల్లల్లో పరిశోధనాత్మక ఆలోచన, సృజనాత్మకత ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ సైన్స్ డే వేడుకలు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

వేములవాడ రూరల్ మండలంలోని హనుమాజీపేట పాఠశాలలో జాతీయ సైన్స్ డే సందర్భంగా విద్యార్థుల కోసం వివిధ కార్యక్రమాలు నిర్వహించబడినవి.సైన్స్ డే సందర్భంగా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు సైన్స్ క్విజ్ పోటీ, రంగోలి పోటీ మరియు సైన్స్ ప్రదర్శనలు నిర్వహించారు. రంగోలి పోటీలో విద్యార్థులు శాస్త్రానికి సంబంధించిన ఆకర్షణీయమైన చిత్రాలను రూపొందించి తమ ప్రతిభను చాటుకున్నారు. సైన్స్ క్విజ్ పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ విజ్ఞానాన్ని ప్రదర్శించారు.అదేవిధంగా సైన్స్ ప్రదర్శనలో విద్యార్థులు తయారు చేసిన పలు శాస్త్రీయ నమూనాలు మరియు ప్రయోగాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పర్యావరణ పరిరక్షణ, పునరుత్పాదక శక్తి వనరులు వంటి అంశాలపై విద్యార్థులు వివరణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీకాంత్ రావు గారు మరియు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ శాస్త్రీయ ఆలోచన విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో అవసరమని తెలిపారు

నర్సింహులపల్లి పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

బీర్ పూర్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లోని నరసింహులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు.భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి.రామన్ రామన్ ఎఫెక్ట్‌ఖిను కనుగొన్న రోజును పురస్కరించుకుని ఈ విజ్ఞానశాస్త్ర మేళా,క్విజ్ పోటీలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సైన్స్ మేళాలో విద్యార్థులు తమ మేధస్సుకు పదును పెట్టి వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టులను,వర్కింగ్ మోడళ్లను ప్రదర్శించారు. అనంతరం నిర్వహించిన క్విజ్ పోటీలలో విద్యార్థులు పోటీపడి తమ ప్రతిభను చాటారు. వివిధ రకాల మొక్కలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉత్తమ రైతు అవార్డు గ్రహీత మిట్టపల్లి రామన్న వివిధ రకాల మొక్కల గురించి సేంద్రియ వ్యవసాయ పద్ధతులను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఇటువంటి ప్రదర్శనలు ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు భీమరాజు,నరేష్ మాట్లాడుతూ సి.వి.రామన్ చేసిన పరిశోధనలు,ఆయన సాధించిన నోబెల్ బహుమతి,ప్రపంచ దేశాల్లో భారతీయ సైన్స్ కీర్తిని చాటిన వైనాన్ని విద్యార్థులకు వివరించారు.ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి సిరుప నాగభూషణం,ఉపాధ్యాయులు వెంకట లక్ష్మి, చుక్కయ్య, మోహిని, మధు సూదన్,శ్రీనివాస్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

క్రీడాకారుల్ని అభినందించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాష్ట్ర స్తాయి సీఎం కప్ లో సీనియర్ కరాటే విభాగం లో బ్రాంజ్ మెడల్ సాధించిన క్రీడాకారున్ని అభినందించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ సెకండ్ ఎడిషన్ సీఎం కప్ రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ సీనియర్ కరాటే విభాగంలో హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జగిత్యాల పవన్ కరాటే విభాగం లో పాల్గొన్న దావా జగన్ బ్రాంజ్ మెడల్ సాధించగా అభినందించి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ . ఈ కార్యక్రమంలో నాయకులు సమిండ్ల శ్రీనివాస్,గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ లు ప్రశాంత్ రావు, కోరుకంటి రాము, కోచ్ ఆరుముల్ల పవన్ కప్పల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

స్మశాన వాటిక గోడ కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త

జగిత్యాల పట్టణంలోని స్థానిక చింతకుంట స్మశాన వాటిక స్థలం మరియు చెరువు కబ్జాకు గురి చేస్తున్నారని విషయం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులతో శనివారం కలిసి కబ్జాకు గురవుతున్న స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ భూమి ఇకనైనా కబ్జాలు కాకుండా మున్సిపల్ అధికారులు చూడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కొండ అరుణ, సిరికొండ వరలక్షి మ్మ, నిమ్మల నాగరాజు, గట్టపల్లి మానస మరియు బిజెపి నాయకులు లింగంపేట శ్రీనివాస్ కొండ ఉపేంద్ర గట్టపెల్లి జ్ఞానేశ్వర్ దుబ్బ శ్రవణ్ వినీత్ గౌడ్ మధు శ్రీ రామ్ పాల్గొన్నారు

రైతు గిట్టు బాటు ధర పై ప్రత్యేక చట్టం తీసుకు రావాలి

రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు

పోలాడికి గ్రామస్తుల సన్మానం..

మానకొండూర్, ప్రభాతవార్త: రైతుకు గిట్టుబాటు ధరపై ప్రత్యేక చట్టం తీసుకురావాలని రైతు ప్రజాసంఘాల సమైక్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు. శనివారం మండల పరిధిలోని వన్నారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశం పోలాడి రామారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వీబీజీ రాంజీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగం తో అనుసంధానం చేయాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర పై రైతుల భాగస్వామ్యంతో ప్రత్యేక రైతు చట్టం తీసుకు రావాలని ఈనెల 23 న డిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఓసి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి మహా ధర్నా నిర్వహించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళామని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గంగుల రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చలుగంటి ఓదెలు పలువురు వార్డు సభ్యులు సీనియర్ నాయకులు బాకారపు రమేష్, తాల్లపల్లి కొమురయ్య, జంగిలి రాకేష్, పోలాడి యాదగిరి రావు గ్రామ పంచాయతి ఉద్యోగులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కృతజ్ఞత సభకు మంత్రి శ్రీధర్ బాబుకు ఆహ్వానం

ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేయాలి

ఫోరం జిల్లా అధ్యక్షుడు గుండేటి

ఓదెల,ప్రభాతవార్త:తెలంగాణ రాష్ట్ర మంత్రి మంథని శాసనసభ్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన అనంతరం మార్చ్ 1న కరీంనగర్ ఫిలిం భవన్ లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల కృతజ్ఞత సభకు ఆహ్వానించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం కల్పించాలని కోరమని ఎన్నికల్లో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి అసెంబ్లీ సమావేశాలలో చర్చిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు ఈ కార్యక్రమంలో నూనె రాజేశం ,కందుల సదాశివు , చంద్రకళ , బత్తుల శంకర్, సుధాకర్, సురేష్ మరియు తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి ఉత్సవ కరపత్రం ఆవిష్కరణ

జగిత్యాలఅర్బన్ ప్రభాతవార్త: పట్టణంలో విద్యానగర్ సీతారామచంద్రస్వామి దేవాలయంలో నిర్వహించనున్న శ్రీరామనవమి ఉత్సవాల కరపత్రాన్ని శనివారం దేవాలయం ఆవరణలో ఆవిష్కరించారు. మార్చి 26 నుండి 28 వరకు శ్రీరాముని ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఇనగంటి అశోక్ రావు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా మార్చి 26 గురువారం విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యవచనం, రక్షాబంధన తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. మార్చి 27 శుక్రవారం చైత్ర శుద్ధ నవమి రోజున మధ్యాహ్నం పునర్వసు నక్షత్రంలో శ్రీ సీతారామ కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. మరునాడు శ్రీ స్వామివారి పట్టాభిషేక కార్యక్రమాన్ని నిర్వహిస్తామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అరవ లక్ష్మి రాజు, ధర్మకర్తల మండలి సభ్యులు డాక్టర్ గడ్డం వేణుగోపాల్ రెడ్డి, చుక్క మహేందర్, రుద్రంగి వేణుగోపాల కృష్ణ శర్మ, బట్టాజి వేణుగోపాల శర్మ, ఆలయ ఈవో సంగెం సురేందర్, ప్రధాన అర్చకులు రంజిత్ కుమార్ ఆచార్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కృష్ణ వేణి టాలెంట్ స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:

పట్టణంలో బీట్ చౌరస్తా నందు శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు శనివారం రోజు ఘనంగా నిర్వహించారు. దేశ శాస్త్ర రంగానికి విశేష సేవలు అందించి భారతదేశానికి అంతర్జాతీయ ఖ్యాతిని తీసుకువచ్చిన మహానుభావుడు సర్ చంద్ర వెంకట రామన్ ఆవిష్కరణకు గుర్తింపుగా జరుపుకునే సైన్స్ దినోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పలు వివిధ రకాల సైన్స్ వర్కింగ్ మోడల్స్, ఎక్స్పరిమెంట్స్ చార్ట్ వర్కులు తయారు చేసి ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేసే సైన్స్ ఉపాధ్యాయులు సైన్స్ ప్రాముఖ్యత విశిష్టత గురించి ఉపన్యాసించారు. తదనంతరం పాఠశాల యాజమాన్యం సైన్స్ బోధించే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. అలాగే సైన్స్ మోడల్ తయారుచేసిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి, ప్రిన్సిపల్ జ్యోతి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఫిరోజు, కిరణ్, రాము, స్వప్న,పోషకులు విద్యార్థులు పాల్గొన్నారు.

కేరళ గ్లోబల్ హైస్కూల్లో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవ సంబరాలు

రుద్రంగి ప్రభాతవార్త :

రుద్రంగి మండల కేంద్రంలోని కేరళ గ్లోబల్ హైస్కూల్, ప్రభుత్వ పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవ సందర్భంగా స్కూల్ ఆవరణంలో విద్యార్థుల చేత సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. విద్యార్థులు రకరకాల సైన్స్ ప్రాజెక్టులు తయారుచేసారు. ఈ సందర్భముగా కేరళ గ్లోబల్ హైస్కూల్ చైర్మన్ బాబు నంబియార్, ప్రభుత్వ పాఠశాల ప్రాదానోపద్యాయులు సమ్మిరెడ్డి మాట్లాడుతూ..జాతీయ విజ్ఞాన దినోత్సవమును భారతదేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జరుపుకుంటారని అన్నారు. రామన్ ఎఫెక్ట్‌ను కనిపెట్టిన చంద్రశేఖర వేంకట రామన్ 28021928న తన పరిశోధనా ఫలితాన్ని ధృవపరచుకున్నాడని, ఆయన ఈ పరిశోధన ఫలితాన్ని ధృవపరిచిన ఫిబ్రవరి 28ని నేషనల్ సైన్స్ డే గా జరుపుకుంటున్నారని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లతిక,ఉపాధ్యాయ బృందం విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

హుజురాబాద్ గడ్డ పై బిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం కావడం ఖాయం

కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్ బాబు

జమ్మికుంటహుజురాబాద్, ప్రభాత వార్త: ఇకపై రాబోవు రోజుల్లో హుజురాబాద్ గడ్డపై బిఆర్ఎస్ పార్టీ ఉండదని, భూస్థాపితం అవడం ఖాయమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 98 మంది లబ్ధిదారులకు 36 లక్షల విలువచేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను 5 మండలాల పరిధిలోని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..... కొన్ని రోజులుగా కౌశిక్ రెడ్డి వివిధ ఛానెల్ లో ఇచ్చిన ఇంటర్వ్యూలు చూస్తుంటే అతనికి మతి స్థిమితం పూర్తిగా కోల్పోయి నట్టు మెదడు మోకాలిలోకి వచ్చి, వ్యక్తిగత ఇమేజ్ కోసం అధికారులను దూషిం చడం, ఆపై తన మాటే నెగ్గాలి అన్నట్టుగా ప్రవర్తిస్తున్నాడని కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణల్లో ఒక్కటి కూడా నిజం లేదని, అవన్నీ బోగస్ ముచ్చట్లనీ అన్నారు. మాట్లాడితే కేసులు పెడుతున్నారని అనే కౌశిక్ రెడ్డి తన కేసుల విషయంలో ప్రజల కోసం కోట్లాడితేనో, ప్రజా ఉద్యమాల్లో పాల్గొంటేనో కేసులు పెట్టలేదని, వ్యాపారస్తు లను, ఇక్కడున్న ఇసుక క్వారీల యజ మానులను, ప్రతి ఒక్కరిని బెదిరించి అక్రమాలకు పాల్పడితే వారే స్వచ్ఛందంగా పోలీసు స్టేషన్ కి వెళ్లి కేసులు పెట్టారని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లుగా ప్రజలకు అందిస్తున్నా మని, ప్రజా ప్రభుత్వంలో హుజురా బాద్ లో ఏ ఎన్నిక జరిగినా ప్రజల తీర్పు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉందని, ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయగా దాన్ని జీర్ణించుకోలేని కౌశిక్ రెడ్డి ఆగం ఆగం అవుతున్నారని అన్నారు.

-- ముఖ్యమంత్రి పై అనవసరపు వ్యాఖ్యలు చేస్తే సహించం...

పెద్దవారితో పోల్చుకుంటే పెద్దోడైపోతామని కౌశిక్ రెడ్డి పగటి కలలుకంటున్నాడని, ఎన్నికలైన, ఇతర విషయాల్లో దూరి అనవసరపు ఇష్యూలో కలగచేసుకొని తన పరువు పోగొట్టు కోవడమే కాదు హుజురాబాద్ పరువు కూడా తీస్తున్నాడని కౌశిక్ రెడ్డిపై మండిపడ్డారు. ముఖ్యమంత్రిపై ఇంకోసారి చిల్లర వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. కేసీఆర్ బయటికి వస్తే ఏదో అయిపోద్దని చెప్పే కౌశిక్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దెబ్బకు ఫామ్ హౌస్ కే పరిమితం అయ్యారని, కేసీఆర్ బయటికి వచ్చిన ఎంపీ ఎన్నికల్లో ప్రజలు గుండు సున్నా ఇచ్చి మళ్ళీ ఫామ్ హౌస్ కే పరిమితం చేశారని గుర్తు చేశారు. పదేళ్లు రాష్ట్రాన్ని చిన్నా బిన్నం చేసి మళ్ళీ అధికారం కోసం వాళ్ళు మాట్లాడే మాటలు ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

-- పోలీసుల విషయంలో కౌశిక్ రెడ్డి తన ప్రవర్తన మానుకోవాలి...

ఇటీవల వీణవంక సమ్మక్క - సారలక్క జాతర విషయంలో పోలీసులపై కౌశిక్ రెడ్డి చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని, చట్ట ప్రకారం హైకోర్టు ఆదేశాల మేరకు వారు నడుచుకున్నారని, కౌశిక్ రెడ్డి చెప్పినట్టు వినడానికి, నడవడానికి ఇది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదని, ప్రజా ప్రభుత్వ మని అన్నారు. ఒక మహిళ అధికారిని పట్ల ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం, సోషల్ మీడియాలో ట్రోల్ చేయడంపై అతని సంస్కా రానికే వదిలేస్తున్నా మని అన్నారు. మళ్ళీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పోలీసులకు ట్రైనింగ్ ఇస్తా అనడం కాదు... ముందుగా మీ కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ఎవరితో ఎలా మాట్లాడాలో నేర్పలేదా అని ఈ విషయంలో కౌశిక్ రెడ్డి ట్రైనింగ్ తీసుకోవాలని సూచించారు. మతం పేరుతో కరీంనగర్ సిపిని దూషించింది నిజం కాదా...? ఈ విషయంపై కేటీఆర్, హరీష్ రావు, బిఆర్ఎస్ స్టాండ్ ఏంటో చెప్పాలని అన్నారు. కౌశిక్ రెడ్డి ఒక ముస్లిం అధికారిని పట్టుకొని కులం పేరుతో దూషించింది నిజం కాదా అని, ఈ విషయంపై కేటీఆర్, హరీష్ రావు, బిఆర్ఎస్ పార్టీ స్టాండ్ ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే కేటీఆర్, హరీష్ రావు మద్దతు ఇస్తున్నారా అని ప్రశ్నించారు...? తక్షణమే హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద కౌశిక్ రెడ్డి ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ సుహాసిని, వైస్ చైర్మన్ అంజలి, కౌన్సిలర్లు, మార్కెట్ చైర్మెన్ లు, దేవాలయ చైర్మెన్ లు, డైరెక్టర్లు, మండల, పట్టణ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యువజన విభాగం నాయకులు, బ్లాక్ కాంగ్రెస్, మైనారిటీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కమలాపూర్ మండలానికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీలో చేరిక.

కమలాపూర్: ప్రభాతవార్త. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో కమలాపూర్ మండలానికి చెందిన 12 మందికి 377,200 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ పాల్గొన్నారు. అనంతరం కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దొడ్డ రమేష్, ఒడితల ప్రణవ్ బాబు గారి సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరాడు. దొడ్డ రమేష్ చేరికతో కమలాపూర్ కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరుతుందని ప్రణవ్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్



అధ్యక్షుడు బాలసాని రమేష్, ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్ల రమేష్, మోటం కుమారస్వామి, పోడేటి బిక్షపతి, కంభంపాటి ప్రసాద్, చకిలం దయాకర్, పెరుమాండ్ల పరుశరాములు, పుల్ల శోభన్, గంధసిరి అనిల్, నూక కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పక్షిని అధికారులకు అప్పగించిన రైతులు.

వీణ వంక, ప్రభాత వార్త: వీణ వంక మండలం లోని పోతిరెడ్డిపల్లి ,హిమ్మత్నగర్ గ్రామాల శివారులోని బొంగోని శంకర్ నారాయణ వ్యవసాయ భూమిలోకి శనివారం జాతీయ పక్షి రావడముతో ,ఈ విజయాన్ని హిమ్మత్ నగర్ గ్రామ ఉప సర్పంచ్ మ్యాక శ్రీనివాస్ కు సమాచార మందించారు. అవేంటనే ఆయన ఫారెస్ట్ అధికారులకు తెలుపడముతో స్పందించిన ఫారెస్ట్ అధికారి బుర్ర లత హిమ్మత్ నగర్ చేరుకోవడంతో రైతులు ఆమెకు ఆ పక్షిని అప్పగించారు. ఈ సందర్భంగా అధికారిని రైతులను అభినందించి, మాట్లాడుతూ దేశములో జంతువులు అంతరించి పోతున్న కాలములో ఇలాంటి పక్షులను కాపాడడం సంతోషకరమన్నారు. రాబోయే వేసవి కాలంలో ప్రతి ఒక్కరూ విధిగా పక్షుల కొరకు తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు.

సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

వీణ వంక,ప్రభాత వార్త: వీణ వంక మండలం లో ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స కోసం నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వా నికి హుజురాబాద్ నియోజక వర్గ ఇంఛార్జి ఒ డతల ప్రణవ్ వద్ద దరఖాస్తు చేసుకోగా, వారికి రాష్ట్ర ప్రభుత్వం నుండి మంత్రి పొన్నం, శ్రీధర్ బాబు ల ఆధ్వర్యములో 12 గ్రామాలకు గాను 26 మంది లబ్ది దారులకు 9 లక్షల 52 వేల 500 రూపాయల చెక్కులు రావడముతో శనివారం ప్రణవ్ బాబు చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయములో బాధితులకు అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్ మార్కెట్ డైరెక్టర్ లు మాదాసు సునీల్, శ్రీపతిరెడ్డి, నల్లగొని సతీష్ మాజీ సర్పంచ్ లు చిన్నాల ఐలయ్య, మ్యాక వీరయ్య పానుగంటి మధుకర్ నాయకులు పంజాల సతీష్, అప్పల శంకర్, మధుకర్ రెడ్డి, ఏలే మధుసూదన్, చేపూరు రాజు, లక్ష్మణ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

వేంపేట గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు

మెట్ పల్లి,ప్రభాతవార్త:

మండలంలోని వేంపేట గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా గ్రామ పంచాయతీ, గ్రామాభివృద్ధి కమిటీ సంయుక్త ఆధ్వర్యం లో నూతనంగా సీసీ కెమెరా లను శనివారం ఏర్పాటు చేశారు. గ్రామంలో గతంలో ఏర్పాటు చేసిన కెమెరాలు సాంకేతిక కారణాల వల్ల పనిచేయకపోవడం, ఈ మధ్య కాలంలో దొంగల భయం పెరగడంతో పోలీసు శాఖ గ్రామస్తులను అప్రమత్తం చేశారు. పోలీసుల సూచనల మేరకు గ్రామంలోని ప్రధాన కూడళ్లు, వీధుల వెంబడి అత్యాధునిక సీసీ కెమెరాలను బిగించారు. సీసీ కెమెరాల బిగింపు పనులను సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్, ఉపసర్పంచ్ అల్లూరి సురేందర్ రెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎలేటి వినోద్ రెడ్డి, క్యాషియర్ బండారి సంతయ్య, ముస్కు శేఖర్ రెడ్డి లు దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ మాట్లాడుతూ.. గ్రామస్తుల భద్రత మాకు అత్యంత ప్రాధాన్యత అని, దొంగతనాల నివారణకు అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడానికి ఈ సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. పోలీసుల సూచనలతో గ్రామాన్ని సురక్షితంగా మార్చేందుకు గ్రామ కమిటీ సహకారంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అయన పేర్కొన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, సర్పంచ్ ప్రవీణ్ కుమార్ ని, విడిసి సభ్యులను, అధికారులను అభినందించారు.

చట్టాలపై అవగాహనతోనే విద్యార్థికి భవిష్యత్తు

సీనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్ రావు.

మెట్ పల్లి కల్చరల్,ప్రభాతవార్త: చట్టాలపై అవగాహనతోనే ప్రతి విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. శనివారం మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హైస్కూల్ లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీనేజ్ దశలోనే ప్రతి విద్యార్థి జనరల్ నాలెడ్జి, కరెంట్ అఫైర్స్ తో పాటూ పొక్సో యాక్ట్ , ఐటి యాక్ట్, మోటర్ వెహికిల్ యాక్ట్ లాంటి చట్టాలను కూడా అధ్యయనం చేయాలని సూచించారు. పిల్లలకు, విద్యార్థులకు చట్టాలు ఏంటి అంటే కుదరదని హెచ్చరించారు. చట్టాలు అతిక్రమిస్తే శిక్షలు తప్పవని అన్నారు. అనంతరం డ్రగ్స్ నియంత్రణ పై విద్యార్థులు ప్రదర్శించిన నాటిక అలరించింది. అనంతరం న్యాయమూర్తిని ఉపాధ్యాయ బృందం శాలువా కప్పి సన్మానించారు. ఈ సదస్సులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, రిటెయినర్ లాయర్ నల్ల రాజేందర్, న్యాయవాదులు కోటగిరి వెంకట స్వామి, ఓగులపు శేఖర్, ఒజ్జెల శ్రీనివాస్, రాంపల్లి జగన్, తెడ్డు ఆనంద్, ఆకుల సురక్ష, ఆకుల మానస, గురిజెలా గోపి, సామ అనిరుద్, తలారి రాజశేఖర్, బాస రాములు, ద్యావని సత్య నారాయణ, గడ్డం ప్రశాంత్ రెడ్డి, తరి పురుషోత్తం, ప్రధాన ఉపాధ్యాయులు నారాయణ, ఉపాధ్యాయులు సవిత, శారద, రవీందర్, మోహన్, సురేష్, నవీన్, దామోదర్, లక్ష్మి నారాయణ, రాజేంద్రప్రసాద్, హరిప్రసాద్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

స్పష్టమైన చూపు - సురక్షిత డ్రైవింగ్‌కు కీలకం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: స్పష్టమైన చూపు సురక్షి తమైన డ్రైవింగ్ కు ఎంతో ముఖ్యమని జిల్లా ఎస్పీ మహేష్ బిగితే అన్నారు గురువారం సిరిసిల్ల,వేములవాడ పోలీసుల ఆధ్వర్యంలో కాత్యాయని,ఎల్.వి ప్రసాద్ హాస్పిటల్స్ సహకారంతో డ్రైవర్లకు ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాలను జిల్లా ఎస్పీ మహేష్ బిగితే ప్రారంభించారు.పరీక్షల అనంతరం అవసరమైన వారికి జిల్లా ఎస్పీ గారు కంటి అద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరైవ్‌ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా సిరిసిల్లలో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర కీలకమన్నారు.వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం సహజమని, ముఖ్యంగా ప్రజలను తరలించే ప్యాసింజర్ వాహనాలకు చెందిన డ్రైవర్లు తమ కంటి చూపుపై మరింత శ్రద్ధ వహించాలని సూచించారు. కంటి చూపుతో బాధపడే వారు వాహనం నడపడం ద్వారా

రోడ్డు ప్రమాదాలు జరిగే అస్కారం అధికమని అన్నారు .రోడ్డు ప్రమాదాల నివారణకై డ్రైవర్లు సైతం నిరంతం కంటి పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ మరియు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని ర్యాష్ డ్రైవింగ్,సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, ఇన్స్పెక్టర్ లు కృష్ణ ,కాత్యాయని నిర్వాహకులు నాగరాజు, డాక్టర్ కోటేష్ ధార ,ఎల్ వి ప్రసాద్ హాస్పిటల్స్ ,డాక్టర్ చికోటి సంతోష్ , డ్రైవర్లు పాల్గొన్నారు.

సాధారణ సమావేశంలో 12 అంశాలు ఆమోదం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

సిరిసిల్ల పట్టణ పారిశుద్ధ పనులు నిర్వహించుటకు స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ అధ్యక్షతన గురువారం సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ నెహ్రూ నగర్, విద్యానగర్, ఇతర ఏరియాలలో గల వైకుంఠదామల నిర్వహణలో భాగంగా 101రూపాయలకి దహన సంస్కారాలు నిర్వహించుటకు పునరుద్ధరించడం జరిగిందన్నారు. దహన సంస్కారాలు అయ్యే ఖర్చులకు రూ.16.80 లక్షలు ఒక సంవత్సరానికి కేటాయిస్తూ పరిపాలన పరమైన మంజూరి చేసుకోవడం జరిగిందన్నారు. పట్టణంలోని పారిశుద్యం మెరుగు పరుచుటకు వార్డుల వారిగా స్పెషన్ సానిటేషన్ డ్రైవ్ కార్యక్రమము నిర్వహించుటకు గాను రూ.10.00 లక్షలు కేటాయించుకోవడం జరిగిందన్నారు. పట్టణంలో నీటి సరఫరా నిర్వహణలో నిమిత్తం రాబోవు వేసవి కలం దృష్ట్యా వివిధ వార్డులలో గల పవర్ బోర్స్

నిర్వహణకు గాను రూ.10.00 లక్షలు కేటాయించుకోవడం జరిగిందన్నారు . స్ట్రీట్ లైట్స్ నిర్వహణలో భాగంగా అవసరమగు మెటిరియాల్ కొనుగోలు చేయుటకు కొరకు రూ. 5.00 లక్షలు, ట్రాక్టర్లు, బ్లేడ్ ట్రాక్టర్లు, ఆటోలు, జె.సి.బిలు మొదలగు వాహనాలు రిపేర్లు చేయించుటకు గాను రూ.11.20 లక్షలు మంజూరు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దార్ల సందీప్, కమిషనర్ ఖదీర్ పాషా, కౌన్సిలర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సైన్స్ డే వేడుకలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్ సిద్ధార్థ పాఠశాలలో కరస్పాండెంట్ తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను సైన్స్ ఎగ్జిట్ ప్రదర్శనలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రదర్శనలను పరిశీలించారు.అలరించిన వైజ్ఞానిక ప్రదర్శజాతీయ సైన్స్ దినోత్సవం సందర్భముగా ప్రభుత్వ పాఠశాల గీతా నగర్ లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం శారద , రామన్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన సైన్స్ మోడల్ లని ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఇంచార్జి రాజలింగం సైన్స్ ఉపాధ్యాయులు మైలారం తిరుపతి, దోర్నాల భూపాల్ రెడ్డి, రవిబాబు, శ్రీనివాస్, సంగీత, వెంకట్ రాములు, జడ్జి లుగా స్వప్న, రజని, తదితరులు పాల్గొన్నారు

వాణినికేతన్ లో ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

ఇల్లంతకుంట:ప్రభాతవార

మండల కేంద్రంలోని వాణినికేతన్ పాఠశాలలోశనివారం సైన్స్ దినోత్సవ వేడుకలు జరిగాయి. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సివి రామన్ కాంతి కిరణాలపై పరిశోధన చేసి భారతదేశానికి మొదటి నోబెల్ ప్రైజ్ సాధించిన గొప్ప వ్యక్తి అన్నారు.ఫిబ్రవరి 28 రోజున జాతీయ సైన్స్ దినోత్సవము జరుపుకోవడం అదృష్టం అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్,రాజు,రమేష్, సంతోష్,తిరుపతి,రాజు,సుమంగళి,శోభ, రేఖ,మహాలక్ష్మి, లావణ్య,సునంద, మోనిక,కళ్యాణి, షమీమా,రేణుక, జలజ,శాంత,పద్మ, స్వాతి,రేణుక, సునీతలతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

మాస్టర్ మైండ్ స్కూల్‌లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

సిరిసిల్ల అర్బన్ (ప్రభాతవార్త):

సిరిసిల్ల పట్టణం సుభాష్ నగర్‌లోని మాస్టర్ మైండ్ స్కూల్‌లో గురువారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్యామ్ ఆధ్వర్యంలో ఖిసైన్స్ ఎక్స్‌పోఖిను ఏర్పాటు చేశారు. ఇందులో విద్యార్థులు తమ సృజనాత్మకతను చాటుతూ తయారు చేసిన వివిధ సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు విశేషంగా హాజరై, పిల్లలు రూపొందించిన నమూనాలను ఆసక్తిగా పరిశీలించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో హిమవర్ష, కుషాల్ ప్రియాన్ తదితర విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ముస్కాన్‌పేటలో లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని ముస్కాన్‌పేట గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శనివారం నిర్వహించిన స్వామివారి కళ్యాణ మహోత్సవం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా దేవాలయ స్థాపన,నిర్మాణ విశేషాలు,చరిత్ర అంశాలతో రూపొందించిన గుడి చరిత్ర గ్రంథాన్ని ఆవిష్కరించారు.గ్రామ సర్పంచ్ భాస్కర్ రెడ్డి గ్రంథాన్ని విడుదల చేయగా,తొలి ప్రతిని పున్నం దేవవ్వ-రాజేశం దంపతులు స్వీకరించారు.వారు ఆలయానికి 10 వేల 16 రూపాయలను విరాళంగా అందజేశారు.కళ్యాణం అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలోఆలయ చైర్మన్ బద్దం హనుమంత రెడ్డి,సభ్యులు,పురోహితులు లక్ష్మీ నరసింహ స్వామిదాస్ ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,భక్తులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

సిరిసిల్ల టౌన్, ఫోటో నెంబర్ 1 ఘనంగా సైన్స్ డే వేడుకలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఘనంగా సైన్స్ డే వేడుకలను నిర్వహించారు. గురువారం సైన్స్ డే సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాల ఏజిఎం మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపాల్ రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సైన్స్ ఎక్స్ పో లో విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టును ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ హాజరై ప్రాజెక్టులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, గణేష్ , రవీందర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

ముస్తాబాద్ ప్రభాత వార్త..

.ముస్తాబాద్ మండల కేంద్రంలో రాఘవేంద్ర ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు అన్నీ ప్రాజెక్టులలో కలిపి400 ప్రాజెక్ట్స్ చేశారు.సైన్స్ దినోత్సవానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి,ముస్తాబాద్ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి,సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి,ఉపసర్పంచ్ విజయ్,వార్డ్ సభ్యులు,కరస్పాండెంట్ నరేష్,హెడ్ మాస్టర్ మంజుల,అపర్ణ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నెహ్రూనగర్ లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,నెహ్రూనగర్ లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వాసాల హరిప్రసాద్ మరియు ఉపాధ్యాయులు సర్ సి.వి రామన్ గొప్పతనాన్ని, రామన్ ఎఫెక్ట్ గురించి వివరించడం జరిగింది.తర్వాత విద్యార్థులు తయారు చేసిన 40 సైన్స్ ఎగ్జిబిట్లను ప్రదర్శించి, వాటి గురించి ఎంతో ఉత్సాహంగా వివరించడం . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నందిని, రజిత, లావణ్య, వేదప్రకాష్ జోషి, చందన మరియు కరుణ తదితరులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి

మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని, పట్టణ సమస్యల పరిష్కార మే ద్యేయంగా పనిచేస్తానని మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ పేర్కొన్నారుజగిత్యాల పురపాలక సంఘం కార్యాలయంలో పురపాలక సంఘ అధ్యక్షురాలు సమిండ్ల వాణి శ్రీనివాస్ అధ్యక్షతన ఫిబ్రవరి2026 మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగినది. ఇట్టి సమావేశమునకు శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగినది. ఇట్టి సమావేశములో శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రణాళిక బద్దమైన పట్టణముగా జగిత్యాలగా తీర్చిద్దిదడమే లక్ష్యమని, ఆ దిశగా పాలకవర్గం అందరు కృషి చేయాలని, కొత్త మాస్టర్ ప్లాన్ అమలుకు ప్రతిపాదినలు పంపాలని, ప్లాస్టిక్ రహిత పట్టణముగా జగిత్యాలను తీర్చిదిద్దాలని తెలిపారు. అలాగే ప్రజలందరు కూడా మున్సిపాలిటికి సహకరించాలని, సకాలములో మున్సిపాలిటికి పన్నులు చెల్లించాలని, చెత్తను తడి మరియు పొడిగా వేరు చేసి కార్మికులకు అందించాలని, ప్రజల సహకారముతోనే అభివృద్ధి

సాధ్యమని పిలుపునిచ్చారు.ఇట్టి సమావేశములో చైర్ పర్సన్ మాట్లాడుతూ.. జగిత్యాల పట్టణ అభివృద్ధి మరియు మౌళిక సదుపాయల కల్పన లక్ష్యముగా పాలకవర్గం కృషి చేస్తుందని, ..శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ సహకారముతో పట్టణమును అభివృద్ధి చేస్తామని, ప్రస్తుతం రాబోవు పండుగలను ప్రజలకు ఆహ్లాదబరిత వాతవరణములో పండుగ జరుపుకోవడమే ప్రదానముగా రంజాన్ పర్వదినము సందర్భముగా పురపాలక సంఘ ఆద్వర్యములో ప్రత్యేక ఏర్పాట్లకుగాను 18.31 లక్షలు మరియు శ్రీరామ నవమి సంధర్భముగా వివిధ దేవాలయాల వద్ద కల్యాణోత్సవ ఏర్పాట్లకుగాను 11.00 లక్షలు మరియు ఉగాది పంచగా శ్రావణ కార్యక్రమముకు నిధులు కేటాయించడం జరిగినదని తెలిపారు.

జగిత్యాల అభ్యాస పాఠశాల విద్యార్థుల ఘనత

ఐఐటినీట్ ఒలింపియాడ్‌లో జాతీయ స్థాయి ర్యాంకుల ప్రభంజనం

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:

జగిత్యాల పట్టణంలోని అభ్యాస పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటారు. ఆల్ ఇండియా ఎల్.ఎఫ్.ఎం.ఓ.వై 2526 ఐఐటి నీట్ ఒలింపియాడ్ పరీక్షల్లో అభ్యాస విద్యార్థులు జాతీయ స్థాయి ర్యాంకులు సాధించి విద్యా రంగంలో సరికొత్త రికార్డు సృష్టించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, విజేతలకు మెడల్స్, మెమెంటోలు సర్టిఫికేట్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.జాతీయ రెండో ర్యాంక్ ప్రాక్యత్ 7వ తరగతి, రాజేశ్వరి,శ్రీ వరాలిక

8వ తరగతి, సహస్ర 8వ తరగతి,అశ్రీత్ 9వ తరగతి,శ్రీజిత్ 9వ తరగతి, భువన్ 9వ తరగతి.జాతీయ మూడో ర్యాంక్ శ్రీయన్ 6వ తరగతి,మహీదర్ రెడ్డి 6వ తరగతి, మణికంఠ 9వ తరగతి,శ్రీ కారుణ్య 9వ తరగతి.హంసిని 7వ తరగతి స్కాలర్ స్ప్రింట్ విభాగంలో ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు ఆరోగ్యం కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. శారీరకంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని ఆయన సూచించారు. పాఠశాల స్థాయి నుంచే ఐఐటి,నీట్ వంటి పోటీ పరీక్షలపై అవగాహన కల్పించడం, విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంచడం పట్ల పాఠశాల యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కోరుకంటి రాము, మాజీ కౌన్సిలర్ కొలగాని సత్యం, మాజీ కోఆప్షన్ శ్రీనివాస్, పాఠశాల కరస్పాండెంట్ భోగా రవి ప్రసాద్, శ్రీదేవి, ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్ స్కూల్లో ఘనంగా సైన్స్ ఫెయిర్ వేడుకలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

జగిత్యాల పట్టణంలో కృష్ణ నగర్ లోగల అల్ఫోర్స్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో విద్యార్థులు పాల్గొని అనేక నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ, ఈ సైన్స్ ఫెయిర్ వలన విద్యార్థులలో సృజనాత్మకత మెరుగుపడుతుంది. చిన్నతనం నుండి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం వలన భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు. విద్యార్థుల కు ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు సరైన విధంగా మార్గ నిర్దేశం చేయాలి.ఇందుకోసం తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సహకారం తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. ఇలా ప్రాక్టికల్ గా చూపించడం వలన విద్యార్థులు తొందరగా సంబంధిత పాఠ్యాంశాల పట్ల ఆసక్తి కనబరుస్తారని అందువలన వారికి సులభంగా బోధపడుతుందని పాఠశాలలో కేవలం సైన్స్ ఫెయిర్ వేడుకలే కాకుండా ప్రతి విషయంపై విద్యార్థులకు అర్థమయ్యే విధంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత చైర్మన్ నరేందర్ సూచనలో బోధన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు

పూడూరులో రైతు విజ్ఞాన అవగాహన సదస్సు

కొడిమ్యాల, ప్రభాతవార్త:

పూడూరు గ్రామంలో రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్ ఆధ్వర్యంలో వరి పంటలో చీడపీడల నివారణపై సమగ్ర అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామ రైతులకు శాస్త్రీయ సాగు పద్ధతులపై స్పష్టమైన మార్గనిర్దేశం అందించడమే కార్యక్రమం లక్ష్యంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ డా. హరికృష్ణ వరి పంటలో ఉత్పన్నమయ్యే సల్ఫైడ్ ఇంజురీ సమస్యల కారణాలు, నివారణ చర్యలను వివరిస్తూ చౌడు నేలలలో నీటి నిర్వహణ, ఎరువుల సమతుల్య వినియోగం వంటి అంశాలపై రైతులకు సూచనలు అందించారు. సరైన వ్యవసాయ పద్ధతులు పాటిస్తే దిగుబడులు మెరుగవుతాయని తెలిపారు. తదుపరి డా. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ వరిలో ప్రధానంగా కనిపించే అగ్గి తెగులు, మోగి పురుగు, సుడిదోమ వంటి చీడపీడల నివారణకు సమగ్ర పురుగుల నియంత్రణ (ఐపిఎమ్) విధానాలను వివరించారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పంట నష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి రైతులు వరి పంటతో పాటు ఆరుతడి పంటలు, ఆయిల్ పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. పంటల వైవిధ్యంతో రైతుల ఆదాయం స్థిరపడుతుందని వివరించారు. కార్యక్రమానికి ముందు వ్యవసాయ విద్యార్థులు పిఆర్ఏ పద్ధతిలో గ్రామ పటాన్ని రూపొందించి, గ్రామ వనరుల వినియోగం, పంటల స్థితిగతులపై రైతులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ కిరణ్ కుమార్, సర్పంచ్ మల్లేశం, ఉపసర్పంచ్, ఏఈఓ రాజేష్, అభ్యుదయ రైతు రామిరెడ్డి, గ్రామ రైతులు, వ్యవసాయ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి క్రమశిక్షణ కలిగి ఉండాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రతి విద్యార్థి క్రమశిక్షణ తోనే అనేక విజయాలు సాధించ గలరని ఎంఈఓ చంద్రకళ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని కృష్ణ నగర్ లో గల శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో సైన్స్ ఫెయిర్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సైన్స్ ఫెయిర్ లో ప్రైమరీ హై స్కూల్ విద్యార్థులు పాల్గొని అనేక నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి చంద్రకళ ముఖ్య అతిథి గా రావడం జరిగింది. యం.ఇ.ఓ. చంద్రకళ మాట్లాడుతూ,ఈ సైన్స్ ఫెయిర్ వలన విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని భావిశాస్త్రవేత్తలుగా ఎదగాలని అనంత విశ్వం గురించి శోదించేది మన పాఠశాల విద్యార్థులే కావాలని దేశంగర్వపడేలాగా ఎదగాలని ఇందుకోసం తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సహకారం తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. పాఠశాల ప్రిన్సిపాల్ టి. సచిన్ మాట్లాడుతూ సైన్స్ ఫేర్ వలన విద్యార్థులలో సృజనాత్మకత మెరుగుపడుతుంది. విద్యార్థులు శాస్త్రసాంకేతిక పరిశోధనలో పాల్గొని అద్భుతాలను సాధిస్తూ ఉండాలని ఆయన దిశా నిర్దేశం చేశారు.విద్యార్థులు ఎల్లాల అద్వైత్ రెడ్డి, ఎస్ ప్రబల్, మిత్రనంద్ రావు లు తయారు చేసిన ఫైర్ డిటెక్టర్ కు మొదటి బహుమతి రాగా విద్యార్థులను ఎంఈఓ చంద్రకళ ప్రిన్సిపాల్ సచిన్ తో పాటు ఉపాధ్యాయులు అభినందించినారు. .ఈ కార్యక్రమంలో ఏ.జి.ఎం.రాజు,కో.ఆర్డినేటర్ లు, జయరాజ్, ప్రవీణ్ , డీన్ శ్రీనివాస్ , ఐ. పి.ఎల్. ఇంచార్జ్ కిరణ్, ప్రైమరీ ఇంచార్జ్ స్వాతి, మరియు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు అభిప్రాయపడ్డారు.

రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ తక్కలపల్లి గ్రామంలో శనివారం రోజున శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి.శ్రీ రేణుక ఎల్లమ్మ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,మొక్కులు తీర్చుకున్నారు.విగ్రహ ప్రతిష్టాపనతో పాటు బోనాల పండుగ,పట్నాల మహోత్సవం గ్రామస్తుల కోలాహలం మధ్య ఘనంగా సాగింది.గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కు గౌడ సంఘం సభ్యులు,గ్రామ నాయకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయనను శాలువాతో సత్కరించి గౌరవించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్తులందరూ ఐకమత్యంతో ఇటువంటి ధార్మిక కార్యక్రమాలు నిర్వహించడం శుభపరిణామమని,అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.గౌడ సంఘం చేస్తున్న సేవలను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల, గ్రామ స్థాయి నాయకులు,గౌడ సంఘం బాధ్యులు,మహిళలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అల్ఫోర్స్‌లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

సివి రామన్ భారతదేశ వైజ్ఞానిక రంగానికి ఎనలేని సేవలు చేశారని, వారు చేసిన సేవలకు గుర్తింపుగా ప్రతిష్టాత్మక నోబెల్ బహుమతిని ప్రదానం చేయడం జరిగిందని, భారతరత్నను పొందిన గొప్ప శాస్త్రవేత్త అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ టెక్నో,భగత్ నగర్ అల్ఫోర్స్ ఇటెక్నో, మంకమ్మతోటలోనీ అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్ లో, వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్, అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ లో స్కూల్స్ లో నిర్వహించినటువంటి సైన్స్ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు..విద్యార్థులు ప్రతిభను పెంపొందించుకొని నూతన విషయాలను కనుగొనాలని తెలిపారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా వైజ్ఞానిక శాస్త్రంలోని విషయాలను సమగ్రంగా, విశ్లేషణాత్మకంగా తెలుసుకొని నూతన ఒరవడిని సృష్టించాలని చెప్పారు. ప్రత్యేకంగా రామన్ రూపొందించినటువంటి రామన్ ఎఫెక్ట్ నేడు ప్రాచుర్యంలోకి పొందడానికి కారణం వారి యొక్క కఠోర శ్రమ,ధృఢ సంకల్పమని గుర్తు చేశారు. యువత,విద్యార్థులు వారిని స్ఫూర్తిగా తీసుకొని వారు చూపెట్టినటువంటి మార్గాన్ని అనుసరించి నూతన ఆవిష్కరణలకు బీజం వేయాలని సూచించారు. నేడు భారతదేశం సైన్స్ రంగంలో ఎనలేని అభివృద్ధి సాధిస్తుందన్నారు. శాస్త్రవేత్తలు అహర్నిశలు కృషి చేస్తూ భారతదేశాన్ని అగ్రగామిగా నిలుపుతున్నారని హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులు, శాస్త్రవేత్తల మార్గదర్శకాలను పాటిస్తూ సైన్స్ అభివృద్ధికి చేయుతనివ్వాలని సూచించారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు నమూనాలు ఆలోచింపచేసాయి. ప్రధానంగా సౌరశక్తి, ఆహారపు గొలుసు, కృత్రిమ మేధస్సు, రోబో టెక్నాలజీ, సేంద్రియ ఎరువులతో కూరగాయల పండించడం, కూరగాయలు వల్ల ఫలాలు, పరిశుభ్రత ప్రాముఖ్యత, మ్యాక్స్ ట్రీ, గణితంతో గమ్మత్తు, పదాలతో కేలి,తదితర అంశాల గురించి ప్రదర్శనలు ఇవ్వడం జరిగింది..విద్యార్థుల్లో సైన్స్ శాస్త్రం పట్ల ఆసక్తి పెంపొందించడమే కాకుండా పట్టు సాధించే విధంగా కృషి చేస్తున్న సైన్స్ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్స్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులకు సన్మానం

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలంపాటు విశేష సేవలందించిన నలుగురు పోలీసు అధికారుల పదవీ విరమణ కార్యక్రమం కమిషనరేట్ లో ఘనంగా నిర్వహించారు. శనివారం కరీంనగర్ కమీషనరేట్ కార్యాలయంలో పదవీ విరమణ పొందిన అడిషనల్ డీసీపీ ఏఆర్ భీంరావు, ట్రాఫిక్ ఎస్సై ఇషాక్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై విజేందర్ రావు , త్రీ టౌన్ పోలీసు స్టేషన్ ఏఎస్సై మోయిద్ అలీ లను సీపీ గౌస్ ఆలం సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీ మాట్లాడుతూ, అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా, నిబద్ధతతో పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు. అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని, ఆ సహకారం వల్లే వారు సమర్థవంతంగా పనిచేయగలిగారని గుర్తు చేశారు. పదవీ విరమణ తర్వాత అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. సీపీ స్వయంగా పదవీ విరమణ పొందిన నలుగురికి పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లు వెంకటరమణ , రిజర్వు ఇన్స్పెక్టర్ అడ్మిన్ రజినీకాంత్, కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడాలా సురేందర్ ఇతర అధికారులు, సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రాణాలు కాపాడేందుకే వైద్య వృత్తి

నల్ల రిబ్బన్ లతో వైద్యుల నిరసన

కరీంనగర్ హెల్త్,ప్రభాతవార్త:

ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ప్రాణాలు కాపాడేందుకు వైద్య వృత్తి అని, ప్రాణాలు తీసేందుకు కాదని ప్రజలు గుర్తెరగాలని తానా రాష్ట్ర అధ్యక్షుడు డా.అరుణ్ కటారి అన్నారు. హైదరాబాద్ లో సీనియర్ పీడియాట్రీషియన్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ కరీంనగర్ ఐఎంఏ హాల్‌లో శనివారం వైద్యులు నల్ల రిబ్బన్ లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఐఎంఏ జిల్లా అధ్యక్షురాలు డా.ఆకుల శైలజ మాట్లాడుతూ బండ్లగూడ సన్‌సిటీలోని క్రియాన్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఆరు నెలల శిశువు మృతి చెందగా, ఆసుపత్రి వైద్యుడిపై అమానుషంగా దాడిచేశారని తెలిపారు. లీగల్ సమస్యలు ఉంటే చట్టపరంగా పరిష్కరించుకోవాలన్నారు. జిల్లా కార్యదర్శి డా.ఎనమల నరేష్ మాట్లాడుతూ ఆసుపత్రుల వైద్యులపై దాడులు చేయడంతో కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకోలేని పేద, మధ్యతరగతి వర్గాలకు నష్టం జరుగుతుందన్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ గౌష్ ఆలంకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ జిల్లా కోశాధికారి డా.నీలిమ కాసం, డా.విజయేంద్ర

రెడ్డి, డా.బి.ఎన్.రావు,డా.సురేష్ కుమార్,కౌన్సిల్ సభ్యులు డా.రాజ్ కుమార్,ఎస్ఒజీఎస్ఐ కార్యదర్శి డా.శ్రావంతి, కోశాధికారి డా.స్వప్న.కె, ఐఏపీ జిల్లా అధ్యక్షుడు డా.రామ్ మోహన్,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పారమిత ముస్కాన్

- అంబరాన్నంటిన సంబరాలు

కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:

నగరంలోని మంకమ్మతోట పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలలో శనివారం ముస్కాన్ పేరుతో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పారమిత విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు హాజరై జ్యోతిప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో నిజమైన ఆనందం చిన్నారుల చిరునవ్వుల్లోనే దాగి ఉందన్నారు. పిల్లల నవ్వులు వికసించే ఇల్లు, సమాజం ఎప్పుడూ ఆరోగ్యంగా ఉంటుందనీ, భయం లేని, ఒత్తిడి లేని బాల్యాన్ని అందించడం అందరి బాధ్యతన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తల్లిదండ్రులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చిన్నారుల

హృదయాల్లో మోసం,అసూయ, ద్వేషం లేని నిర్మలమైన చిరునవ్వులు వికసించాలన్న ఆలోచనతో వార్షికోత్సవాన్ని నిర్వహించామని తెలిపారు. అనంతం చిన్నారులు వారి ఆటపా టలతో ఆద్యంతం అలరించారు. ఈ వేడుకల్లో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సమన్వయకర్తలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

అచీవర్స్ పాఠశాలలో ఘనంగా ఆవిష్కార్ డే

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

కరీంనగర్ కోతిరాంపూర్ లోని అచీవర్స్ ఆక్టివ్ పాఠశాలలో నేషనల్ సైన్స్ డే ను పురస్కరించుకొని శనివారం పాఠశాలలో ఆవిష్కార్ డే సైన్స్ ఫెయిర్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సి.హెచ్ .పల్లవి సంయుక్తంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు ప్రదర్శించిన జీవవైవిధ్య పరిణామం, పర్యావరణ పరిరక్షణ, భారతదేశ భౌగోళిక పరిస్థితులు, రోబోట్ పనిచేసే విధానం, సోలార్ సిస్టం, అడవులు సంరక్షణ చంద్రయాన్, ఆర్యభట్ట రోదసిలోకి ఉపగ్రహాలను పంపించే విధానం, హ్యూమన్ ఫాలోయింగ్ కార్ యాక్సిడెంట్లను నిరోధించే పద్ధతి, ఎంతో ఆకట్టుకున్నాయి. గణిత శాస్త్రానికి సంబంధించి పజిల్స్, గణిత సిద్ధాంతాలు, త్రికోణమితి, సహజ సంఖ్యలు వాటి ఆవశ్యకత లాంటి అంశాలను ప్రయోగాత్మకంగా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేషనల్ సైన్స్ డే ను పురస్కరించుకొని ఆవిష్కార్ డే నిర్వహించడం జరిగిందని,సైన్స్ ఫెయిర్ ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ పల్లవి మాట్లాడుతూ విద్యార్థుల యొక్క ఆలోచనలను ప్రయోగాత్మకంగా వివరించడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కాకతీయ విద్యార్థుల

వైజ్ఞానిక ప్రదర్శన

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

కరీంనగర్ కట్టారంపూర్‌లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్ లో జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా శనివారం సైన్స్ ఫెయిర్, ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ దంపతులు గున్నాల క్రాంతి కుమార్ అర్చన లు సి.వి.రామన్ చిత్ర పటానికి పూలమాల వేసి ప్రారంభించారు. విద్యార్థులు రూపొందించిన వివిధ శాస్త్రీయ నమూనాలు, వినూత్న ప్రాజెక్టులు తల్లిదండ్రులు, సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శాస్త్ర విజ్ఞానాన్ని ప్రాయోగికంగా అర్థం చేసుకునే విధంగా విద్యార్థులు ప్రతిభను చాటుకున్నారు. ఫుడ్ ఫెస్టివల్‌లో విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల ఆరోగ్యకరమైన వంటకాలు అందరి ప్రశంసలు పొందాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ క్రాంతి కుమార్ మాట్లాడుతూవిద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, బృందపనితనం పెరుగుతుందన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

అంగరంగ వైభవంగా.. శ్రీ లక్ష్మినరసింహా స్వామి కళ్యాణం..

ఓం నమో నారసింహాయా.. గోవిందా.. గోవిందా..

జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త: కలియుగ ప్రత్యేక్ష దైవంగా నవ నర్సింహా క్షేత్రాలలో విరాజిల్లుతున్న శ్రీ లక్ష్మినారసింహా స్వామి కళ్యాణ మహోత్సవం శనివారం అంరగంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలంలోని చిన్నకోమిటిపల్లి గ్రామంలో స్వయంబుగా వెలిసిన శ్రీ లక్ష్మినారసింహా స్వామి ఆలయాన్ని కొద్ది సంవత్సరాల క్రితమే గ్రామస్తులు మహోన్నతంగా గుట్టపైన ఆలయాన్ని నిర్మించారు. నాటి నుండి నేటి వరకు ప్రతియేట లక్ష్మినర్సింహా స్వామి కళ్యాణ మహోత్సవం వేద పండితులు తెల్లవార్జుల ప్రదీప్ శర్మ పురోహితుల బృందం వేదమంత్రోశ్చరణల మధ్య ఆకాశమంత పందిళ్లు వేసి, భూదేవంత పీటలపైన శ్రీ లక్ష్మినారసింహా స్వామి కళ్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. అంతకుముందే గ్రామంలోని హనుమాన్ దేవాలయం వద్ద ఎదురుకోళ్ల కార్యక్రమాన్ని మేళాతాళాలు, డప్పుచప్పుల మధ్య గ్రామంలోని పురవీదుల గుండా ఓం నమో నారసింహాయ:.. గోవిందా.. గోవిందా.. అంటూ స్వామి వారిని ఊరేగింపుగా కళ్యాణ మండపానికి తీసుకువచ్చారు. అనంతరం వేద పండితులు రెండు గంటల పాటు లక్ష్మి నారసింహా స్వామి వేద మంత్రములు పటిస్తూ కళ్యాణ తంతు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ కమిటీ చైర్మన్ మొగిలి, సర్పంచ్ రాజ్‌కుమార్‌తో పాటు ప్రతియేట లక్ష్మినర్సింహాస్వామి కళ్యాణ

మహోత్సవాన్ని అనావాయితీగా ప్రతియేట నిర్వహించే ఇదే గ్రామానికి చెందిన జమ్మికుంట మండల పరిషత్ మాజీ వైస్ చైర్మన్ చొక్క రంజీత్ కుమార్ దంపతులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి కళ్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులకు మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పెద్దలు ముడేడ్ల కుమారస్వామి, రాజమల్లు సీడ్స్ కంపెనీ యాజమాన్యం ఆలయ అభివృద్ధి కోసం 5లక్షల రూపాయల చెక్కును ఆలయానికి విరాళంగా అందజేసారు. జమ్మికుంట, ఇల్లందకుంట ప్రాంతంలో ప్రతియేట జరిగే ఈ లక్ష్మి నర్సింహాస్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

వైద్యులపై దాడి.. అప్రజాస్వామికం..

న్యాయవిచారణ జరిపి దోషులను శిక్షించాలి..

ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ తిరుపతి

జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త: సమాజంలో వైద్యవృత్తిపై అపారమైన గౌరవం, నమ్మకం ఉన్న ఈ రోజుల్లో కొంతమంది ఉన్మాదులుగా మారి చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని అకారణంగా వైద్యులపై దాడి చేయడం అప్రజస్వామికమని రాష్ట్ర రాజదాని హైద్రాబాద్ నగరంలో రెండు ఆసుపత్రులలో రోగుల మృతికి వైద్యులే కారణమంటూ మృతుని బంధువులు ఆసుపత్రి సిబ్బందిపై దాడిచేసి, ఆసుపత్రిలోని సామాగ్రిని ధ్వంసం చేయడాన్ని శనివారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్, జమ్మికుంట ఐఎంఏ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ తిరుపతి సహాచర డాక్టర్లు దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా డాక్టర్‌ల జరిగిన దాడిని ఖండిస్తూ జమ్మికుంట గాంధీచౌక్ వద్ద డాక్టర్‌ల బృందం నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ తిరుపతి, సీనియర్ డాక్టర్ ముక్క రాజేశ్వరయ్యలు మాట్లాడుతూ వైద్యవృత్తిలో ప్రతి డాక్టర్‌కు 24గంటలు సేవచేయాలనే తపన ఉంటుందని, పగలు, రాత్రి అనే తేడా ఉండదని, ప్రజల ప్రాణాలను కాపాడేందుకు వైద్యవృత్తిలో ప్రతి డాక్టర్ తన శక్తివంచన లేకుండా రోగి ప్రాణాలు కాపాడడానికి కృషి చేస్తాడని, అయినప్పటికి దురదృష్టవశాత్తు రోగి మృతి చెందినప్పుడు దానిని కారణం వైద్యునిపై నెట్టడం చట్టవిరుద్ధమన్నారు. వైద్యానికి ముందు ఆసుపత్రికి వచ్చిన రోగికి ఆసుపత్రిలో వైద్యబృందం ఇచ్చిన చికిత్స విధానాన్ని న్యాయపరంగా మృతుని బంధువులు పరిశీలించుకోవాలే తప్ప.. ఉన్మాదులుగా మారి వైద్యులపై దాడి చేయడం లక్షల విలువైన సామాగ్రిని ధ్వసం చేయడం సంస్కారం కాదన్నారు. హైద్రాబాద్‌లో జరిగిన సంఘటనపై రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారులు సమగ్ర న్యాయవిచారణ జరిపి బాధ్యులపై కేసు నమోదు చేయాలని డాక్టర్ తిరుపతి, ముక్క రాజేశ్వరయ్యలు డిమాండ్ చేసారు. వైద్యవృత్తిని కొనసాగిస్తున్న డాక్టర్‌లను కాపాడవల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అరగంటపాటు చేపట్టిన ఈ కార్యక్రంలో వైద్యులు డాక్టర్ ముక్క శరత్, డాక్టర్ ముక్క ప్రణీత, డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్‌రెడి, డాక్టర్ సుధాకర్, డాక్టర్ రాణి, డాక్టర్ పచ్చిక శ్రీకాంత్‌రెడ్డి, డాక్టర్ దేవేందర్ రెడ్డి, డాక్టర్ కిషోర్, డాక్టర్ ఉడ్గుల సురేష్, డాక్టర్ ఆకుల శ్రీనివాస్, డాక్టర్ సురేష్‌లతో పాటు పలువురు వైద్యులు పాల్గొన్నారు.

పలు విద్యాసంస్థల్లో ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

శాస్త్రవేత్త సర్ సివి రామన్ జయంతిని పురస్కరించుకొని శనివారం హుజురాబాద్ ప్రాంతంలోని పలు ప్రైవేటు, ప్రభుత్వ విద్యాసంస్థల్లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. హుజురా బాద్ పట్టణంలోని న్యూ శాతవాహన హైస్కూల్ లో శనివారం సైన్స్ డే ని పురస్క రించుకొని సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు తయారు చేసిన పలు సైన్స్ కు సంబంధించిన అంశాలను ప్రదర్శనకు పెట్టారు. సింగాపూర్

లోని విఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ తాళ్లపల్లి అజయ్ కుమార్ సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి సివి రామన్ చేసిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో వకులాభరణం వెంకటేశ్వర్లు, పరాంకుశం కిరణ్ కుమార్, షాహిన్ రిజ్వాన, రాజయ్య, శిరీష, సరిత, అరుణ, వెన్నెల, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల శిక్షణ

కమలాపూర్: ప్రభాతవార్త. కమలాపూర్ మండలంలో గత ఐదు రోజులుగా కొనసాగుతున్న వార్డు సభ్యుల మొదటి విడత శిక్షణ కార్యక్రమం ముగిసింది. కమలాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక మరియు శనిగరం గ్రామంలో రైతు వేదిక యందు గత ఐదు రోజులుగా కొనసాగుతున్న గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల మొదటి విడత శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఎంపీఓ చేతన్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధి, పారదర్శక పరిపాలన, పంచాయతీ రాజ్ వ్యవస్థలో వార్డు సభ్యుల పాత్రపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసిందని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించడం, నిధుల వినియోగం, ప్రజా సమస్యల పరిష్కారం, పారిశుధ్య చర్యలు, సంక్షేమ పథకాల అమలు అంశాలపై సభ్యులకు వివరించినట్లు పేర్కొన్నారు. ప్రజలతో సమన్వయం పెంపొందించుకుని పారదర్శకంగా పని చేయాలని సభ్యులకు సూచించారు. అనంతరం వార్డు సభ్యులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్లు వెంకటేష్, రాజ్ కుమార్, శరత్, శ్రీనివాస్, వివిధ గ్రామ కార్యదర్శిలు శ్రీనివాస్, చైతన్య, సృజన, రూన్సీ, కన్నూరి రాజు, కుమారస్వామి, ప్రవీణ్ కుమార్, వినీల్ రెడ్డి, ఆపరేటర్ శివ, 11 గ్రామాల వార్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం వార్డు సభ్యులకు గ్రామాభివృద్ధిలో తమ పాత్రను అర్థం చేసుకోవడానికి, ప్రజా సమస్యల పరిష్కారంలో తమ బాధ్యతలను తెలుసుకోవడానికి సహాయపడిందని భావిస్తున్నారు.

హుజూరాబాద్ వార్త

రైతుబంధు నిధులను త్వరితగతిన విడుదల చేయాలి

-- ఎడవెల్లి కొండాల్ రెడ్డి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త: రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోని త్వరితగతిన రైతుబంధు నిధులను విడుదల చేయాలని బిఆర్ఎస్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడవెల్లి కొండాల్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన హుజురాబాద్ లో మాట్లాడుతూ... రాష్ట్రంలోని రైతులకు ప్రభుత్వం వెంటనే రైతుబంధు నిధులు విడుదల చేసి ఖాతాలో జమ చేయాలని అన్నారు. మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే రైతుల ఖాతాల్లో రైతుబంధు నిధులు జమ చేస్తామని ప్రకటించిన సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటి వరకూ ఆ ఊసే ఎత్తడం లేదని అన్నారు. ఎన్నికల కోడ్ ముగిసి 25 రోజులు దాటుతున్నా... క్యాబినెట్ సమావేశంలోనూ ఆ ప్రస్తావన లేదని తెలిపారు. రైతుల కన్నీళ్లతో పునాదులు నిర్మించుకున్న ఏ ప్రభుత్వమూ మనుగడ సాగించినట్లు చరిత్రలో లేదన్నారు. ఓట్ల కోసం అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన సిఎం రేవంత్ రెడ్డి ప్రాధాన్యతలు ఇప్పుడు పూర్తిగా మారిపోయాయన్నారు. ఎన్నికల ముందు ఎకరానికి రూ. 15,000 రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చి... ఇప్పటికే రెండు సీజన్ల రైతుబంధుకు ఎగనామం పెట్టారని అన్నారు. రైతులకు సకాలంలో రైతుబంధు ఇవ్వడానికి నిధులు లేవంటున్న రేవంత్ రెడ్డికి, మూసీ సుందరీకరణకు, ఫోర్త్ సిటీ పేరుతో భూసేకరణకు రూపాయలు వేల కోట్లు ఎక్కడి నుంచి వస్తున్నాయి అని ప్రశ్నించారు. ఇకనైనా రైతుబంధు నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ సంగెం ఐలయ్య, నాయకులు దయాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

శాస్త్రీయ పరిశోధనలు ప్రగతికి మూలం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

శాస్త్రీయ పరిశోధనలు ప్రగతికి మూలమని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కందుకూరి శంకర్ అన్నారు. శనివారం హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా 6వ జాతీయ ఇన్నోవేషన్ ఇన్ ఇంజనీరింగ్, టెక్నాలజీ కాన్ఫరెన్స్ జరిగింది. ఈ కాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడుతూ... భౌతిక శాస్త్రము ఇంజనీరింగ్ విద్యకు పునాది వంటిదన్నారు. సర్ సివి రామన్ " రామన్ ఎఫెక్ట్ " ను కనుగొన్నారని అన్నారు. రామన్ కనుగొన్న విషయాలకు ప్రయోగపూర్వకమైన నిరూపణలు ఉన్నాయని, వీటి ఫలితాలు సమాజానికి ఎంతో ఉపయోగపడ్డాయని అన్నారు. కళాశాల రిజిస్ట్రార్ డాక్టర్ రాజేశ్వర రావు మాట్లాడుతూ... విద్యార్థులు తమ ఆలోచనలను ప్రాజెక్టు రూపంలో చేయాలని అన్నారు. విద్యార్థులకు ఏమైనా సహాయ, సహకారాలు కావలసి వస్తే అధ్యాపకుల సేవలను తీసుకోవాలని అన్నారు. విద్యార్థి తమ ఆలోచనలను ఇతరులకు చెప్పటంలో ఎటువంటి సంకోచం ఉండరాదన్నారు. కళాశాల డీన్ అకాడమిక్స్ డాక్టర్ జి. మల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు తాము నేర్చుకున్న విషయాలను ఆధారముగా చేసుకొని సమాజానికి ఉపయోగపడే పరికరాలు తయారు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్, డాక్టర్ యోగేష్, కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్. రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

పాఠశాల లో పిల్లలు సైన్స్ పట్ల అభిరుచిని పెంచుకొని, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని మండలం లోనే గంగారం గ్రామపంచాయతీ పరిధి ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య అన్నారు. శనివారం ఆయన ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో సైన్స్ మేళా నిర్వహించారు. పిల్లలు తయారుచేసిన సైన్స్ పరికరాలు, ప్రయోగ అంశాలను ప్రదర్శించారు. ఈ సైన్స్ మేళాలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన బాలబాలికలకు ప్రధానోపాధ్యాయుడు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర పరిజ్ఞానం మనిషిని ఉన్నతునిగా చేస్తుందని, సమాజంలో రోజురోజుకు మూఢనమ్మకాలు పెరిగిపోతున్నాయని, వాటి వల్ల కలిగే దుష్పరిణామాలను వివరిస్తూ, ప్రతి ఒక్కరూ సామాజిక మార్పు తీసుకురావాలని ఆయన కోరారు. పిల్లలు క్రమశిక్షణ,

సత్ప్రవర్తన, సామాజిక స్పృహతో పాటు శాస్త్రీయ వైఖరి కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో, పాఠశాల సిబ్బంది అమృత సురేష్ కుమార్, మంద శ్రీవాణి, ఎడ్ల స్రవంతి, గోపిశెట్టి సుప్రియ, విద్యార్థినీ, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అడ్హక్ కమిటీ పునర్వ్యవస్థీకరణ కన్వీనర్‌గా నిట్టూరి జీవన్ బాబు

గోదావరిఖని,ప్రభాత వార్త:

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) రాష్ట్ర కమిటీ పెద్దపల్లి జిల్లా అడ్హక్ కమిటీని పునర్వ్యవస్థీకరించింది. జిల్లా కన్వీనర్‌గా సీనియర్ జర్నలిస్టు నిట్టూరి జీవన్ బాబును నియమించగా, కోకన్వీనర్లుగా పుల్లూరి నర్సింగరావు, తాటిపల్లి రజిత, తుడి నాగరాజులను నియమించినట్లు రాష్ట్ర నాయకత్వం వెల్లడించింది.జిల్లాలో సంఘటిత శక్తిని పెంపొందించడం, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం, సభ్యత్వ విస్తరణపై దృష్టి సారించడం లక్ష్యంగా ఈ నియామకాలు

చేపట్టినట్లు తెలిపారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, ఐక్యత బలోపేతానికి జిల్లా కమిటీ సమిష్టిగా పనిచేయాలని రాష్ట్ర కమిటీ సూచించింది.బాధ్యతలు స్వీకరించిన కన్వీనర్ నిట్టూరి జీవన్ బాబు రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో టిడబ్ల్యూజెఎఫ్‌ను మరింత క్రియాశీలకంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి సీఎం కప్‌లో పెద్దపల్లి క్రీడాకారుల జోరు

-కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రశంసలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

సీఎం కప్ 2026 రాష్ట్రస్థాయి క్రీడల పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా క్రీడాకారులను కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పతకాలు సాధించిన విద్యార్థులను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి పోటీల్లో పెద్దపల్లి జిల్లాకు చెందిన 22 మంది విద్యార్థులు పతకాలు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. జిల్లా నుంచి వెళ్లిన క్రీడాకారులు మొత్తం 4 బంగారు పతకాలు, 8 వెండి పతకాలు, మరియు 10 కంచు పతకాలను గెలుచుకున్నారని కలెక్టర్ వివరించారు. భవిష్యత్తులో వీరు మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్, పేట ప్రతినిధులు సురేందర్, శోభరాణి, ఆర్చరీ సెక్రటరీ శ్రీనివాస్, వివిధ క్రీడల కోచ్‌లు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం మీద రైతులకు అవగాహన

మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష

జూలపల్లి,ప్రభాతవార్త:

సేంద్రియ పద్ధతిలో సాగు చేయడంతో భూమిలో పోషకాలు సమృద్ధిగా వృద్ధి చెందుతాయనీ దీంతో నాణ్యమైన దిగుబడి పొందే అవకాశం ఉంటుందని జూలపల్లి మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష తెలిపారు. మండలంలోని చీమలపేట గ్రామంలో శనివారం ప్రకృతి వ్యవసాయం మీద రైతులకు అవగాహన కల్పించారు.దేశీ పశువుల జీవామృతం, బీజామృతం వంటి పద్ధతులతో సాగు చేస్తే నెలసారం పెంచుకోవచ్చని రైతులకు సాగు ఖర్చులు తగ్గి లాభదాయకమైన దిగుబడి పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కిరణ్మయి,రైతులు పాల్గొన్నారు.

పౌర హక్కుల దినోత్సవం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

పౌర హక్కుల దినోత్సవ సందర్భంగా మండలంలోని గంగారం గ్రామంలో శనివారం సర్పంచ్ రేకుల జ్యోతి ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవసభ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మాట్లాడుతు గ్రామంలో కుల మతాలకు హాతీతంగా ఉండాలని రెండు గ్లాసుల పద్ధతి విడనాడాలని అందరం సోదర భావంతో మెలగాలని ఆమె తెలిపారు అంటరానితనం అసమానతలు లేకుండా మానవులంతా ఒక్కటే అనే విధంగా ముందుకు వెళ్లాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మేడి అశోక్ గౌడ్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి షాబుద్దీన్, గ్రామ రెవెన్యూ అధికారి ఎండీ అన్వర్,హెల్త్ సూపర్ వైజర్ భాగ్యలక్ష్మి వార్డు సభ్యులు మిర్యాల మల్లేష్, చిక్కుల వంశీ ఆశా వర్కర్లు సుమ, శైలజ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గాయత్రి విద్యానికేతన్ హైస్కూల్‌లో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్ హైస్కూల్‌లో శనివారం జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని సైన్స్ ఫేర్‌ను ఘనంగా నిర్వహించారు. సర్ సి.వి. రామన్ చిత్రపటానికి గాయత్రి ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ అల్లంకి శ్రీనివాస్, కరెస్పాండెంట్ రజని దేవి, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ పూలమాలలు వేసి ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆర్గానిక్ ఫార్మింగ్, రైన్ వాటర్ హార్వెస్టింగ్, ఉప్పునీటితో బల్బ్ వెలిగించడం, వాటర్ ఓవర్ ఫ్లో అలారం, సెల్ టవర్ పనితీరు, రివర్ ఫ్లడ్ డిటెక్టర్ వంటి సామాజిక ప్రయోజనం కలిగే వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, పరిశోధనాత్మక దృక్పథాన్ని వెలికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని యాజమాన్యం పేర్కొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల సైన్స్ టీచర్లు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దపల్లి వార్త

ప్రజల ఆరోగ్యమే లక్ష్యం..

కాలువల శుభ్రతకు ప్రత్యేక చర్యలు

9వ వార్డు కౌన్సిలర్ తొర్రికొండ ప్రభాకర్

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

పట్టణ పరిధిలోని తొమ్మిదవ వార్డులో ఉన్న మురికి కాలువలను స్వయంగా పరిశీలించిన కౌన్సిలర్ తొర్రికొండ ప్రభాకర్ మున్సిపల్ కార్మికులతో కలిసి కాలువల్లో పేరుకుపోయిన చెత్తచెదారాన్ని తొలగించి శుభ్రం చేయించారు. వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో మురుగు నీరు నిలిచిపోకుండా, దోమల బెడద, ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. కాలువల శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పనులు చేపట్టాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ ప్రభాకర్ మాట్లాడుతూ, "ప్రజల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యం అని ప్రతి వార్డులో పరిశుభ్రత కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తానని,సమస్యలు ఉన్న ప్రాంతాల్లో తక్షణమే చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతోనే విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం

సర్పంచ్ గద్దల రాజశేఖర్

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

విజ్ఞాన శాస్త్రవేత్త సర్ సి.వి. రామన్ ఆవిష్కరణను పురస్కరించుకుని ట్రినిటీ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాసులపల్లి సర్పంచ్ గద్దల రాజశేఖర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనల్లో పాల్గొనడం ద్వారా వారిలో దాగి ఉన్న సృజనాత్మకత మరియు పరిశోధనాత్మక నైపుణ్యాలు వెలుగులోకి వస్తాయని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుని దేశాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాసులపల్లి ఉపసర్పంచ్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లాలో ప్రశాంతంగా ఇంటం రెండో సంవత్సరం ఆంగ్ల పరీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలో శనివారం నిర్వహించిన ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం ఆంగ్ల భాష (ఇంగ్లీష్) పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 4,748 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, వారిలో 4,668 మంది హాజరయ్యారని వివరించారు. కేవలం 80 మంది విద్యార్థులు మాత్రమే గైర్హాజరు అయ్యారని, ఈ రోజు పరీక్షలో మొత్తం 98 శాతం హాజరు నమోదైందని ఆమె పేర్కొన్నారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పరీక్షలు అత్యంత పారదర్శకంగా, ప్రశాంతమైన వాతావరణంలో జరిగాయని జిల్లా అధికారి కల్పన వెల్లడించారు.

పట్టణ అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేద్దాం

మున్సిపల్ చైర్ పర్సన్

వడ్లూరి సరిత శ్రీనివాస్

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చిందించేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ అన్నారు ఈ మేరకు పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ తోడేటి మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పురపాలక సంఘం సభ్యుల సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కోరారు ఈ సందర్భంగా ప్రజారోగ్యము అమృత టు పనుల పురోగతి పారిశుద్ధ్య పనులు మంచినీటి సరఫరా తదితర అంశాలపై సమీక్షి ంచారు సంబంధిత అధికారులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు చొప్పదండి పట్టణంలోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలోని టే టేలల యజమానులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించాలని చెల్లించకుంటే తదుపరి చర్యలు చేపట్టాలని తీర్మానం చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ పెనుమండ్ల మానస గంగయ్య గౌడ్ పురపాలక సంఘం సభ్యులు కొట్టే సునీత అశోక్ చిల్ల అర్చన శ్రావణ్ కుమార్ కణమల్ల రాజశేఖర్ వడ్లూరి అనూష శ్యాం కుమార్ ఒలుగొత్తుల సురేష్ గుర్రం సుమలత గంగారెడ్డి రాజన్నల రాజు గుర్రం రాజేందర్రెడ్డి గుర్రం సుజిత్ రెడ్డి పిట్టల వెంకటేష్ ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్ జిట్ట మంగ కుమార్ మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ పురపాలక సంఘం సిబ్బంది పాల్గొన్నారు

విద్యార్థులు ఆధునిక శాస్త్ర సాంకేతిక రంగాలలో రాణించాలి

మల్యాల /ప్రభాత వార్త

విద్యార్థులు నేటి ఆధునిక ప్రపంచంలో శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందాలని, మ్యాక్స్ అకాడమీ చైర్మన్ ఎం, మహేష్ కుమార్ అన్నారు, శనివారం మల్యాల లోని బాలికల బాలుర హైస్కూల్లో సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా విద్యార్థులు తమ పరిజ్ఞానంతో రూపొందించిన ప్రదర్శనలను వారు అభినందిస్తూ బహుమతులను అందజేశారు, కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జయ, వ్యక్తిత్వ వికాసాన్ని పనులు డాక్టర్ విజయ రఘురామరాజు, ఏఐ నిపుణులు శిక్షకులు గజ్జల అశోక్ తోపాటు పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు

విద్యార్థులు ప్రాథమిక దశలోనే సైన్సు పై పట్టు సాధించాలి

మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్

చొప్పదండి ప్రభాతవార్త,

విద్యార్థులు ప్రాథమిక దశలోనే సైన్స్ పై పట్టు సాధించాలని పురపాలక సంఘం చైర్ పర్సన్ వడ్లూరి సరితా శ్రీనివాస్ వైస్ చైర్పర్సన్ పెరుమాండ్ల మానస గంగా గౌడ్ అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని అడాస్ట్రా పాఠశాలలో నిర్వహించిన సైన్స్ డే లో విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రదర్శనలు వారు తిలకించి విద్యార్థులతో మాట్లాడారు విద్యార్థులకు ప్రాథమిక దశ చాలా కీలకమైనది అని అన్నారు ఏకాగ్రతతో విద్యను అధ్యయనం చేస్తే సమాజంలో గుర్తింపు లభిస్తుందని అన్నారు అడాస్ట్రా విద్య సంస్థల అధినేత చైర్మన్ డాక్టర్ ముద్దం నరేందర్ గౌడ్ వారిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

విద్యుత్ కార్మికుల హక్కులను కాపాడాలి

మల్యాల/ ప్రభాతవార్త

తెలంగాణ విద్యుత్ శాఖ పరిధిలో పనిచేస్తున్న అన్మాండ్ కార్మికులను సంస్థలో విలీనం చేయాలని, కార్మికుల హక్కులను కాపాడాలని విద్యుత్ ఉద్యోగుల యూనియన్ కంపెనీ (ఏ ఐ టి యు సి విభాగం) అధ్యక్షులు గాండ్ల ఆంజనేయులు, కార్యదర్శి వెంకటరాజ్ లు డిమాండ్ చేశారు, ఈ మేరకు మార్చి 2 న అన్ని విద్యుత్ సర్కిల్ కార్యాల యం నిరసన కార్యక్రమాలను చేపడుతున్నట్లు, ఈ సందర్భంగా విద్యుత్ సూపరిండెంట్ ఇంజనీర్లకు వినతి పత్రాలు అందజేయాలని నిర్ణయించినట్లు ఇట్టి కార్యక్రమాలను విజయవంతం చేయాలనీ వారు పిలుపునిచ్చారు

తల్లి జ్ఞాపకార్థం మెడల్స్ ను అందజేసిన ఆరేల్లి పద్మ

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ఆరెల్లి పద్మ తన తల్లి ఆరెల్లి లక్షి మ్మ జ్ఞాపకార్థం విద్యార్థులకు మెమొంటోలను పలు బహుమతులను అందజేశారు ఈ మేరకు రాయికల్ మండల పరిధిలోని సైదాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరెల్లి పద్మ ఫిజికల్ సైన్స్ టీచర్గా విధులను నిర్వర్తిస్తుంది సైన్స్ డే సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు పలు బహుమతులను అందజేశారు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఆన్లైన్ సైన్స్ కోర్సు కాన్ అకాడమీలో రాణించిన 22 మంది విద్యార్థులు సైన్స్ ఫెయిర్ లో గెలుపొందిన విద్యార్థులకు తల్లి ఆరేల్లి లక్షి మ్మ జ్ఞాపకార్థం మెమొంటోలను మెడల్స్ లను బహుకరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత రాణి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొంగోని రమేష్ ఉపాధ్యాయులు నర్సింగం శివకుమార్ దేవేందర్ మంగ సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా విద్యార్థులకు పథకాలను అందజేసిన ఆరేల్లి పద్మను పలువురు ప్రత్యేకంగా అభినందించారు

పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎసీపీ విజయ్ కుమార్ ట్రైనీ ఎస్ఐ సోహం

గంగాధర,ప్రభాత వార్త :

కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్ ,ట్రైనీ ఐపీఎస్ అధికారి శ్రీ సోహం అధికారిక ఇన్స్పెక్షన్ కార్య క్రమంలో భాగంగా గంగాధర పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను సమగ్రంగా పరిశీలించి పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, మాల్ఖానా నిర్వహణ, సిబ్బంది విధుల నిర్వహణ అంశాలపై సమీక్ష నిర్వహించారు. స్టేషన్‌లో అమలులో ఉన్న 5'ళీ విధానం అమలు తీరును పరిశీలించి, విధానం మరింత సమర్థవంతంగా అమలుచేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.అదేవిధంగా స్టేషన్ పరిధిలో సీజ్ చేయబడిన వాహనాలను తనిఖీ చేసి, వాటి సంరక్షణ, రికార్డు నిర్వహణ కోర్టు కేసులకు సంబంధించిన విధానపరమైన అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. 2023, 2024 మరియు 2025 సంవత్సరాలకు సంబంధించిన నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసులు, డిస్పోజల్ శాతం, దర్యాప్తు పురోగతి వంటి అంశాలపై సమగ్ర సమీక్ష చేపట్టారు. పెండింగ్ కేసులను వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలకు వేగవంతమైన, పారదర్శక నాణ్యమైన సేవలు అందించేందుకు పోలీస్ సిబ్బంది కృషి చేయాలని, శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ ఇన్స్పెక్షన్ కార్యక్రమంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్ ఐ వంశీకృష్ణ, గన్నేరువరం ఎస్ ఐ నరేందర్ రెడ్డి మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చొప్పదండి వార్త

కొండగట్టు అంజన్న ఆలయ ఈవో శ్రీకాంత్ రావు బదిలీ

మల్యాల /ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ఈవో టి, శ్రీకాంత్ రావు బదిలీ అయ్యారు, ఈ మేరకు శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రిన్సిపల్ సెక్రెటరీ ద్వారా ఉత్తర్వులు వెలుబడ్డాయి, అయితే, కొండగట్టు ఆలయ శ్రీకాంత్ రావు ను మహబూబ్ నగర్ జిల్లా మన్యంకొండ శ్రీ లక్షీ మ్మ వెంకటేశ్వర స్వామి ఆలయానికి బదిలీ చేశారు,కాగా, హైదరాబాద్ పెద్దమ్మ ఆలయం ఈవో జి ,శ్రీనివాసరాజును కొండగట్టు ఆలయ ఈవోగా బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి, ఇదిలా ఉండగా, గత కొంతకాలంగా కొండగట్టు ఆలయ ఈవో శ్రీకాంత్ రావు, ఆలయ అర్చకుల మధ్య వార్ కొనసాగి, ఆలయం ముందు అర్చకులు ధర్నాకు పూనుకున్నారు, ఈవో వైఖరి పై దుమారం చెలరేగగా, ఆయన బదిలీ అవుతారని కొన్నాళ్లుగా ఊహాగానాలకుప్రభుత్వం తెరవేసింది, అనుకున్నట్లే ఆయనను బదిలీ చేస్తూ ప్రభుత్వం (రెవిన్యూ ఎండోమెంట్) రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ నుండి ఉత్తర్వులు జారీ కావడం చర్చనీయాంశంగా మారింది,

అంగరంగ వైభవంగా శ్రీనివాసుల కళ్యాణం

మల్యాల/ ప్రభాత వార్త

మర్యాల మండలంలోని లంబాడి పల్లి లో శ్రీ పద్మావతి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా శనివారం శ్రీనివాసుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఈ సందర్భంగా శ్రీ స్వామి వారల ఉత్సవ విగ్రహాలకు పట్టు వస్త్రాలతో అలంకరించి, ప్రత్యేకించి ఏర్పాటుచేసిన పల్లకిలో శోభయాత్ర నిర్వహించిన అనంతరం, ఆల యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై శ్రీ స్వామివారాల కు అలయ అర్చకులు ఆధ్వర్యంలో వేద మంత్రాల మధ్య కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా నిత్య పూజలు ఆరాధన, విష్ణు సహస్ర పారాయణం, పూర్ణాహుతి, బలిహరణం కార్యక్రమాలను నిర్వహించారు,

నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక చేయుత

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని ఆరో వార్డు లోని గాంధీనారు చెందిన ఒక నిరుపేద యువతి వివాహానికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు ఆర్థిక చేయూతను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్. ఆరో వార్డుకు చెందిన జంగ సుప్రియ వివాహం నిశ్చయం కావడం తండ్రి మృతి చెందడంతో నిరుపేదగా ఉన్న కుటుంబానికి ఆర్థిక చేయూతను అందించి మానవతను చాటుకున్నారు ఈ సందర్భంగా పదివేల నగదును అందించారు ఈ కార్యక్రమంలో ఐదవ వార్డు కౌన్సిలర్ వడ్లూరి అనూష శ్యాంసుందర్ స్థానిక వార్డు యువకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ ను పలువురు అభినందించారు

శాస్త్రీయ ధృక్పథం విద్యార్థి జీవితంలో భాగం కావాలి

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త:

విద్యార్థులు చిన్నతనం నుంచే శాస్త్ర సాంకేతిక రంగాలపై మక్కువ పెంచుకొని, పరిశోధనా మనస్తత్వాన్ని అలవర్చుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా వేములవాడలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, వాణి విద్యాలయంలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వినూత్న నమూనాలను ఆయన ఆసక్తిగా పరిశీలించి, వారి ప్రతిభను ప్రశంసించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ ధృక్పథం విద్యార్థి జీవితంలో

భాగం కావాలని, ప్రశ్నించే స్వభావంతోనే కొత్త ఆవిష్కరణలు సాధ్యమవుతాయని అన్నారు. ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి కట్టుబడి ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు వస్తున్నాయని తెలిపారు. విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచడంతోపాటు, డీఎస్సీ ద్వారా టీచర్ల నియామకం చేపట్టి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో రూ.200కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నామని, గ్రామీణ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ శేఖర్, బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, కౌన్సిలర్ అన్నారం శ్రీనివాస్ తదితరులున్నారు.

నిరుపేదలకు వరంలా సీఎం సహాయనిధి

బాధితులకు చెక్కుల పంపిణీ

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సీఎం సహాయనిది ఒక వరంలా మారిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా అన్నారు. శనివారం కోనరావుపేట మండలంలోని నిజామాబాద్, శివంగలపల్లి,నాగారం గ్రామాల్లో బాధితుల ఇంటికి వెళ్లి చెక్కులనుఅందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీదైన వైద్యం చేయించుకోలేని పేదలకు సీఎం సహాయ నిధి ద్వారా నిధులు మంజూరు చేయడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితోనే నీ నిరుపేదలకు చెక్కులు అందడం జరిగిందన్నారు. నిజామాబాద్ గ్రామానికి చెందిన మహమ్మద్ అస్మా బేగం కు రూ.1.20 లక్షలు, శివంగాలపల్లి గ్రామానికి చెందిన మర్రిలత రూ. 1.75 లక్షలు,నాగారం గ్రామానికి చెందిన ఎక్కల్దేవి రమ్య కు రూ. 1.75 లక్షల చెక్కులను అందజేశారు. తమ వైద్యానికి నిధులు మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మండల కాంగ్రెస్ నాయకులకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.ఆయన వెంట కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపెల్లి ప్రభాకర్,సింగిల్ విండో మాజీ చైర్మన్ బండ నరసయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బుర్ర రవి, సర్పంచులు అంబటి చైతన్య, సింగం శ్రీహరి, అప్పాల నాగభూషణం,ఉప సర్పంచ్ లంబరాజు, పుట్ట లావణ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు మోతే రామ్ రెడ్డి, మ్యాకల స్వామి మాజీ సర్పంచులు శివంగల రాములు,సురేష్ వార్డు సభ్యులు ధర్మయ్య,శ్రీనివాస్, సూర ప్రశాంత్, నాయకులు అంబటి శేఖర్, భాస్కర్ రావు మోతే మైపాల్ రెడ్డి దుర్గయ్య,కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

మల్లారం గ్రామాన్ని మారుస్తున్న సర్పంచ్ అర్పితా వీరారెడ్డి

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

వేములవాడ రూరల్ మండలంలోని మల్లారం గ్రామం.. సర్పంచ్ సంగం అర్పితా వీరారెడ్డి నాయకత్వంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. ప్రజల ఆరోగ్యం, భద్రత మరియు యువత ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సర్పంచ్ ఆధ్వర్యంలో పలు వినూత్న అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నారు. ముఖ్యంగా గ్రామ పరిశుభ్రతకు పెద్దపీట వేస్తూ, గ్రామం మొత్తం అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేశారు. దీనివల్ల మురుగునీరు రోడ్లపై నిల్వ ఉండకుండా, దోమల బెడద తగ్గి గ్రామస్తులు అంటువ్యాధుల బారిన పడకుండా పటిష్ట చర్యలు తీసుకున్నారు. గ్రామ యువత శారీరక దృఢత్వం కోసం సర్పంచ్ ప్రత్యేక చొరవతో ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేయించారు. దీని ద్వారా యువత ఉచితంగా వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారు. అదేవిధంగా, పట్టణాలకు వెళ్లి చదువుకోలేని పేద విద్యార్థులు, నిరుద్యోగ యువత కోసం గ్రామంలోనే ప్రత్యేకంగా స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయడం విశేషం. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతోంది. "మా గ్రామం మా బాధ్యత" అనే నినాదంతో మల్లారాన్ని సురక్షితమైన, ఆరోగ్యకరమైన పల్లెగా మార్చడమే తమ ప్రధాన లక్ష్యమని సర్పంచ్ అర్పితా వీరారెడ్డి పేర్కొన్నారు. గ్రామస్థులందరి సహకారంతో మల్లారాన్ని మండలంలోనే అగ్రగామిగా నిలబెడతామని ఆమె స్పష్టం చేశారు.

రాజన్న ఆలయ ఏఈఓకు ఘన వీడ్కోలు

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో సహాయ కార్యనిర్వహణాధికారిగా (ఏఈఓ)గా సుదీర్ఘ సేవలు అందించిన బ్రహ్మన్నగారి శ్రీనివాస్ శనివారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా భీమేశ్వర సదన్‌లో కూరగాయల శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేదపండితులు శ్రీనివాస్‌కు స్వామివారి శేష వస్త్రం కప్పి, చిత్ర పటాన్ని అందజేసి, ఆశీర్వచనాలు అందించారు. టీఎన్జీవో స్పెషల్ యూనిట్ సభ్యులు, ఆలయ సిబ్బంది ఆయనను శాలువాతో సత్కరించి సేవలను కొనియాడారు. ఇదే క్రమంలో వేముల వాడలో విధులు నిర్వహిస్తూ గతంలో బదిలీపై యాదగిరి గుట్టకు పర్య వేక్షకులుగా వెళ్లి సేవలు అందించి ఉద్యోగ పొందిన కాంచనపల్లి నటరాజు సేవలను కూడా సభలో ప్రస్తావించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, వివిధ సంఘాల ప్రతినిధులున్నారు.

ఘనంగా ప్రపంచ టైలర్స్ దినోత్సవం

వేములవాడ, ప్రభాతవార్త:

ప్రపంచ టైలర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం వేములవాడలో లేడీస్ టైలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు కేక్ కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో లేడీస్ టైలర్ అసోసియేషన్ అధ్యక్షులు సింగర్ శ్రీను మాట్లాడుతూ 1845లో కుట్టు మిషన్ రూపొందించి ప్రపంచానికి అంకితమిచ్చిన విలియమ్స్ హౌ పుట్టిన రోజును పురస్కరించుకొని ఈ వేడుకలు జరుపుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వాసం భూమేశ్వర్, క్యాషియర్ పాషా, ప్రధాన కార్యదర్శి కోడం సురేష్, ఉపాధ్యక్షులు గుడిసెల ఆశ, ప్రచార కార్యదర్శి సతీష్, సభ్యులు గణేష్, భాగ్యశ్రీ, మానస తదితరులున్నారు.

వేములవాడ వార్త

క్విజ్ పోటీల్లో రాణించిన విద్యార్థులకు నగదు పారితోషకం

చందుర్తి ప్రభాతవార్త:

గత నాలుగు రోజుల క్రితం చందుర్తి స్కూల్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో ఉమ్మడి మండల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించగా బండపల్లి ప్రాథమిక పాఠశాలకు చెందిన అబాల సాత్విక్, కుమ్మరి నిత్య శ్రీ,,గసికంటి హర్షిని ప్రథమ స్థానంలో నిలువుగా విద్యార్థులను బండపల్లి మాజీ సర్పంచ్ న్యాత విజయ జార్జ్ అభినందిస్తూ వారికి ఒక్కొక్కరికి మూడు వేల చొప్పున రూ.9వేల ను నగదు ను అందజేయగా నగదు పారతోషకాన్ని సర్పంచ్ కటకం మల్లేశం శనివారం విద్యార్థులకు అందజేశారు, విద్యార్థులను ప్రోత్సహిస్తూ అభివృద్ధికి సహకరిస్తున్న మాజీ సర్పంచ్ విజయ జార్జిని గ్రామస్తులు అభినందించారు. మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడానికి కృషి చేసిన ఉపాధ్యాయులను సర్పంచ్ సన్మానించారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జువ్వాడి అనిల్ రావు, పంచాయితీ కార్యదర్శి పర్శరాం, ఉపాధ్యాయులు భాను ప్రకాష్, అనిత గ్రామస్తులు పాల్గొన్నారు.

పోషకహారంతో వ్యాధులు దూరం

ప్రభాత వార్త - కోనరావుపేట:

పోషకాహారంతోనే అన్ని రకాల వ్యాధులకు దూరంగా ఉండవచ్చని మండల వైద్యాధికారి సురేష్ అన్నారు. కోనరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో క్షయ వ్యాధి గ్రస్తులకు శనివారం పోషకహార కిట్లు పంపిణీ చేశారు., ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులు సక్రమంగా మందులు వాడడంతో పాటు పోషకాహారాన్ని తీసుకోవాలని అన్నారు. పోషకాహారంతోనే అన్ని రకాల వ్యాధులకు దూరంగా ఉండవచ్చు అని సూచించారు ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్ రషీద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. పోషకాహారంతోనే అన్ని రకాల వ్యాధులకు దూరంగా ఉండవచ్చని మండల వైద్యాధికారి సురేష్ అన్నారు. కోనరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో క్షయ వ్యాధి గ్రస్తులకు శనివారం పోషకహార కిట్లు పంపిణీ చేశారు., ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులు సక్రమంగా మందులు వాడడంతో పాటు పోషకాహారాన్ని తీసుకోవాలని అన్నారు. పోషకాహారంతోనే అన్ని రకాల వ్యాధులకు దూరంగా ఉండవచ్చు అని సూచించారు ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్ రషీద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కాకతీయ హైస్కూల్‌లో జాతీయ సైన్స్ డే వేడుకలు

మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని పట్టణంలోని కాకతీయ హై స్కూల్‌లో జాతీయ సైన్స్ దేవేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ సర్ సి.వి. రామన్ భారతదేశపు అగ్రగామి భౌతిక శాస్త్రవేత్త అని కొనియడారు.కాంతి పరిక్షేపణంపై విశేష పరిశోధనలు నిర్వహించి 1928లో రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నారని తెలిపారు. ఈ ఆవిష్కరణకు గాను 1930లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని అందుకున్నారని అనంతరం 1954లో భారతరత్న పురస్కారం కూడా ఆయనకు లభించిందని తెలిపారు.ద్రవాల గుండా కాంతి ప్రయాణించినప్పుడు దాని తరంగదైర్ఘంలో మార్పులు వస్తాయని ఆయన నిరూపించడం ద్వారా ప్రపంచ వైజ్ఞానిక రంగంలో భారతదేశ కీర్తిని మరింత పెంచారని పేర్కొన్నారు.ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే రాత్రివేళల్లో పరిశోధనలు కొనసాగించి విజ్ఞాన శాస్త్రానికి జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని తెలిపారు. ఆయన జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులను ప్రిన్సిపాల్ పాఠశాల డైరెక్టర్లతో కలిసి పరిశీలించారు. విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టుల విశేషాలను సందర్శకులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రవికిరణ్ రెడ్డి, శ్రవణ్ రెడ్డి, స్రవంతి రెడ్డి, పావని రెడ్డి, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగ నిర్వహణలో శంకర్ సేవలు అభినందనీయం

మంథని ప్రభాతవార్త:

ఉద్యోగ బాధ్యతలో మోసం శంకర్ సేవలు అభినందనీయమని మంథని బస్ డిపో మేనేజర్ శ్రవణ్ కుమార్ కొనియాడారు. శనివారం మంథని బస్ డిపోలో శ్రామిక్ గా విశిష్టమైన సేవలు అందించిన మోసం శంకర్ పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా మంథని డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్ అభినందన సమావేశం ఏర్పాటు చేశారు. మోసం శంకర్ 34 సంవత్సరాల ఉద్యోగ బాధ్యతలలో అలుపు లేకుండా సేవలందించారని గుర్తు చేశారు. ఆయన బాధ్యతల్లో క్రమశిక్షణ, అంకితభావంతో పాటుగా అందరిలో కలివిడిగా ఉంటూ, ఆప్యాయతను పంచారని తెలిపారు. శంకర్ డిపోలో శ్రామిక్ గా పనిచేస్తూనే తన వంతు సహాయంగా సమాజ అభివృద్ధికి తోడ్పాటు చేశారని పేర్కొన్నారు. మంచికి మారుపేరుగా నిలిచిన శంకర్ తన ఉద్యోగ ధర్మాన్ని ఏనాడు మర్చిపోలేదని తెలిపారు. పదవికి మాత్రమే విరమణ సేవకు కాదని, పదవి విరమణ అనంతరం తన శేష జీవితాన్ని సంతోషంగా గడపాలని ఆకాంక్షి ంచారు. ఆయనకు, వారి

కుటుంబానికి ఆ భగవంతుడు నిండు నూరేళ్లు, అష్టైశ్వర్యాలతో తులతూగేల ఆశీర్వదించాలని ఆయన అభిలాషించారు. ఈ కార్యక్రమంలో సిటిఐ ఏంజెల్, గ్యారేజ్ ఇన్చార్జి ఇక్బాల్, సూపర్డెంట్ జ్యోతి, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు అంకరి కుమార్, సామాజిక సేవా కార్యకర్త లోడి మల్లేశం, డిపో నాయకులు వెంగళ దాసు ఐలయ్య, గంగపుత్ర సంఘం నాయకులు గంధం రాజేందర్, అంకరి ప్రకాష్, గంధం శంకర్, గంధం వెంకటస్వామి, ప్రకాష్, అంకరి శివ, బిజెపి సీనియర్ నాయకులు బోయిని నారాయణ లతో పాటు అధిక సంఖ్యలో ఆర్టీసీ కార్మికులు, సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

మచ్చుపేటలో ముమ్మరంగా పారిశుధ్య పనులు చేయించిన సర్పంచ్

ముత్తారం, ప్రభాతవార్త:

గ్రామస్తుల ఆరోగ్యం, పరిశుభ్రతే ధ్యేయంగా మచ్చుపేట గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం ముమ్మరంగా పారిశుధ్య పనులు నిర్వహించారు. సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్ ఆధ్వర్యంలో గ్రామం మొత్తం పూర్తిస్థాయిలో శానిటైజేషన్ చేయించి, బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందుస్తు జాగ్రత్తగా గ్రామంలోని ప్రతి వీధి, మురుగు కాలువల వద్ద ఈ పారిశుధ్య చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లా డుతూ.. గ్రామాన్ని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు పంచాయతీ పాలకవర్గం నిరంతరం కృషి చేస్తోందని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో గ్రామస్తులందరూ సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

దరియాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ముత్తారం, ప్రభాతవార్త:ముత్తారం మండలం దరియాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచారు. మంథనిలో శనివారం నిర్వహించిన ఇన్నోవేషన్ ఎక్స్‌పో26లో తమ వినూత్న ఆవిష్కరణతో అందరినీ ఆకట్టుకున్నారు. డ్రీమ్ స్టార్ట్ రైజ్ ఇన్నోవేషన్ (టీ వర్క్స్) ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రదర్శనలో విద్యార్థులు అతి తక్కువ ఖర్చుతో రూపొందించిన 'బడ్జెట్ ఫ్రెండ్లీ వాటర్ బాటిల' నమూనాను ప్రదర్శించారు. తాగునీటి సౌకర్యం లేని ప్రాంతాల్లో లభించే నీటిని ఈ బాటిల్ ద్వారా శుద్ధి చేసి సురక్షితంగా మార్చుకోవచ్చని విద్యార్థులు వివరించారు. విద్యార్థుల ఈ వినూత్న ఆలోచనను రాష్ట్ర మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, టీవర్క్స్ సీఈఓ తనికెళ్ళ జోగిందర్, ఎంఈఓ హరి ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామీణ అవసరాలకు ఉపయోగపడేలా విద్యార్థులు ఈ ప్రాజెక్టును రూపొందించారని తెలిపారు. మంథనిలో ఇలాంటి ఎక్స్‌పో నిర్వహించడం వల్ల స్థానిక విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

క్షయ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తిస్తే త్వరగా నయం చేయవచ్చు

టీబీ స్టేట్ ఇంపాక్ట్ ఆఫీసర్ ఎం. శ్రీనివాస్

ముత్తారం, ప్రభాతవార్త:

క్షయ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తిస్తే త్వరగా నయం చేయవచ్చని టీబీ స్టేట్ ఇంపాక్ట్ ఆఫీసర్ ఎం. శ్రీనివాస్, ముత్తారం మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు అన్నారు. ముత్తారం మండలంలోని ఓడేడు, మచ్చుపేట గ్రామ పంచాయతీల్లో టీబీ స్టేట్ ఇంపాక్ట్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస్ టీబీ ఛాంపియన్లను శనివారం కలిసి వారి ఆక్టివిటీస్, మారుతున్న వైద్య పద్ధతులపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు లేదా అధిక జ్వరం ఉంటే వెంటనే టీబీ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షలు, మందులు ఉచితంగా లభిస్తాయని, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తల పర్యవేక్షణలో మందులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. వ్యాధిగ్రస్తుల పట్ల ప్రేమ, అభిమానాలు చూపాలని, వారిని దూరం పెట్టకూడదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన ఇన్‌ఛార్జ్ బొల్లం దీప్తి, హెల్త్ సూపర్వైజర్ రమాదేవి, వైద్య సిబ్బంది సుజాత, లత, రజిత, కల్పన, శైలజ తదితరులున్నారు.

మంథని వార్త

అందరి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి

సర్పంచ్ ఇల్లందుల సంజీవ్

రామగిరి ప్రభాతవార్త:

గ్రామ ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేయడం జరుగుతుందని సర్పంచ్ ఇల్లందుల సంజీవ్ అన్నారు. రామగిరి మండలం ఆదివారం పేట గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం గ్రామ పంచాయతీ పాలకవర్గం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తుగా చర్యలు చేపట్టడం జరిగిందని, ఇందులో భాగంగా చేతి పంపులు మరమ్మత్తులు చేయించడం జరిగిందని, మురికి కాలువలో పేరుకపోయిన చెత్తాచెదారం (షీల్డ్) తొలగించడం జరిగిందని, స్మశాన వాటిక వద్ద ముళ్ళ చెట్లను జెసిబి సాయంతో తొలగించడంతోపాటు, పలు అభివృద్ధి పనులపై తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మెండ వేణు గోపాల్, ఉప సర్పంచ్ మేకల సునీత శ్రీశైలం, వార్డు సభ్యులు, మైదం వెంకటేష్, చింతల అనిల్ రెడ్డి, ఆరెల్లి విజయ సాయిల్ గౌడ్, నాంసాయిని శైలజ కుమార్, చెవుల సౌజన్య వినోద్, గోడిసెల భూలక్షి ్మ బొంద్యాలు, గోడిసెల శ్రీనివాస్, ల తోపాటు కొమ్ము రాజ కొమురయ్య, ఉట్ల దామోదర్, మైదం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌ను సవరించాలి

రైతు సంఘం రాష్ట్ర నాయకులు వై. యాకయ్య

మంథని రూరల్ ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ను తిరిగి సవరించాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు వై యాకయ్య అన్నారు. శనివారం మంథని ఫ్రెండ్స్ క్లబ్ హాల్లో సిఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పట్టాలు తప్పిన బడ్జెట్ బండి ప్రజలపై భారాలు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రైతు సంఘం రాష్ట్ర నాయకులు వై.యాకయ్య, ప్రముఖ న్యాయవాది కే రగోతంరెడ్డి , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంద రాజేందర్ బూడిద గణేష్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వై యాకయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక కర్షక వ్యతిరేక బడ్జెట్ అని కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన బడ్జెట్ అని అన్నారు వ్యవసాయ రంగానికి అరకొర నిధులు కేటాయించారని విద్య వైద్యానికి మొండిచేయి చూపారని కార్మిక కర్షకులకు తీవ్రమైన అన్యాయం చేశారని విమర్శించారు గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి జి రాంజి పథకాన్ని తీసుకువచ్చారని ఈ పథకానికి రెండు లక్షల 50 వేల కోట్లు కేటాయించాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తే ఆ దిశగా నిధులు కేటాయించకుండా ఉపాధి హామీలో రెండు పూటల ఫోటో యాప్ తో పాటు అనేక షరతులు విధించి ఉపాధి హామీని పేదవానికి అందకుండ చేస్తుందని విమర్శించారు ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవడానికి మార్చి నెల మాసంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో ప్రజలను కలుస్తూ జి రాంజి పథకం రద్దుకై ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు కార్మికులకు కష్టజీవులకు పేద ప్రజలకు వ్యతిరేకమైన కేంద్ర బడ్జెట్ను సవరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వేపచెట్టు రాజన్న, ఆర్ల సందీ, గొర్రెంకల సురేష్ ,బెజ్జంకి డిగంబర్ ననుబోతుల సత్యం కార్మిక రైతులు పాల్గొన్నారు

అన్నదానం కోసం భక్తులు అందిస్తున్న సహకారం అభినందనీయం

రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త.

బ్రహ్మోత్సవాలకు వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వస్తున్న భక్తులకు అన్నదానం కోసం స్థానిక భక్తులు అందిస్తున్న సహకారం అభినందనీయమని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్థానిక వర్తకులు, వ్యాపారులు, ఇతర భక్తుల విరాళాలతో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని మంత్రి లక్ష్మణ్ కుమార్ శనివారం న్యూ టీటీడీ కల్యాణ మండపంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్నదానం కోసం స్థానికులు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. భక్తుల సహకారంతోనే ఉత్సవాలు విజయవంతం అవుతాయని పేర్కొన్నారు. అనంతరం భక్తులు,అధికారులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, దేవస్థానం పాలకమండలి చైర్మన్ జక్కు రవీందర్, ఈవో శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, దేవస్థానం పలక మండల్ సభ్యులు, అన్నదాన కార్యక్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యా కమిషన్ చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలి

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం

రాష్ట్ర బాధ్యులు రొట్టె శ్రీనివాస్

బుగ్గారం ప్రభాతవార్త:

బుగ్గారం మండల కేంద్రంలో శనివారం రోజున తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర బాధ్యులు రొట్టె శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 26 న ప్రభుత్వానికి సమర్పించిన ఎడ్యుకేషన్ పాలసీ ఫర్ తెలంగాణ 2026 ఉపాధ్యాయులకు జీతాలు ఎక్కువగా ఉన్నాయి అనే అంశాన్ని చేర్చడం చాలా శోచనీయం అని వెంటనే విద్య కమిషన్ ఉపాధ్యాయుల మనోభావాలు దెబ్బ తినే విధంగా ఆత్మాభిమానాన్ని కించపర్చేవిధం గా ఉన్న ఈ వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని తీవ్ర అభ్యంతరం తెలుపుతూ తెలంగాణ ప్రాంత

ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర బాధ్యులు రొట్టె శ్రీనివాస్ విద్య కమిషన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల వృత్తిని పాఠశాల పనిగంటలతో ముడి పెట్టలేమని నిరంతరం మానసికంగా శ్రమించే శ్రమజీవులు ఉపాధ్యాయులు అన్నారు. ఉపాధ్యాయుల జీతభత్యాలు మరియు ఉపాధ్యాయ నియామక అర్హతలు పదోన్నతి వంటి అంశాలను ప్రతికూలంగా కమిషన్ ప్రస్తావించడం దురదృష్టకరమని అన్నారు. వేతనాల పెంపుదల నిర్ణయం అనేది నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదల ఆధారంగా శాస్త్రీయ పద్ధతిలో పే రివిజన్ కమిషన్ (పి.ఆర్.సి)ల పరిధిలో ఉండే విషయమని శ్రీనివాస్ పేర్కొన్నారు.

నేర రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

ప్రతి ఒక్కరు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

రెండవ అదనపు మొదటి తరగతి న్యాయమూర్తి నిఖిషా

పెగడపల్లి, ప్రభాతవార్త: నేర రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని రెండవ అదనపు మొదటి తరగతి న్యాయమూర్తి నిఖిషా పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో రెండవ అదనపు మొదటి తరగతి న్యాయమూర్తి నిఖిషా మాట్లాడుతూ గ్రామీణ ప్రజల్లో సివిల్ క్రిమినల్ చట్టాల పట్ల అవగాహన కల్పించి, నేరరహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయడమే సదస్సు యొక్క లక్ష్యం అన్నారు. చట్టాల పట్ల ప్రజలకు అవగాహన ఉన్నప్పుడు నేరాలు రుజువైతే పడే శిక్షల గురించి తెలిసినప్పుడు నేరాలు చేయడానికి వెనుకాడుతారని అన్నారు. చట్టాల పట్ల అవగాహన లేక చిన్నచిన్న విషయాలలో క్షనికావేశంలో గొడవపడి ఆ గొడవలు తారాస్థాయికి చేరుకోవడంతో జరిగే పరిణామాల వల్ల కుటుంబానికి సమాజానికి దూరం అవడమే కాకుండా ఆర్థికంగా కుటుంబ సభ్యులను పోషించలేని స్థాయికి దిగజారుతారని అన్నారు. ఆర్థికంగా లేని వారికి ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే ఉచిత న్యాయ సహాయం కోసం అవసరమైన ఆధారాలతో వచ్చి

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించినట్లయితే ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని సూచించారు. చట్టాల పట్ల అవగాహన ఉన్నట్లయితే వారికున్న హక్కులను చట్టపరంగా సాధించుకోవచ్చని సూచించారు. సదస్సులో పాల్గొన్న న్యాయవాదులు మోటార్ వాహనాల చట్టం, పొక్సో చట్టం, భారతీయ న్యాయ సంహిత లోని పలు సెక్షన్ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఓరగల అరుణ శ్రీనివాస్, ఉప సర్పంచ్ బత్తుల ప్రదీప్ , ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, న్యాయవాదులు మర్రిపెల్లి సత్యమ్, క్యాస రఘునందన్, నేరెళ్ల మహేష్, తోట మహేందర్ మహిళా సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కొత్తపేట గ్రామంలో చిరుతల మహాభారత నాటక ప్రదర్శన

ఎండపల్లి ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో శ్రీ చిరుతల మహాభారత నాటక ప్రదర్శన 01.03.2026 నుండి ప్రారంభం మహోత్సవానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ జి రెడ్డి మహేందర్ రెడ్డి, మరియు విశిష్ట అతిథులుగా ధర్మపురి నియోజకవర్గ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పోనుగోటి శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకుడు మద్దుల గోపాల్ రెడ్డి, ఈ కార్యక్రమంలో పాల్గొని సాయంత్రం ఏడు గంటలకు జ్యోతి ప్రజ్వలన జరుగును, ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు మరియు చుట్టుపక్కల గ్రామాల వారు అధిక సంఖ్యలో విచ్చేసి చిరుతల మహాభారత నాటక ప్రదర్శనాన్ని జయప్రదం చేయగలరని శ్రీ హనుమాన్ భక్తకళ బృందం, ఆధ్వర్యంలో జరుగుతున్న చిరుతల మహాభారత నాటక ప్రదర్శనానికి నాలుగు రోజులు జరుగుతాయి, కొత్తపేట గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి నాటక ప్రదర్శించిన వారిని ఆశీర్వదించవలసిందిగా, మాజీ సర్పంచ్ బొమ్మరవేణి రాజేశం వార్డ్ మెంబర్స్ గోనె గంగారెడ్డి నక్క యాదగిరి చొప్పదండి గంగమ్మ గౌరయ్య మండల విశ్వబ్రహ్మన అధ్యక్షులు శంకరాచారి, మహాభారత ఆహ్వాన పత్రికను వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్‌కు అందించి గౌరవంగా ఆహ్వానించారు.

ధర్మపురి వార్త

స్వామి వారి కళ్యాణం కోసం పట్టు వస్త్రాలు సమర్పించిన కలెక్టర్

ధర్మపురి,ప్రభాతవార్త:

ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవ కార్యక్రమం కోసం ప్రభుత్వ పక్షాన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సతీ సమేతంగా శనివారం పట్టు వస్త్రాలు తలంబ్రాలను అందజేశారు. కళ్యాణోత్సవ కార్యక్రమం రోజున కలెక్టర్ కార్యాలయం నుండి నృసింహ స్వామి వారికి పట్టు వస్త్రాలు,తలంబ్రాలు అందజేయడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగా కలెక్టర్ దంపతులు క్షేత్రానికి చేరుకోగా ఇనుక స్తంభం నుండి దేవాలయం వరకు అధికారులు,అర్చకులు, భక్తులతో కలిసి ఊరేగింపుగా ఆలయ వద్దకు వెళ్లారు. ఆలయంలోకి చేరుకోగానే దేవస్థానం అధికారులు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతంతో కలెక్టర్ దంపతులను ఆలయంలోకి ఆహ్వానించారు. పట్టు వస్త్రాలు,తలంబ్రాలు అందించిన అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకొని పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థానం ఈవో శ్రీనివాస్, పాలక మండలి చైర్మన్ జక్కు రవీందర్ లు స్వామివారి చిత్రపటం తో పాటు ప్రసాదాన్ని వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మధుసూదన్, మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, దేవస్థానం పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న ఆటో (జీపు) డ్రైవర్

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన ఓ సూపర్ మార్కెట్‌కు సంబంధించిన ఆయిల్ కాటన్ సరుకు జగిత్యాల నుండి గొల్లపల్లికి ధర్మారం కి చెందిన ఆటోలో తరలిస్తుండగా మార్గమధ్యంలో పడిపోయింది. ధర్మారం ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ ఆ విషయం గమనించకుండా వెళ్లిపోయాడు. అదే సమయంలో గొల్లపల్లి వైపు వస్తున్న చెందోలి గ్రామానికి చెందిన ఆటో(జీపు) డ్రైవర్ మామిడాల లింగన్న రోడ్డుపై పడివున్న ఆయిల్ కాటన్‌ను గుర్తించి, దాని వివరాలు తెలుసుకుని గొల్లపల్లి సూపర్ మార్కెట్‌కు చెందినదిగా నిర్ధారించారు. అనంతరం ఆయా వస్తువులను యజమానికి స్వయంగా అందజేసి తన నిజాయితీని చాటుకున్నారు. ఈ సందర్భంగా సూపర్ మార్కెట్ యజమాని నిజాయితీగా వ్యవహరించిన లింగన్నను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

నాల్గవ రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జిల్లాలో నాల్గవ రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం జగిత్యాల జిల్లాలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు 30 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించడం జరిగింది. జనరల్ కోర్సులకు సంబంధించి 5828 విద్యార్థులకు గాను 5752 విద్యార్థులు హాజరు కాగా 76 విద్యార్థులు గైర్హాజరయ్యారు మరియు ఒకేషనల్ కోర్సులకు సంబంధించి 836 విద్యార్థులకు గాను 800 విద్యార్థులు హాజరు కాగా 36 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మొత్తంగా 98.31 శాతం విద్యార్థులు పరీక్షలు రాశారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత మల్లాపూర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.

వైభవంగా నృసింహుడి కళ్యాణోత్సవం

తరలి వచ్చిన వేలాది మంది భక్తులు

ఉత్సవంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధానఘట్టమైన శ్రీయోగా ఉగ్ర లక్ష్మీనారసింహ, వేంకటేశ్వర స్వాముల కళ్యాణ మహోత్సవ వేడుకలను శనివారం రాత్రి వైభవంగా నిర్వహించారు. సాయంత్రం వేళలో అర్చకులు,వేద పండితులు, అధికారులు శ్రీ స్వామి వార్ల ఉత్సవ మూర్తులను ఆలయం నుండి మంగళ వాయిద్యతో ఊరేగింపుగా శ్రీ మఠం స్థలం వద్దకు వెళ్లారు.నూతన నిర్మిత కళ్యాణ వేదికపై ఉత్సవ మూర్తులను ఆశీనులను చేశారు.కళ్యాణ కార్యక్రమంలో భాగంగా యజ్ఞోప వీత ధారణ, రక్షా గోత్రనామ ప్రవరలు, కన్యాదానం తదితర కార్యక్రమాలను నిర్వహించారు.అనంతరం కల్యాణోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండగా నిర్వహించారు.స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు క్షేత్రానికి తరలి వచ్చి, ఉత్సవంలో పాల్గొని స్వామి వార్లను దర్శించుకున్నారు. రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని,ప్రభుత్వ పక్షాన పట్టు వస్త్రాలు సమర్పించి స్వామి వారిని దర్శించుకున్నారు.కళ్యాణోత్సవం కాగానే భక్తులు క్యూ.లైన్ లో వెళ్తూ మరోసారి దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్,మున్సిపల్ ఛైర్పర్సన్ వేముల నాగలక్ష్మి,దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్,ఈవో శ్రీనివాస్, తహశీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్,దేవస్థానం పాలకమండలి సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

స్పష్టమైన చూపు,సురక్షిత డ్రైవింగ్‌కు కీలకం

»జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

»వేములవాడ పోలీసు, లయన్ క్లబ్ సహకారంతో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:

స్పష్టమైన దృష్టి,నియంత్రిత వేగం,ట్రాఫిక్ నిబంధనల పాటింపు ద్వారా ప్రమాదాలను గణనీయంగా నివారించి సురక్షి తంగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు వేములవాడ పోలీసుల ఆధ్వర్యంలో వేములవాడ లయన్స్ క్లబ్ ,వేములవాడ మాతృ శ్రీ ,శ్రీ వర్ష కంటి హాస్పిటల్స్ వారి సహకారంతో డ్రైవర్లకు ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రారంభించి,పరీక్షల అనంతరం అవసరమైన వారికి జిల్లా ఎస్పీ కంటి అద్దాలు అందజేశారు.ఈసందర్భంగా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరైవ్‌అలైవ్ కార్యక్రమంలో భాగంగా వేములవాడ పట్టణంలో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశామని,రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర కీలకమన్నారు.వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం సహజమని, ముఖ్యంగా ప్రజలను తరలించే ప్యాసింజర్ వాహనాలకు చెందిన డ్రైవర్లు తమ కంటి చూపుపై మరింత శ్రద్ధ వహించాలని, పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు వాహనాల్లో ప్రయాణించే ప్రయాణికులను వారి గమ్య స్థాలను క్షేమంగా చేరవేయాల్సిన బాధ్యత డ్రైవర్లపై వుందన్నారు.ముఖ్యంగా కంటి చూపుతో బాధపడే వారు వాహనం నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగే అస్కారం అధికమని, రోడ్డు ప్రమాదాల నివారణకై డ్రైవర్లు సైతం నిరంతం కంటి పరీక్షలు నిర్వహించుకోవడం క్షేమకరమన్నారు. వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ మరియు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని,ద్విచక్ర వాహనం నడిపే సందర్భల్లో తప్పక హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడింగ్, ర్యాష్ డ్రైవింగ్,సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈసందర్భంగా ,లయన్స్ క్లబ్, ,మాతృ శ్రీ హాస్పిటల్, శ్రీ వర్ష కంటి హాస్పిటల్స్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, టౌన్ సిఐ వీరప్రసాద్, ఎస్.ఐ లు,డాక్టర్ చికోటి సంతోష్ కుమార్, కౌన్సిలర్ తోటరాజు,లయన్స్ క్లబ్ సభ్యులు కోళ్ల శ్రీనివాస్ ,రాపల్లి శ్రీధర్, కట్కూరి శ్రీనివాస్ , డ్రైవర్లు పాల్గొన్నారు.

పర్యావరణ హితంగా అధికారి జన్మదిన వేడుకలు

మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్

పెద్దపల్లి, ప్రభాతవార్త: మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్ జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పర్యావరణ హితంగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన వినయ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ.. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, 3వ వార్డు కౌన్సిలర్ మోలుగురి కమల్, టౌన్ ప్లానింగ్ అధికారి నరేష్, అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు బండపల్లి లో వెంకటేశ్వర స్వామి కళ్యాణం

చందుర్తి ప్రభాతవార్త: చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ప్రహల్లాద పర్వతం పై వెలిసిన శ్రీ లక్షీ మ్మ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అధ్యయన బ్రహ్మోత్సవాలు గురువారం నుండి వైభవంగా ప్రారంభమయ్యాయి,ఈనెల 26వ తేదీ నుండి మార్చి రెండవ తేదీ వరకు 5 రోజులపాటు అధ్యయన బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిం చేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు, బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం 11:45 నిమిషాలకు స్వామి వారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించనున్నారు, అలాగే రెండవ తేదీన రథోత్సవం నిర్వహిస్తారు, బ్రహ్మోత్సవాల కార్యక్రమాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ప్రధాన అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంత చార్యులు, గ్రామ సర్పంచి కటుకం మల్లేశం ఆలయ కమిటీ అధ్యక్షులు కొండ లక్ష్మణ్ గౌడ్ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు, బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని రంగులతో ముస్తాబు చేశారు, భక్తులకు వేసవి దృష్ట్యా చలవ పందిళ్లు,మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, బ్రహ్మోత్సవాల సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది,

విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న మాజీమంత్రి

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ పలు గ్రామాల్లో మాజీ మంత్రి,తాటిపర్తి జీవన్ రెడ్డి శనివారం పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని భక్తులతో కలిసి పూజలు నిర్వహించారు. మొదటగా చలిగల్ గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చేరుకున్న జీవన్ రెడ్డి,స్వామివారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా స్వామిని దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.లోక కల్యాణార్థం జరిగిన ఈ వేడుకలో పాల్గొన్న ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం జగిత్యాల మండలం రూరల్ తక్కళ్ళపల్లి గ్రామానికి చేరుకున్న ఆయన, అక్కడ నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్నారు.అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామస్తులతో కలిసి మొక్కులు చెల్లించుకున్నారు.గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ పర్యటనలో ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

డిఫెన్సివ్ డ్రైవింగ్‌తోనే ప్రమాదాలకు అడ్డుకట్ట

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదాల నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అరైవ్ అలైవ' రెండో విడత కార్యక్రమంలో భాగంగా శనివారం గోదావరిఖని సింగరేణి వీటీసీ కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ.. ప్రతి వాహనదారుడు డిఫెన్సివ్ డ్రైవింగ్ అలవాటు చేసుకుంటే 80 శాతం ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ప్రాణం కంటే విలువైనది ఏదీ లేదని, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తమ కుటుంబంతో పాటు ఎదుటివారి కుటుంబాలకు కూడా తీరని నష్టం జరుగుతుందని హెచ్చరించారు. కేవలం జరిమానాల కోసం కాకుండా, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్లు ఇంద్రసేనారెడ్డి, రాజేశ్వరరావు, రమేష్ బాబు, వీటీసీ ప్రిన్సిపల్, ఆటో డ్రైవర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రవేశాల గడువు పొడిగింపు

మార్చి 10 వరకు దరఖాస్తుకు అవకాశం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో 202627 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాల దరఖాస్తు గడువును ప్రభుత్వం పొడిగించింది గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం 2026 ఫిబ్రవరి 28తో ముగియాల్సిన గడువును,విద్యార్థులు,తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు 2026 మార్చి 10,వరకు పొడిగిస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు,6వ తరగతిలో కొత్త ప్రవేశాలు,అలాగే 7 నుండి 10వ తరగతి వరకు ఉన్న ఖాళీ సీట్ల భర్తీకి ఈ నోటిఫికేషన్ వర్తించనుంది ప్రవేశ పరీక్ష2026 ఏప్రిల్ 19,నాడు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్నారు.ఓసీ విద్యార్థులకు 200, కాగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్ ,దివ్యాంగ విద్యార్థులకు 125గా రూపాయలుగా నిర్ణయించారు అర్హత కలిగిన విద్యార్థులు తెలంగాణ మోడల్ స్కూల్ అధికారిక వెబ్‌సైట్ ద్వారా లేదా సమీపంలోని మీసేవ కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని.గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో ఆంగ్ల మాధ్యమ విద్యను అందించడమే లక్ష్యంగా పని చేస్తున్న ఈ 194 మోడల్ స్కూళ్లలో ప్రవేశం పొందాలనుకునే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యాశాఖ అధికారులు సూచించారు.

కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావసంతా సురేష్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ గుల్లపేట గ్రామానికి చెందిన పెంబట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి తండ్రి రాజమల్లు ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్!!దావ వసంత సురేష్!!శనివారం వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.రాజమల్లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం,వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ధైర్యం చెప్పారు.ఈ పరామర్శ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆనంద్ రావు,గుల్లపేట్ మాజీ సర్పంచ్ జక్కుల తిరుపతి,వెల్దుర్తి మాజీ సర్పంచ్ బుర్ర ప్రవీణ్ గౌడ్ ఇతర స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందుతున్న జిల్లా ట్రెజరీ అధికారిని సన్మానించిన టిఎన్జీఓ సంఘం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా ట్రెజరీ అధికారి గా పనిచేస్తూ నేడు ఉద్యోగ విరమణ పొందుచున్న సి.హెచ్.సోఫియా ని టీఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ వారి సేవలను కొనియాడుతూ వారి భావి జీవితం సుఖ సంతోషాలతో గడపాలని శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ట్రెజరీ శాఖాధికారులు, టీజీవో జిల్లా అధ్యక్షులు కందుకూరి రవీందర్ బాబు, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, టిఎన్జీఓ జిల్లా కోశాధికారి సాహెద్ బాబు, సంయుక్త కార్యదర్శులు రవి కుమార్, సుగుణాకర్, ప్రమోద్ కుమార్, శైలజ, శ్రావణి, విజయలక్ష్మి, గంగా జమున, చందు, శ్రీనివాస్, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

రాఘవాపూర్‌లో స్మశాన వాటిక కోసం పోరు: రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

రాఘవాపూర్ గ్రామంలోని స్మశాన వాటికలో సోలార్ ప్రాజెక్టు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ శనివారం గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు అంబేద్కర్ విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. అంతకుముందు శుక్రవారం రాత్రి వరకు స్మశాన వాటికలోనే బైఠాయించి నిరసన తెలపగా, పోలీసులు వారిని అక్కడి నుండి పంపించివేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మార్క లక్ష్మణ్ మరియు సీపీఐ(ఎం) జిల్లా నాయకుడు కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ.. గత 20 ఏళ్లుగా ప్రజలు ఉపయోగిస్తున్న స్మశాన వాటికలోని గోరీలను కూల్చివేసి సోలార్ ప్రాజెక్టును నిర్మించడం దారుణమని మండిపడ్డారు. గ్రామంలో ఇతర ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ, పవిత్రంగా భావించే స్మశాన వాటికను ధ్వంసం చేయడం గ్రామస్తుల మనోభావాలను దెబ్బతీయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోలార్ ప్రాజెక్టును తక్షణమే వేరే చోటికి తరలించాలని, లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ దీక్షలో సీపీఐ(ఎం) నాయకులు కుమ్మరి నవీన్, ఎస్టీఆర్ లింగయ్య, స్వామి, సదయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

నాల్గవ రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జిల్లాలో నాల్గవ రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం జగిత్యాల జిల్లాలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు 30 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించడం జరిగింది. జనరల్ కోర్సులకు సంబంధించి 5828 విద్యార్థులకు గాను 5752 విద్యార్థులు హాజరు కాగా 76 విద్యార్థులు గైర్హాజరయ్యారు మరియు ఒకేషనల్ కోర్సులకు సంబంధించి 836 విద్యార్థులకు గాను 800 విద్యార్థులు హాజరు కాగా 36 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మొత్తంగా 98.31 శాతం విద్యార్థులు పరీక్షలు రాశారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత మల్లాపూర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.జిల్లాలో మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడి కి లోనవుతున్న వారు టెలి మానస్ సహాయ కేంద్రం నెంబర్ 14416 కి ఫోన్ చేసిమానసిక వైద్యుల సహాయం పొందగలరని తెలిపారు.జిల్లా పరీక్షల కన్వీనర్ బి. నారాయణ గారు తెలిపారు.

జిల్లా లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త 1928 వ సంవత్సరంలో సర్ సి వి రామన్ ఆవిష్కరించిన రామన్ ఎఫెక్టు ను స్మరించుకుంటూ దేశవ్యాప్తంగా జరుపుకుంటున్న జాతీయ సైన్స్ దినోత్సవం 2026 వ సంవత్సరం విమెన్ ఇన్ సైన్స్ కేటలైసింగ్ వికసిత్ భారత్ అనే అంశంగా అభివృది చెందుతున్న వికసిత్ భారత్ కోసం విజ్ఞాన శాస్త్రంలో మహిళల వేగవంతమైన పాత్రికాసిత్ భారత్ నిర్మించడంలో సైన్స్ లో మహిళల యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేసే ఉద్దేశంతో ఈ సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నాం.జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కె రాము జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల మోతే లో సైన్స్ ఫేర్ ప్రారంభించి విద్యార్థులు చేసిన ప్రయోగాలను చూసి విద్యార్థులను మెచ్చుకొని అభినందించారు జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని వివిధ పాఠశాలలు వెంకట్రావుపేట,జగిత్యాల,మోతే, కట్లకుంట ,బీర్పూర్, ఎదులింగంపేట,మైథాపూర్,తీర్మలాపూర్, రాంసాగర్, మెట్లచిట్టాపూర్, బుగ్గారం, భూషనరావుపేట్,వర్శకొండ,వెంకట్రావుపేట నర్సింలపల్లి,మెట్ పల్లి,ఇటిక్యాల ,రేగుంట,కోరుట్ల కండ్లపల్లి,ధర్మపురి ,పైడిపల్లి ,దొంతాపూర్,జగదేవ్ పేట,వెల్గటూర్ పాఠశాలల్లోవ్యాసరచన, సైన్స్ క్విజ్,చిత్రలేఖనం, సైన్స్ పుస్తక ప్రదర్శన ,సైన్స్ పరికరాల ప్రదర్శన, సైన్స్ ప్రయోగాలు, ప్రాజెక్టుల ప్రదర్శన, శాస్త్రవేత్తల పై ఉపన్యాసాలు ,విజ్ఞాన మేళ వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

ఘనంగా సైన్స్ ఫెయిర్ వేడుకలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

జగిత్యాల పట్టణంలో కృష్ణ నగర్ లోగల శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో సైన్స్ ఫెయిర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సైన్స్ ఫెయిర్ లో హై స్కూల్ విద్యార్థులు పాల్గొని అనేక నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా సైన్స్ ప్రొఫసర్ నీరజ మేడం గారు ముఖ్య అతిథి గా రావడం జరిగింది. ప్రొఫసర్ నీరజ గారు మాట్లాడుతూ,ఈ సైన్స్ ఫెయిర్ వలన విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని భావిశాస్త్రవేత్తలుగా ఎదగాలని అనంత విశ్వం గురించి శోదించేది మన పాఠశాల విద్యార్థులే కావాలని దేశంగర్వపడేలాగా ఎదగాలని, చిన్నతనం నుండి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం వలన భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు. విద్యార్థుల కు ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు సరైన విధంగా మార్గ నిర్దేశం చేయాలి.ఇందుకోసం తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సహకారం తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. పాఠశాల ప్రిన్సిపాల్ సచిన్, వైస్ ప్రిన్సిపాల్ సారిక మాట్లాడుతూ సైన్స్ ఫేర్ వలన విద్యార్థులలో సృజనాత్మకత మెరుగుపడుతుంది. విద్యార్థులు శాస్త్రసాంకేతిక పరిశోధనలో పాల్గొని అద్భుతాలను సాధిస్తూ ఉండాలని, ప్రతి విషయంపై అవగాహన కల్పించుకొని ఒత్తిడితో కాకుండా ఇష్టపూర్వకంగా సాధన చేయడం వలన ఏదైనా సాధించవచ్చు అని తరగతి గదులలో బోధించే పాఠాలను ఇలా ప్రాక్టికల్ గా చూపించడం వలన విద్యార్థులు తొందరగా సంబంధిత పాఠ్యాంశాల పట్ల ఆసక్తి కనబరుస్తారని అందువలన వారికి సులభంగా బోధపడుతుందని పాఠశాలలో కేవలం సైన్స్ ఫెయిర్ వేడుకలే కాకుండా ప్రతి విషయంపై విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన చేస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో ఏ.జి.ఎం.రాజు,కో.ఆర్డినేటర్ లు, జయరాజ్, ప్రవీణ్ , డీన్ నిరోషా, మరియు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు అభిప్రాయపడ్డారు.

జిల్లా వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘ డైరీ ఆవిష్కరణ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త

జిల్లా వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘ డైరీనిజగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్ జి.సునీతతో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ జి వోస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, ట్రెజరర్ ఎం డి సాజిద్ బాబా, సంక్షేమ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కే శ్రీనివాస్ నాయక్, సెక్రటరీ వి రాజేష్, జిల్లా వసతి గృహ సంక్షేమ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అంతర్గామ్ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ అంతర్గామ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు.భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి.రామన్ రామన్ ఎఫెక్ట్‌ఖిను కనుగొన్న రోజును పురస్కరించుకుని ఈ విజ్ఞానశాస్త్ర మేళా,క్విజ్ పోటీలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సైన్స్ మేళాలో విద్యార్థులు తమ మేధస్సుకు పదును పెట్టి వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టులను,వర్కింగ్ మోడళ్లను ప్రదర్శించారు. అనంతరం నిర్వహించిన క్విజ్ పోటీలలో విద్యార్థులు పోటీపడి తమ ప్రతిభను చాటారు.ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయురాలు అనిత మాట్లాడుతూ సి.వి.రామన్ చేసిన పరిశోధనలు,ఆయన సాధించిన నోబెల్ బహుమతి,ప్రపంచ దేశాల్లో భారతీయ సైన్స్ కీర్తిని చాటిన వైనాన్ని విద్యార్థులకు వివరించారు.ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మాడ రాజనీకర్ రెడ్డి,భోగ రాజేందర్,ఎండి ఫక్రుద్దీన్,శీలం శరత్ వ్యాయామ ఉపాధ్యాయుడు కొండపలుకుల కోటేశ్వరరావు పాల్గొని విద్యార్థుల ప్రదర్శనలను తిలకించి, వారిని అభినందించారు.గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఇటువంటి ప్రదర్శనలు ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు.

ఎన్పీడీసీఎల్ పరిధిలో విద్యుత్ వినియోగదారులకు టోల్ ఫ్రీ సేవలు మరింత విస్తృతం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త.

టీజీఎన్పీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు టోల్ ఫ్రీ సేవలను మరింత విస్తరించినట్లు జగిత్యాల సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బొంకూరి సుదర్శనం తెలిపారు.సంస్థ పరిధిలోని 17 సర్కిళ్ల విద్యుత్ వినియోగదారులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సాంకేతికతను అనుసంధానం చేసి, అదనపు సిబ్బందిని నియమించడం ద్వారా టోల్ ఫ్రీ సేవలను మరింత పటిష్టపరిచామని తెలిపారు. టోల్ ఫ్రీ నంబర్ 1912 అని వెల్లడించారు.

కస్తూర్బా విద్యార్థినుల సైన్స్ ప్రదర్శనలు అమోఘం -ఎస్.ఓ స్వప్న

ముత్తారం, ప్రభాతవార్త:

కస్తూర్బా విద్యార్థినుల సైన్స్ ప్రదర్శనలు అమోఘమని ఎస్.ఓ స్వప్న అభినందించారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ముత్తారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం నిర్వహించిన సైన్స్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. బయోసైన్స్ టీచర్ తోట రాధిక పర్యవేక్షణలో విద్యార్థినులు తయారు చేసిన మానవ అవయవాల ఆకృతులు, వివిధ రకాల సైన్స్ ప్రయోగాలు, నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన బాలికలను కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ (ఎస్.ఓ) స్వప్న ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జేఎన్టీయూలో పోట పోటీగా బి" జోన్ స్థాయి క్రికెట్ పోటీలు

రామగిరి ప్రభాతవార్త

మంథని జేఎన్టియు కళాశాలలో గత మూడు రోజులుగా సాగుతున్న "బి." జోన్ స్థాయిక్రికెట్ పోటీలు పోటాపోటీగా జరుగుతున్నాయి. మూడవ రోజు జరిగిన లీగ్ మ్యాచ్లో. ఆడిన రెండు మ్యాచ్ లు నెగ్గి హుజురాబాద్ కిట్స్ సెమిఫైనల్ కు దూసుకెళ్లింది. శనివారం ఉదయం జరిగిన మ్యాచ్ లో వరంగల్ కు చెందిన వాగ్దేవి (అటానమస్) జట్టుపై కిట్స్ జట్టు 5 వికెట్ల తేడాతో నెగ్గింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా అశ్వంత్ రెడ్డి ఎంపికయ్యారు. రెండవ మ్యాచ్లో వాగ్దేవి జట్టు కరీంనగర్ కు చెందిన వాగేశ్వరీ ఇంజనీరింగ్ కళాశాలపై 21 పరుగుల తేడాతో గెలుపొందింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ను బన్నీ దక్కించుకున్నారు. సాయంత్రం జరిగిన మ్యాచ్ లో కిట్స్ హుజురాబాద్ జట్టు వాగేశ్వరి జట్టుపై 9 వికెట్ల తేడాతో గెలిచింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా అద్నాన్ ఎంపికయ్యారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పింగిళి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన బహుమతి ప్రధానోత్సవ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ల ను సింగరేణికి చెందిన ఆర్ జి 3 సోలార్ ప్లాంట్ ఇంచార్జి శ్రీనాథ్, ఎఎల్పి డిప్యూటీ మేనేజర్ శ్రావణ్, వెంకటేశ్, ఫైనాన్స్ అధికారి విక్రమ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపైర్లు సత్య, విష్ణు, క్రీడాకారులు పాల్గొన్నారు.

నూతన కారును ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త:

మంథని మున్సిపల్ పరిధిలోనీ బోయిన్ పేట్ 6వ వార్డ్ కౌన్సిలర్ పోతరవేని శ్రీలతక్రాంతి నూతన సఫారి వెహికల్ ను శనివారం ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. కరీంనగర్ షోరూం నుండి ఓపెన్ చేసి క్రాంతి దంపతులను ఆశీర్వధించిన శ్రీధర్ బాబు అనంతరం మంథనిలోని 13 వార్డుల్లో అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన శ్రీలత క్రాంతిని శాలువాతో సత్కరించారు. బోయిన్ పేట్ అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా ప్రభుత్వం తరుపున సహాయసహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు.

ట్రాఫిక్ నిర్మూలనకు డివైడర్ల ఏర్పాటు

మంథని ప్రభాతవార్త:

మంథని పట్టణంలోని ప్రధాన వ్యాపార కూడలి అయినా గాంధీ చౌక్ లో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీ విగ్రహం వరకు రోడ్ డివైడర్ల ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి వాటి మధ్యలో తాడును ఏర్పాటు చేశారు. దీనితో వాహనాలను రోడ్డు మధ్యలో పెట్టకుండా చర్యలు తీసుకున్నారు. ద్విచక్ర వాహనదారులు రోడ్డు మధ్యలో వాహనాలు పెట్టి రోజంతా ఇతర ప్రాంతాలకు వెళ్లి తిరిగి రాత్రి సమయంలో తమ వాహనాలను తీసుకొని వెళుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. దీంతో వ్యాపార వర్గాల వారికి కూడా కొంత ఉపశమనం ఏర్పడింది. వ్యాపార దుకాణాలకు వచ్చినవారు తమ వాహనాలను షాపు ల ముందు నిలుపుకొని షాపింగ్ పూర్తి అయిన తర్వాత వాహనాలను తీసుకు వెళ్తే ఎలాంటి ట్రాఫిక్ సమస్య ఏర్పడదని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ తెలిపారు. ఈ విషయంలో పట్టణ ప్రజలు , వ్యాపార వర్గాల వారు తమకు సహకరించాలని ఆయన కోరారు.

మేరీ మీడియా ట్రిక్స్ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

మంథని రూరల్ ప్రభాతవార్త :

మంథని మండలం సూరయ్యపల్లి గ్రామంలోని మేరీ మీడియా ట్రిక్స్ పాఠశాలలో శనివారం కిండర్ గార్టెన్ గ్రాడ్యుయేషన్ డే, విజ్ఞాన ప్రదర్శనలు కన్నుల పండుగగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫాదర్ థామస్ , పాఠశాల పూర్వ విద్యార్థులు డాక్టర్ రాకేష్, డాక్టర్ సాయి కుమార్, డాక్టర్ సాయి కృష్ణ, సాయి ప్రియ, సాత్విక పాల్గొని తమ అమూల్యమైన సందేశాలను అందించారు. విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. విద్యార్థులు తమ నృత్య విన్యాసాలతో ప్రేక్షకులను అలరించారు. అధిక సంఖ్యలో విద్యార్థుల. తల్లిదండ్రులు పాల్గొని విజ్ఞాన ప్రదర్శన కూడా విజయవంతం చేసినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సునీ సెబాస్టియన్, కరస్పాండెంట్ సిస్టర్ మేరీ జోసెఫ్ , ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు

గుంజపడుగు పాఠశాలలో మూఢనమ్మకాల నిర్మూలన పై సైన్స్ సెమినార్

మంథని రూరల్ ప్రభాతవార్త :

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మండలంలోని జెడ్పిహెచ్ఎస్ గుంజపడుగు పాఠశాలలో సంస్కృతి సైన్స్ మూఢనమ్మకాల నిర్మూలన అంశం పై సైన్స్ సెమినార్ నిర్వహించారు. సంస్కృతి లో మిళితమై ఎన్నో సైన్స్ అంశాలు మన నిత్యజీవితంలో ఎలా ఉపయోగపడుతున్నాయో ఉదాహరణలతో సహా వివరించారు. అదే విధంగా సైన్స్ ను ఉపయోగించుకొని మూఢ నమ్మకాలను ప్రేరేపించి మోసం ఎలా చేస్తారో ప్రయోగ పూర్వకంగా వివరించారు. పరంపర గా వస్తున్న మన జీవన విధానంలో మనకు తెలియని సైన్స్ అంశాలు వివరించారు.

ఆకట్టుకున్న విజ్ఞాన ప్రదర్శన

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

విద్యార్థుల విజ్ఞాన ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. శనివారం కోనరావుపేట మండలం కొలనూరు గ్రామంలోని మార్గదర్శి విద్యానికేతన్ ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిరంజీవి మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి తీసేందుకే ఈ సదస్సులు ఎంతో దోహదపడతాయన్నారు. విద్యార్థులు తయారుచేసిన వివిధ అంశాలపై ఇచ్చిన ప్రదర్శనలు చూపర్లను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మర్రిగడ్డ పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు

చందుర్తి ప్రభాతవార్త చందుర్తి మండలం మర్రిగడ్డలో ప్రాథమిక పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలలను శనివారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్ కు సంబంధించిన వివిధ నమూనాలను ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయులు భార్గవి మాట్లాడుతూ ప్రపంచ అభివృద్ధిలో సైన్స్ ఎంతో కీలకమైన పాత్ర వహిస్తుందని, వైజ్ఞానిక రంగం కొత్త పుంతలు తొక్కుతుందని భవిష్యత్తులో వాటికనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని అన్నారు. ప్రజలను పీడిస్తూ వారిని ఆర్థికంగా దెబ్బతిస్తున్నా మూఢనమ్మకాలు సూడో సైన్సు కు దూరంగా ఉండాలని, ప్రతి విషయాన్ని శోధించి తెలుసుకోవాలని, నిరంతరం వైజ్ఞానిక అవగాహనతో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 13న ఎల్బీ స్టేడియంలో 'యూనిటీ కాన్ఫరెన్స్'మార్చి 2న గోదావరిఖనిలో సిద్ధపాటు సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త:

క్రైస్తవ దైవజనుల ఐక్యతను బలోపేతం చేసే లక్ష్యంతో ఏప్రిల్ 13న హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో 'యూనిటీ కాన్ఫరెన్స్' నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మహాసభ ఏర్పాట్లకు సంబంధించి పూర్తి వివరాలు తెలియజేయడానికి మార్చి 2న గోదావరిఖనిలో సిద్ధపాటు సమావేశం నిర్వహించనున్నారు. షాలపల్లి రోడ్డులోని శ్రీ మయి గ్రాండ్ హోటల్లో ఉదయం 11 గంటలకు ఈ సమావేశం జరగనుంది. ఇంటర్ డినామినేషన్ పాస్టర్స్ ఫెలోషిప్ (ఐపీఎఫ్) సహకారంతో సమావేశం ఏర్పాటు చేసినట్లు అధ్యక్ష కార్యదర్శులు మహిపాల్ రెడ్డి, డిలైట్ రెడ్డి వెల్లడించారు. దైవజనుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. సమావేశానంతరం ప్రేమ విందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

యంగెస్ట్ ఆస్ట్రోనాట్‌ను కలిసిన విశ్వభారతి విద్యార్థులు

ఎన్టిపిసి, ప్రభాతవార్త:

జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 'విజ్ఞాన్ వైభవ్-2026' కార్యక్రమంలో విశ్వభారతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు పాల్గొన్నారు. పదవ తరగతి విద్యార్థులు వర్షజ్, విశ్వవాస్ మార్గదర్శక ఉపాధ్యాయుడు శ్రీను, ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్‌కుమార్‌తో కలిసి హాజరయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రపంచంలోనే అతి పిన్న వయస్కుడైన అంతరిక్షయాత్రికుడు శుభాన్స్ శుక్లా విద్యార్థులతో ముచ్చటించారు. కేంద్ర గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డితో పాటు డీఆర్‌డీవో, ఇస్రో శాస్త్రవేత్తలు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వభారతి విద్యార్థులను వేదికపైకి ఆహ్వానించి అభినందించారు. అంతరిక్షయాత్రికుడు శుభాన్స్ శుక్లాను ప్రత్యక్షంగా కలిసే అవకాశం దక్కడం తమకు స్ఫూర్తినిచ్చిందని విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ యాదగిరి గౌడ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు.

హనుమాన్ జంక్షన్‌లో ఆంజనేయస్వామి గద,శంకుచక్ర నామాలు ఏర్పాటుకు చైర్మన్ హామీ

జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త: జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి హనుమాన్ జంక్షన్ ను ఆధ్యాత్మిక భక్తి చిహ్నాలతో తీర్చి దిద్దుతామని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అన్నారు. కరీంనగర్ జిల్లాలోని అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయానికి అభిముఖంగా ఉన్న జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపెల్లిలో గల హనుమాన్ జంక్షన్ ను సుందరంగా తీర్చిదిద్దుతామని చైర్మన్ అన్నారు. శనివారం రోజున కొత్తపల్లి శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆలయం ముందు నిర్మిస్తున్న హనుమాన్ జంక్షన్ లో హనుమాన్ గధ,శంకు చక్ర నామాలు ఏర్పాటు చేస్తామని ఆలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు బొద్దుల రవీందర్ మున్సిపల్ వైస్ చైర్మన్ జావేద్ పలువురు కౌన్సిలర్ల విజ్ఞప్తి మేరకు నిర్ణయం తీసుకొని హామీ ఇచ్చారు.శ్రీ భక్తాంజనేయ స్వామి దర్శనానికి విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ దిలీప్ వైస్ చైర్మన్ జావేద్, కౌన్సిలర్లు పోలినేని అజయ్ రావు, బత్తుల లక్ష్మణ్, గుర్రం కావ్య పరుశురాం, పోలినేని శిల్పా వేణు రావు లను ఆలయ అర్చకులు చందర్ రావు ఆశీర్వచనాలు అందజేయగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొద్దుల రవీందర్ చైర్మన్ కు స్వామి వారి చిత్రపటాన్ని అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలి.....

మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్...

జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త: జమ్మికుంట మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అన్నారు.జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయంలో శనివారం పారిశుధ్య కార్మికులతో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పారిశుద్ధ్య కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మున్సిపల్ అనేది నా కుటుంబం అని నేను మున్సిపల్ కార్మిక కుటుంబం నుండి వచ్చిన వాడిననీ పారిశుద్ధ్య కార్మికుల బాధలు సమస్యలు తెలిసిన వాడిననీ అన్నారు.నన్ను మీ కుటుంబ సభ్యుడిగా కొడుకులా,అన్నలా, తమ్ముడిలా భావించి మీకు ఎలాంటి సమస్యలు ఉన్న నాకు నేరుగా చెప్పవచ్చునని తెలిపారు.కార్మికులు విధి నిర్వహణ సక్రమంగా నిర్వర్తిస్తూ పట్టణాన్ని శుభ్రపరుస్తున్న సమయంలో మీ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని గ్లౌజ్ లు,మాస్క్ లు ధరించాలని సూచించారు.నూతన పాలకవర్గంతో పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పదవ తరగతి పరీక్ష పత్రాలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

త్వరలో జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్ష పత్రాలు శనివారం హుజురాబాద్, జమ్మికుంట లకు చేరుకోగానే వాటిని హుజురాబాద్, జమ్మికుంట పోలీస్ స్టేషన్లలో భద్రపరిచినట్లు హుజురాబాద్ సిఐ కరుణాకర్, జమ్మికుంట సిఐ రామకృష్ణ గౌడ్ లు తెలిపారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ఎంఈఓ విడవు శ్రీనివాస్ మాట్లాడుతూ 10 వ తరగతి పరీక్షలకి సంబంధించి హుజురాబాద్ మండలంలోని 4 పరీక్ష కేంద్రాల పరీక్ష పత్రాలు బోర్డు నుండి రాగా వాటిని పోలీసుల సమక్షంలో స్వీకరించి పోలీస్ స్టేషన్ నందు హుజురాబాద్ లో భద్రపరిచినట్టు అన్నారు. ఈ కార్యక్రమంలో రూట్ ఆఫీసర్ కుడిడిల రామయ్య, అసిస్టెంట్ రూట్ ఆఫీసర్ రాపెల్లి మురళి మనోహర్, సెంటర్ ల చీఫ్ సూపరిండెంట్స్ గంకిడి సమ్మిరెడ్డి, వూరుగొండ సత్యప్రసాద్, బొరగాల తిరుమల, డిపార్ట్ మెంటల్ ఆఫీసర్స్ తిరుణహరి పవన్ కుమార్, రాచకొండ పవన్ కుమార్, బత్తిని మారుతి, భవాని లు పాల్గొన్నారు.

ఇల్లందకుంట పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి.....

న్యాయమూర్తులు కిరణ్ కుమార్, వీణప్రణతి...

జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త: విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని న్యాయమూర్తులు పి బి కిరణ్ కుమార్,కే వీణ ప్రణతి అన్నారు. ఇల్లందకుంట మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. పాఠశాలలోని కిచెన్ గార్డెన్ సందర్శించి విద్యార్థులు సాగుచేసిన కూరగాయలు ఆకుకూరలు చూసి విద్యార్థులతో మాట్లాడారు.పాఠశాలలో నిర్వహించిన సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ మోడల్స్ ని చూసి విద్యార్థులను అభినందించారు. సీనియర్ సివిల్ జడ్జ్ పిబి కిరణ్ కుమార్, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె వీణప్రణతి మాట్లాడుతూ బాల బాలికలపై లైంగిక వేధింపులు జరిగినట్లయితే ఫిర్యాదు చేస్తే ఫోక్సో చట్టం ద్వారా శిక్షించబడతారని, మాదక ద్రవ్యాలు వాడకూడదని వాటిని అమ్మిన, కొన్న చట్టరీత్యా నేరమని అన్నారు. మైనర్ బాల బాలికలు వాహనము నడిపినట్లయితే చట్టరీత్యా నేరమని, వాహన లైసెన్స్ రావాలంటే 18 సంవత్సరాలు నిండాలని, రాష్ డ్రైవింగ్ చేయకూడదని, డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, హెల్మెట్, వాహన ఇన్సూరెన్స్ అన్ని కలిగి ఉండాలని, బాల కార్మికులు ఎక్కడైనా పనిచేసినట్లయితే వెంటనే ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించారు.బాల బాలికలు శ్రద్ధగా చదువుకొని చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, చెడు వ్యసనాలకు బానిస కాకూడదని, మాదకద్రవ్యాలు, లైంగిక వేధింపులు, చెడు వ్యసనాలు అలవర్చుకోకూడదని తెలియజేశారు.స్మార్ట్ ఫోన్ వల్ల అనేక నష్టాలు ఉన్నాయని ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్ వాటిని ఉపయోగించకూడదని వాట్సాప్ లో వచ్చేటువంటి గుర్తు తెలియని వ్యక్తుల ద్వారా వచ్చిన ఫోన్ కాల్స్ రిసీవ్ చేసుకోకూడదని, లింకులు ఓపెన్ చేయకూడదని, ఓటీపీలు చెప్పకూడదని అలా చేసినట్లయితే మన ఫోన్ హ్యాక్ అవుతుందని మనకు సంబంధించిన బ్యాంక్ అకౌంట్, మన వివరాలు అన్నీ ఎదుటి వ్యక్తికి తెలిసిపోతాయని చాలా జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. మీకు తెలిసిన లేదా మీ గ్రామంలో ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినట్లయితే వెంటనే స్పందించి అట్టి వివాహాలను నిలుపు చేయడానికి ప్రయత్నించాలని, పోలీస్ కి ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ మాట్లాడుతూ ముఖ్యంగా పాఠశాల స్థాయిలో విద్యార్థులందరూ చట్ట పరమైనటు వంటి అంశాలను తెలుసుకొని ఉండాలని, క్రమశిక్షణగా చదువుకోవాలని, మాదకద్రవ్యాలను వినియోగించ కూడదని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఒకవేళ మాదకద్రవ్యాలు వినియోగించినట్లయితే అలాంటి వ్యక్తిని అనుమానించి ఎవరి ద్వారా అయినా తెలుసుకొని మూత్ర పరీక్ష చేసినట్లయితే 30 రోజుల వరకు కూడా అనుమానితుడి మూత్ర పరీక్షలో మాదకద్రవ్యాలు తీసుకున్నట్లయితే తెలుస్తుందని, మైనర్ విద్యార్థులు వాహనం నడపకూడదని ఒకవేళ నడిపినట్లయితే తల్లిదండ్రులపై కఠినమైన శిక్షలు ఉంటాయని, నడిపినటు వంటి మైనర్ విద్యార్థికి కూడా శిక్షలు ఉంటాయని తెలియజేశారు.ఇల్లంద ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి. భాస్కర్, గ్రామ సర్పంచ్ దార సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్మిన్ నజ్మీన్ ఉపాధ్యాయులు కె. జయ ప్రకాష్, సిహెచ్. వేణు, ఎం. సమ్మిరెడ్డి, జి. అన్నపూర్ణ,కే. సత్యం,ఏ. సురేష్, సిహెచ్. రామకృష్ణ,జే రాధిక రాణి, లావణ్య , కే. శంకర్, ఎం. ఐలయ్య, డి. ఉమాదేవి, ఆర్. దేవేందర్, స్రవంతి, పరమేశ్వర్, విశ్వతేజ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్యులపై జరిగిన దాడిని వ్యతిరేకిస్తూ నిరసన తెలిపిన వైద్యులు

వైద్యులపై దాడి చేయడం హేయమైన చర్య.....

జమ్మికుంట హుజురాబాద్ ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ తిరుపతి..

.జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త: ప్రజల ఆరోగ్యం కాపాడడానికి అహర్నిశలు కృషి చేస్తున్న వైద్యులపై దాడి చేయడంతో పాటు సామాగ్రిని ధ్వంసం చేయడం హేయమైన చర్య అని జమ్మికుంట, హుజురాబాద్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ తిరుపతి అన్నారు. హైదరాబాదులోని రెండు ఆసుపత్రులలో రోగి మృతికి కారణం వైద్యులు అంటూ వారి బంధువులు ఆసుపత్రి సిబ్బందితోపాటు ఆసుపత్రిలో ఉన్న సామాగ్రిని ధ్వంసం చేయడం జరిగిందనీ దానికి నిరసనగా కరీంనగర్ జిల్లా జమ్మికుంట హుజురాబాద్ ఐఎంఏ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జమ్మికుంట గాంధీ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జమ్మికుంట హుజురాబాద్ ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ తిరుపతి మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్క డాక్టరు తన శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందని దురదృష్టవశాత్తు చికిత్స జరుగుతున్న సమయంలో రోగి ప్రాణాలు కాపాడలేకపోయినందుకు డాక్టర్లు శతవిధాలుగా బాధపడడం జరుగుతుందని వారి మృతికి వైద్యులే కారణమంటూ బంధువులు ఆసుపత్రి సిబ్బందిపై ఆసుపత్రులపై దాడి చేయడం సరైన చర్య కాదని అన్నారు. వైద్యం అందించడంలో ప్రతి ఒక్క డాక్టరు కృషి చేయడం జరుగుతుందని పొరపాటున జరిగే మరణాలవల్ల వైద్యులే కారణమంటూ దూషిస్తూ దాడులు చేయడం సరైన చర్య కాదని ఇలాంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని వైద్యం చేస్తున్న డాక్టర్లను కాపాడవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సుధాకర్, డాక్టర్ రాణి, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ దేవేందర్ రెడ్డి, డాక్టర్ ఉడుగుల సురేష్ ,డాక్టర్ కిషోర్, ఆకుల శ్రీనివాస్ , సురేష్, శరత్ ,ప్రణీత తో పాటు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సమస్యలు పరిష్కరించాలని ప్రణవ్ బాబుకు వినతి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మడిపల్లి గ్రామ సర్పంచ్ మ్యాకమల్ల తిరుమల, వెంకటేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మ్యాకమల్ల అశోక్, పాలకవర్గ సభ్యులు శనివారం కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. గ్రామంలోని ప్రధాన సమస్యలైనా పెద్ద చెరువు కట్ట దగ్గర బతుకమ్మ ఘాట్ ఏర్పాటు చేయాలని, చెల్పూర్ చెరువు మత్తడి నుండి మొండికుంట చెరువు వరకు సిసి కాలువ ఏర్పాటు చేయాలని, శాంతినగర్ కాలనీ నుండి శ్రీరాములపల్లి శివారు వరకు గ్రావెల్ రోడ్, కనగర్తి రోడ్డు నుండి ల్యాదోట్ల వరకు గ్రావెల్ రోడ్, మొండికుంట కట్ట వద్ద గ్రావెల్ రోడ్, గ్రామంలో అంతర్గత సిసి రోడ్లు, గ్రామంలో సిసి డ్రైనేజీ కాలువ నిర్మాణం, విద్యుత్ స్తంభాలు, మాల సామాజిక వర్గానికి కమ్యూనిటీ హాల్ నిర్మాణం, యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ మరమ్మత్తులు, ఎస్టీ కాలనీ నుండి బంగారు పోచమ్మ ఆలయం వరకు గ్రావెల్ రోడ్డు, పశువుల వైద్యశాల నిర్మాణం, మడిపల్లి నుండి చెల్పూర్ రోడ్డు మరమ్మత్తులకు నిధులు మంజూరుకు కృషి చేయాలని కోరారు. ప్రణవ్ బాబు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు సిఫార్సు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మ్యాకమల్ల తిరుమల వెంకటేష్, మాజీ ఎంపిపి నేరెళ్ల రాజమల్లు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటీ సదానందం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మ్యాకమల్ల అశోక్, పాలకవర్గ సభ్యులు చేన్నవేన చంద్రమౌళి, రామిడి రాజమణి, సూర్య తేజ రెడ్డి, మర్రి కళ్యాణి శ్రీనివాస్, వంగరాణి, ఆంజనేయులు, ఇతర కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి చెకింగ్ పేరిట వాహనదారుడిపై దాడి

డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లో 0 వచ్చినా విడిచిపెట్టకుండా దౌర్జన్యం కానిస్టేబుళ్ల దాడితో తల్లి సృహ తప్పి కుప్పకూలిన సంఘటన వెలుగులోకి రావడంతో కానిస్టేబుళ్లకు ఛార్జ్ మెమో, బదిలీ

ఆత్మకూరు (ఎం,) ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం పరిధిలో అర్ధరాత్రి వాహన తనిఖీ పేరుతో కానిస్టేబుళ్లు ఒక వాహనదారుడిపై విచక్షణ రహితంగా దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనలో బాధితుడి తల్లి తీవ్ర ఆవేదనతో సృహ తప్పి పడిపోయినట్లు సమాచారం.మహబూబాబాద్ జిల్లా వీఎస్ లక్ష్మపురం గ్రామానికి చెందిన ధర్మారం శ్రీశైలం (26) ఫిబ్రవరి 26వ తేదీ రాత్రి సుమారు 11.30 నుంచి 12 గంటల మధ్య తన కారులో హైదరాబాద్‌కు వెళ్తుండగా, ఆత్మకూరు ఎం పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు వాహన తనిఖీ కోసం ఆపినట్లు బాధితుడు తెలిపాడు.డ్రంక్ డ్రైవ్ టెస్ట్‌లో 0 వచ్చినా వేధింపులు...పోలీసులు శ్రీశైలానికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్ష నిర్వహించగా, బ్రీత్ ఎనలైజర్‌లో 0 రీడింగ్ వచ్చిందని, తాను మద్యం సేవించలేదని నిర్ధారణ అయినప్పటికీ, అక్కడే ఉన్న మరో కానిస్టేబుల్ వాహన నంబర్‌పై ఈచలాన్ చెక్ చేసి రూ.2,600 పెండింగ్ ఉందని వెంటనే చెల్లించాలని ఒత్తిడి చేసినట్లు బాధితుడు పేర్కొన్నాడు.తాను గ్రామంలో జరిగిన మరణ వార్తకు వెళ్లి వస్తున్నానని, ఉదయం చెల్లిస్తానని చెప్పినా వినకుండా కానిస్టేబుళ్లు దుర్భాషలాడుతూ తనపై దాడి చేశారని ఆరోపించాడు. ఈ క్రమంలో తన వృషణాలపై తన్నారని, తనపై జరుగుతున్న దాడిని చూసి కారులో ఉన్న తన తల్లి దిగివచ్చి వేడుకున్నప్పటికీ, పోలీసులు పట్టించుకోలేదని తెలిపాడు.తన కుమారుడిపై జరుగుతున్న దాడిని చూసి తీవ్ర షాక్‌కు గురైన తల్లి అక్కడికక్కడే సృహ తప్పి పడిపోయిందని బాధితుడు వెల్లడించాడు. అనంతరం స్థానికుల సహాయంతో ఆమెను సమీపంలోని వైద్యశాలకు తరలించినట్లు తెలిసింది.

సంబంధిత కానిస్టేబుళ్లపై చర్యలు.

.ఈ ఘటనలో హెడ్ కానిస్టేబుల్ సుధాకర్‌తో పాటు కానిస్టేబుళ్లు లింగనాయక్, సైదా, డ్రైవర్ పాల్గొన్నట్లు సమాచారం. విషయం ఆత్మకూరు ఎం సీఐ హనుమంతు దృష్టికి వెళ్లడంతో సంబంధిత పోలీసు సిబ్బందికి ఛార్జ్ మెమో జారీ చేసి, వారిని బదిలీ చేసినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.తనపై దాడి చేసిన పోలీసు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని బాధితుడు ధర్మారం శ్రీశైలం విజ్ఞప్తి చేశాడు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

బస్సును ఢీకొన్న బైక్ యువకుడికి తీవ్ర గాయాలు

ఆత్మకూర్(ఎం), ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :

జనగామ జిల్లా లింగాలఘనపూర్ మండలానికి చెందిన ఓ యువకుడు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఘటన ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జనగామ జిల్లా లింగాలఘనపూర్ మండలం గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన వీరబోయిన రామకృష్ణ (38), ముదిరాజ్, తన రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తుండగా, ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోశానికుంట గ్రామ శివారులో సుమారు సాయంత్రం 7.00 గంటల సమయంలో ఎదురుగా వచ్చిన తొర్రూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ను ఢీకొన్నాడు.ఈ ప్రమాదంలో రామకృష్ణకు తల, ఛాతి, కాళ్లకు తీవ్ర రక్తస్రావంతో గాయాలు అయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వ్యక్తిని భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ప్రమాదంపై సమాచారం అందుకున్న ఆత్మకూర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.ప్రమాద ఘటనతో గ్రామంలో ఆందోళన నెలకొంది.

సీపీఐ జెండాను ఎగరేసిన యోధుడు కురుమిద్ద లింగయ్యమ్మెల్సీ నెల్లికంటి సత్యం

సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

: సంస్థాన్ నారాయణపురం మండలం లోని కోతులాపురం గ్రామంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు అమరజీవి కురుమిద్ద లింగయ్య 3 వర్ధంతి సభ పోరాట స్ఫూర్తి ని తలపించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లింగయ్య లాంటి నాయకులు చాలా అరుదుగా పుడతారని, ఆయన జీవితం మొత్తం పేదలు కార్మికులు రైతుల కోసం అంకితం చేశారని అన్యాయానికి ఎదురు నిలబడి చివరి శ్వాస వరకు పోరాడిన యోధుడు లింగయ్య అని అన్నారు. ప్రజా సమస్యలపై రాజీ పడని నాయకత్వమే లింగయ్య ప్రత్యేకత అని పేర్కొన్నారు. సిపిఐ సిద్ధాంతాల కోసం అనేక కష్టాలు భరించి కట్టుబడి ఉద్యమాల్లో ముందుండి పోరాటం నడిపిన నాయకుడని అన్నారు. నేటి రాజకీయాల్లో విలువలు క్షీ ణిస్తున్న వేళ లింగయ్య చూపిన మార్గం అందరికీ ఆదర్శమని లింగయ్య ఆశయాలను కొనసాగించడం ద్వారా ఆయనకు నిజమైన నివాళులు అర్పించినట్లు అవుతుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, పల్లె శేఖర్ రెడ్డి, కె శ్రీనివాస్, సీపీఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు చిలివేరు అంజయ్య,కలకొండ సంజీవ, మండల కార్యవర్గ సభ్యులు పొట్ట శంకరయ్య, సురవి నరసింహ, స్థానిక సర్పంచ్ కురుమిద్ది వినోద, మాజీ సర్పంచ్ పొట్ట సత్యం, సిపిఐ ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి గురుకులంలో ఘనంగా సైన్స్ డే వేడుకలు

రాయపర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 28

ఆకట్టుకున్న విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనల వ్యాసరచన,వక్తృత్వపోటీల్లో విజేతలకు బహుమతుల ప్రధానం. రాయపర్తి: జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా రాయపర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో సైన్స్ దినోత్సవ ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసినచనలను, ప్రయోగాత్మకంగా రూపకల్పన చేస్తూ నూతన ఆవిష్కరణలకు బాటలు వేసేలా ప్రయత్నాలు కొనసాగాలని సూచించారు. గొప్ప శాస్త్రవేత్తల జీవిత చరిత్రల పుస్తకాలను చదవాలని, వారి ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులలో కొత్త ఆవిష్కరణను శ్రీకారం చుట్టేలా బోధన అభ్యాసన ఉండాలని ఉపాధ్యాయులకు సూచించారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులు సరికొత్త ఆలోచనతో ముందుకు సాగాలన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు పలు ప్రయోగాలను ప్రదర్శించడం జరిగింది. అందులో ముఖ్యంగా డ్రోన్,సోలార్ పవర్ స్ట్రీట్ లైట్, జ్ఞానేంద్రియాల నమూనా మరియు సోలార్ సిస్టం,నమూనా డిఎన్ఏ, టెలిస్కోప్ ప్రదర్శన, సైన్స్ మ్యాగజైన్స్,వివిధ శాస్త్రవేత్తల జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకాలను ప్రదర్శించడం జరిగింది. సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలుగా నిలిచిన పలువురు విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ ఎస్ సరిత బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే కోచ్ ఫ్యాక్టరీ లో స్థానికులకే 80 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

కాజీపేట్ ఫిబ్రవరి28(ప్రభాత వార్త)

కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ లో స్థానికులకే 80 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే డిమాండ్, కాజీపేట రైల్వే స్టేషన్ ను రైల్వే డివిజన్ చేయాలని, రైల్వేలో వ్యాపార అవకాశాల్లో స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వాలని, కోచ్ ఫ్యాక్టరీ కోసం భూములు ఇచ్చిన కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలనే డిమాండ్ తో కాజీపేట చౌరస్తా వద్ద నిర్వహించిన కొలువుల కోసం కొట్లాట. ధర్నా కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.ఎల్.పి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మాజీ మంత్రి, తన్నీరు.హరీష్ రావు తో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ కార్యకర్తలు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ దంపతులకు శుభాకాంక్షలు వెల్లువ

..నడికుడ,ఫిబ్రవరి 28(ప్రభత వార్త):

కొకొండ గ్రామ సర్పంచ్ ఓదెల శ్రీలత భాస్కర్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా గ్రామస్తులుప్రజాప్రతినిధులు సర్పంచ్ దంపతులకు ఘనంగా పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. సర్పంచ్ దంపతుల దాంపత్య జీవితం కలకాలం సుఖసంతోషాలతోఆయురారోగ్యాలతో సాగాలని గ్రామస్తులు కోరుకుంటూపూలబొకేలు అందించి అభినందనలు తెలిపారు. ఈ వేడుకలు గ్రామస్తులువార్డు సభ్యులు మండల నాయకులు సర్పంచ్ నివాసానికి చేరుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. "మీ దాంపత్య జీవితం సుఖ సంతోషాలతో సాగిపోవాలని గ్రామస్తులకుశ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు శనివారము గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల తో పాటు మండల పరిధిలోని నాగంపేట, దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని సైన్స్ టాలెంట్ టెస్ట్, వివిధ పాఠ్యాంశాలకు సంబంధించిన బొమ్మల ముగ్గులు, డ్రాయింగ్ పోటీలు, క్విజ్ నిర్వహించడం జరిగింది. పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రయోగాలు నిర్వహించారు. నిర్వహించడం జరిగింది. అనంతరం పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థిని విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా సైన్స్ వేడుకల్లో పాల్గొన్నారు. సైన్స్ రంగంలో సర్ చంద్రశేఖర వెంకట రామన్ పాత్రను ఈ సందర్భంగా కొనియాడారు. నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు మారుపాక బాల ఎల్లయ్య, చింతపల్లి వెంకటేశ్వరరావు లతోపాటు వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయ బృందము విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

స్మశానవాటికలో తొలగిన నీటి సమస్య

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని స్మశానవాటిక పరిధిలోఉన్న బోరువెల్‌కు నూతన మోటార్‌ను బిగించి శనివారం సర్పంచ్ రాజు సమస్యకు పరిష్కారం చూపారు.గత కొంతకాలంగా నీటి సమస్య కారణంగా అంత్యక్రియలకు వచ్చే ప్రజల ఇబ్బందులను గుర్తించి వెంటనే చర్యలు తీసుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలోవార్డు సభ్యులు రాకం సుమన్,అంతటి శ్రీకాంత్,చేరాల వంశీ, కూనబోయిన రఘు,కారోబార్ నర్సయ్య,చాతర్ల బాబు,కృష్ణ,సతీష్ పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్ లో బీసీలకు 60 వేల కోట్లు కేటాయించాలి

ముస్తాబాద్ ప్రభాత వార్త.

..ముస్తాబాద్ మండల కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి ఆధ్వర్యములో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 60 వేల కోట్లు కేటాయించాలనీ,బీసీ సబ్ ప్లాన్ ను ఏర్పాటు చేయాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలలో భాగంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట సభను నిర్వహించి పార్టీ అధికారంలోకి రాగానే బీసీ డిక్లరేషన్,42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని ఇప్పటివరకు అమలు చేయలేదు.ఈ కార్యక్రమములో బీసీ నాయకులు జలా భిక్షపతి, పుల్లూరీ రవి,బద్ద వెంకటి,మోతే నర్సింలు,బద్ద నాంపల్లి,నీరటి శేఖర్,తదితరులు పాల్గొన్నారు.